మంగళవారం 6 అక్టోబరు 2026
https://www.telugudesam.org

# చైతన్యరథం

సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు



'స్వర్ణ' సురేఖకు మంత్రి లోకేష్ అభినందన

- వివరాలు 5 లో..

# ఇంటింటికీ జలధార





- జల్‌జీవన్ మిషన్‌తో 3.3 కోట్ల మందికి తాగునీరు
- రూ.30,136 కోట్లతో 'అమరజీవి జలధార' పనులకు శ్రీకారం
- రాయలసీమ రైజింగ్-సీమ అభివృద్ధి ఎవరాపినా ఆగదు
- హార్టికల్చర్ హబ్ నుంచి ప్రపంచ మార్కెట్లకు సీమ బ్రాండ్‌తో ఫలాలు
- సీమకు రప్పారప్పా రాజకీయం కాదు... అభివృద్ధి, సంక్షేమం కావాలి
- కేంద్రం-రాష్ట్రం-స్థానిక సంస్థల్లో కూటమి ట్రిపుల్ ఇంజిన్ సర్కారే ఉండాలి
- ప్రొద్దుటూరు బహిరంగ సభలో సీఎం చంద్రబాబు

2

రాష్ట్రంలో ప్రతి ఇంటికీ స్వచ్ఛమైన, సురక్షితమైన తాగునీటిని అందించాలనే సంకల్పంతో కూటమి ప్రభుత్వం రూ.30,136 కోట్ల భారీ అంచనా వ్యయంతో "అమరజీవి జలధార" పనులకు శ్రీకారం చుట్టింది. కడప జిల్లా ప్రొద్దుటూరులో సోమవారం ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌తో కలిసి ఈ ప్రాజెక్టు పైలాన్‌ను అధికారికంగా ఆవిష్కరించి పనులను ప్రారంభించారు. ఈ పథకం ద్వారా రాష్ట్రవ్యాప్తంగా 3.3 కోట్ల మంది ప్రజలకు మెరుగైన తాగునీటి సదుపాయం లభిస్తుందని సీఎం వెల్లడించారు. ఈ సందర్భంగా జరిగిన బహిరంగ సభలో చంద్రబాబు మాట్లాడుతూ రాయలసీమను "గ్లోబల్ హార్టికల్చర్ హబ్"గా తీర్చిదిద్దుతున్నామని, ఇకపై ఇక్కడ పండే పండ్లు 'సీమ బ్రాండ్' పేరిట ప్రపంచ మార్కెట్లకు ఎగుమతి అవుతాయని తెలిపారు. రాయలసీమకు కావాల్సింది రౌడీయిజం, రప్పారప్పా రాజకీయం కాదని... అభివృద్ధి, సంక్షేమం మాత్రమేనన్నారు. 'రాయలసీమ రైజింగ్'ను ఎవరు అడ్డుకోవాలని చూసినా సాధ్యం కాదని స్పష్టం చేశారు. కేంద్రంలో, రాష్ట్రంలో, స్థానిక సంస్థల్లో కూటమి అధికారంలో ఉంటేనే "ట్రిపుల్ ఇంజిన్" వేగంతో అభివృద్ధి ఫలాలు ప్రతి గ్రామానికీ అందుతాయన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలకు పెద్దపీట



- ఏజెన్సీ, వెనుకబడిన ప్రాంతాల పాఠశాలల అభివృద్ధిపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి
- 2029 నాటికి ప్రభుత్వ స్కూళ్లన్నింటిలో 4-స్టార్ మౌలిక సదుపాయాలు
- స్కిల్ డెవలప్‌మెంట్, స్కూళ్లలో మౌలిక సదుపాయాలపై మంత్రి లోకేష్ సమీక్ష

3

ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని, రాష్ట్రంలోని వన్-స్టార్ పాఠశాలలను ఏడాదిలోగా టూ-స్టార్‌కు అప్‌గ్రేడ్ చేయాలని విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ అధికారులను ఆదేశించారు. సోమవారం ఆయన ఉండవల్లిలోని తన నివాసంలో పాఠశాల మౌలిక వసతులు, స్కిల్ డెవలప్‌మెంట్ శాఖల పురోగతిపై సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ 2029 నాటికి రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలను కనీసం 4-స్టార్ స్థాయికి, వెయ్యి పాఠశాలలను 5-స్టార్ స్థాయికి తీసుకువెళ్లేలా సమగ్ర ప్రణాళికలు రూపొందించాలన్నారు. ముఖ్యంగా ఏజెన్సీ, వెనుకబడిన ప్రాంతాల్లోని పాఠశాలలపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు.



## 5 లక్షల మంది మహిళా పారిశ్రామికవేత్తలే లక్ష్యం

- సాధికారత చాటేలా 'నేషనల్ సరస్ మేళా' నిర్వహణ
- 'స్వయం ఏపీ'తో గ్రామీణ ఉత్పత్తులకు ప్రపంచ మార్కెట్
- సెర్ప్, మెప్మాపై సమీక్షలో ముఖ్యమంత్రి చంద్రబాబు

- వివరాలు 4 లో..

## తక్కువ పెట్టుబడితో అధిక లాభాలు

- రైతులకు సాంకేతికతను చేరువ చేస్తాం
- మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు
- ఆగ్రో వినూత్న రైతుల నెట్‌వర్క్‌కు 'రైతు కోసం'గా నామకరణం
- 'రైతుమిత్ర సలహావాణి' ఆర్‌వీఏ ఆవిష్కరణ
- తెలుగులో రైతులకు 24 గంటల సేవలు

6








## విజయవాడ ఉత్సవ్ 2.0, దసరా వేడుకలకు రండి

జాతీయ అతిథులకు ఆత్మీయ ఆహ్వానం

ఢిల్లీ, పశ్చిమ బెంగాల్ సీఎంలకు, కేంద్ర మంత్రులకు ఆహ్వాన పత్రికలు అందజేత

విజయవాడ ఆధ్యాత్మిక, సాంస్కృతిక వైభవాన్ని దేశవ్యాప్తంగా చాటిచెప్పడమే లక్ష్యం

11

- జల్‌జీవన్ మిషన్‌తో 3.3 కోట్ల మందికి తాగునీరు
- రూ.30,136 కోట్లతో 'అమరజీవి జలధార' పనులకు శ్రీకారం
- పైలాన్ ఆవిష్కరించి పనులు ప్రారంభించిన సీఎం, డిప్యూటీ సీఎం
- రాయలసీమ రైజింగ్-సీమ అభివృద్ధి ఎవరాపినా ఆగదు
- హార్టికల్చర్ హబ్ నుంచి ప్రపంచ మార్కెట్లకు సీమ బ్రాండ్‌తో ఫలాలు
- సీమకు రప్పారప్పా రాజకీయం కాదు... అభివృద్ధి, సంక్షేమం కావాలి
- కేంద్రం-రాష్ట్రం-స్థానిక సంస్థల్లో కూటమి ట్రిపుల్ ఇంజిన్ సర్కారే ఉండాలి
- ప్రొద్దుటూరు బహిరంగ సభలో సీఎం చంద్రబాబు

# ఇంటింటికీ జలధార




ప్రొద్దుటూరు (చైతన్యరథం): గ్రామీణ ప్రాంతాల్లో తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపే దిశగా జల్‌జీవన్ మిషన్ 2.0-అమరజీవి జలధార పనులను సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ ప్రారంభించారు. కడప జిల్లా ప్రొద్దుటూరు నియోజక వర్గం కొత్తపల్లిలో పైలాన్ ఆవిష్కరించిన నేతలు ప్రతి ఇంటికీ కుళాయి, ప్రతి కుటుంబానికీ సురక్షిత తాగు నీరు అందించేలా చేపట్టిన ప్రతిష్టాత్మక కార్యక్రమానికి శ్రీకారంచుట్టారు. రూ.30,156కోట్ల వ్యయంతో రాష్ట్ర వ్యాప్తంగా మరో 27లక్షల గ్రామీణ కుటుంబాలకు తాగునీటి సదుపాయం కల్పించనున్నారు. ఇందు కోసం 13,075 ఓవర్‌హెడ్ వాటర్ ట్యాంకుల నిర్మాణంతోపాటు 24,601ఆవాసాలకు నీటి సరఫరాను విస్తరించనున్నారు. ఇందుకోసం 77,243 కిలోమీటర్ల పైపులైన్ నెట్వర్క్‌ను విస్తరించేలా పనులు చేపట్టనున్నారు. తద్వారా మొత్తం 61.60లక్షల కుళాయి కనెక్షన్లకు మరింతమెరుగైన తాగునీటిసరఫరా జరగనుంది. మొత్తంగా ఈ పనులతో 3.3కోట్ల మందికి సురక్షితమైన తాగునీరు అందుతుందని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు స్పష్టం చేశారు. రాష్ట్రంలోని గ్రామీణ ప్రాంతాల్లో 95 లక్షల కుటుంబాలకు గాను ఇప్పటికే దాదాపు 62లక్షల కుటుంబాలకు ఇంటి కుళాయి కనెక్షన్లు ఉన్నాయని సీఎం తెలిపారు. జల్‌జీవన్ మిషన్-2.0 కింద మరో 27 లక్షల కుటుంబాలకు తాగునీటి సదుపాయం కల్పించడమే లక్ష్యంగా పెట్టుకున్నామని చెప్పారు. ఇంటింటికీ తాగునీరు అందడం వల్ల ముఖ్యంగా మహిళల నీటి కష్టాలు తీరతాయని చంద్రబాబు పేర్కొన్నారు. నీటి కోసం వెచ్చించే శ్రమ, సమయం, ఖర్చు ఆదా అవుతాయని... స్వచ్ఛమైన నీటితో ప్రజలకు మెరుగైన ఆరోగ్యం లభిస్తుందని వివరించారు. జల్‌జీవన్ మిషన్ ప్రధాన ఉద్దేశం శాశ్వత నీటి వనరుల నుంచి ప్రజలకు తాగునీరు సరఫరా చేయడమేనని ముఖ్యమంత్రి అన్నారు. గతంలో ఈ పథకం అమలులో లోపాలు చోటుచేసుకున్నాయని విమర్శించారు. కేంద్రంనుంచి భారీగా నిధులు పొందిన రాష్ట్రాలతో పోలిస్తే గత ప్రభుత్వం ఏపీలో ఈ పథకానికి కేవలం రూ.2,600కోట్లు మాత్రమే వినియోగించిందని పేర్కొన్నారు. తాగునీటితో పాటు గ్రామీణ ప్రాంతాల్లో మౌలికవసతుల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం పెద్దపీటవేస్తోందని సీఎం తెలిపారు.పల్లె పండుగ-3.0 ద్వారా రూ.11,085 కోట్లతో రోడ్లు,డ్రైన్లు, వీధి దీపాలు, పంట కుంటలు వంటి మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నామని చెప్పారు. గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతుల కోసం రానున్న కాలంలో రూ.1.30 లక్షల కోట్లు ఖర్చు చేస్తామని వెల్లడించారు.

## రాష్ట్రానికి-రాయలసీమకు జల భద్రత

తాగునీటి అవసరాలతోపాటు సాగునీరు, పారిశ్రామిక అవసరాలు తీర్చేలా నీటి నిర్వహణపై ప్రభుత్వం దృష్టి సారించిందని చంద్రబాబు తెలిపారు. రెండేళ్లలో సాగునీటి ప్రాజెక్టుల కోసం రూ.24వేల కోట్లు ఖర్చు చేశామని చెప్పారు. గోదావరి-కృష్ణా నదుల అను సంధానం ద్వారా తెలుగుతల్లికి జలహారతి ఇచ్చామని చెప్పారు. రాబోయే మూడేళ్లలో రూ.35వేల కోట్లతో 36 సాగునీటి ప్రాజెక్టులను ప్రారంభించనున్నట్టు వెల్లడించారు. తేదీలతో సహా ప్రాజెక్టుల క్యాలెండర్‌ను విడుదల చేశామని తెలిపారు. గోదావరి పుష్కరాల కంటే ముందే పోలవరం ప్రాజెక్టును పూర్తిచేసి ప్రధాని నరేంద్ర మోదీ చేతుల మీదుగా జాతికి అంకితం చేస్తామని ప్రకటించారు. గోదావరి-కావేరి నదుల అనుసంధానం జరిగితే దక్షిణాది రాష్ట్రాలకు కరవు సమస్య ఉండదన్నారు. కరవు పరిస్థితుల్లోనూ 2వేల టీఎంసీల నీరు సముద్రంలోకి వెళ్లిందని చెప్పారు. కనీసం 200 టీఎంసీల గోదావరి వరద జలాలను వినియోగించుకుంటే రాయలసీమ సస్యశ్యామలం అవుతుందని పేర్కొన్నారు. హంద్రీ-నీవా ఫేజ్-1 పూర్తిచేసి రాయలసీమలో రిజర్వాయర్లను నింపామని, వెలిగొండ ఫేజ్-1 ద్వారా నల్లమలసాగర్‌కు నీరు తీసుకెళ్లామని వివరించారు. పోలవరం ప్రాజెక్టును రానున్న గోదావరి పుష్కరాలకు ముందే పూర్తిచేసి జాతికి అంకితం చేస్తామని తెలిపారు. రాయలసీమ దశ, దిశ మార్చేలా రూ.లక్ష కోట్లతో గ్లోబల్ హార్టికల్చర్ హబ్‌కు శ్రీకారం చుట్టామని ముఖ్యమంత్రి తెలిపారు. ఈ హబ్‌తో సాగునీటి ప్రాజెక్టులు, రోడ్లు, మార్కెటింగ్ సౌకర్యాలు పెరుగుతాయని చెప్పారు. స్పేస్, ఏరోస్పేస్, డిఫెన్స్, డ్రోన్స్, ఆటోమొబైల్, ఎలక్ట్రానిక్స్, స్టీల్,



సిమెంట్, సోలార్, విండ్, పంప్డ్ స్టోరేజ్, గ్రీన్ ఎనర్జీ, గోల్డ్ మైనింగ్ వంటి రంగాల్లో ప్రాజెక్టులు రానున్నాయని వెల్లడించారు. సినిమాల్లో ఒకప్పుడు రాయలసీమను ముఠా కక్షలకు ప్రతీకగా చూపించేవారని...ఇకపై శత్రు దేశాలను చీల్చిచెండాడే ఫైటర్ జెట్లు మేడ్ ఇన్ రాయలసీమ అని చెప్పుకునే రోజులు వస్తాయన్నారు. ఇక్కడ పండే ఫలాలు ప్రపంచ మార్కెట్లకు రాయలసీమ బ్రాండ్‌తో ఎగుమతి అవుతాయని సీఎం అన్నారు.

## ప్రతి కుటుంబానికీ భరోసా

పేదల సాధికారత, వ్యక్తిగత ఆదాయాల పెంపు, గ్రామాలు-పట్టణాల అభివృద్ధి, నాణ్యమైన జీవితం లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందని చంద్రబాబు తెలిపారు. 2029నాటికి ప్రతి కుటుంబానికీ ఇల్లు కల్పించాలనే లక్ష్యంతో 19లక్షల ఇళ్ల నిర్మాణం చేపడుతున్నామని చెప్పారు. పేదలకు శాశ్వత హక్కులు కల్పించేలా ఇళ్ల పట్టాలు ఇచ్చామని, విశాఖ, విజయవాడ, మంగళగిరిల్లో 60వేల మందికి రూ.52వేల కోట్ల విలువైన ఆస్తులు అందించామని వివరించారు. ప్రతి కుటుంబానికీ భరోసా... ప్రతి వర్గానికీ అండ... ప్రతి ప్రాంతానికీ అవకాశంకల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. గత ప్రభుత్వ నిర్లక్ష్యంతో గ్రామాల్లో రోడ్లు, వీధి దీపాలు, తాగునీరు వంటి కనీస వసతులు కూడా లేకుండా పోయాయన్నారు. రోడ్ల విషయంలో నాడు-నేడు బేరీజు వేసుకోవాలని ప్రజలను కోరారు. పల్లెలకు రహదారుల కల్పనలో డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ తనదైన ముద్ర చూపిస్తున్నారని ప్రశంసించారు.13,326గ్రామాల్లో ఒకేసారి గ్రామసభలు నిర్వహించి రికార్డు సృష్టించామని సీఎం తెలిపారు. 15వ ఆర్థిక సంఘం గ్రాంట్ల ద్వారా రూ.4,136 కోట్లకు పైగా నిధులు వచ్చాయని చెప్పారు. పంట కుంటలు, గ్రామాలకు రహదారులు, ఇతర మౌలిక సదుపాయాలతో అభివృద్ధి వేగం పుంజుకుందని వివరించారు.

## దొంగ పనులే గొడ్డలి పార్టీ సిద్ధాంతం

2024 ఎన్నికల్లో ప్రజలు గొడ్డలి పార్టీకి గట్టిగా బుద్ధి చెప్పారని చంద్రబాబు వ్యాఖ్యానించారు. కడప జిల్లాలోనూ ఆ పార్టీకి చెంపదెబ్బ కొట్టారన్నారు. వివేకా హత్య కేసులో అంతిమ లబ్ధిదారు ఎవరో తేలిందని, రూ.40కోట్ల సుపారీ అంశం బయటకు వచ్చిందన్నారు. మద్యం కుంభకోణంలో వేల కోట్ల దోపిడీ జరిగిందని ఆరోపించారు. అందులోనూ అంతిమ లబ్ధిదారుగా అన్ని వేళ్లూ గొడ్డలి పార్టీ అధినేత వైపే చూపిస్తున్నాయన్నారు. దీనికి ప్రజలకు సమాధానం చెప్పాల్సిన అవసరం ఉందని... వీటిపై వాస్తవాలు మాట్లాడకుండా ఫేక్ ప్రచారంతోనే దుష్ప్రచారం చేస్తున్నారని సీఎం వ్యాఖ్యానించారు. గ్రూప్-1 సర్వీసు పరీక్షలు రాస్తే జవాబు పత్రాలను అటెండర్లు, ఎలక్ట్రీషియన్లతో దిద్దించారని... ఇసుకలోనూ దోపిడీ చేశారన్నారు. ఈ అక్రమాలు అన్నింటికీ సమాధానం చెప్పాలని సీఎం సవాలు విసిరారు. నేరాలు, ఘోరాలు చేసి ప్రజల్ని మోసం చేయడానికి ఫేక్ ప్రచారం చేస్తారని ఎద్దేవా చేశారు. గొడ్డలి పార్టీ తోక తిప్పితే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. ఓ సిద్ధాంతం అంటూలేని గొడ్డలి పార్టీ కుట్రలు, ఫేక్ ప్రచారమే అజెండా అని సీఎం ఆక్షేపించారు. నేరాలు చేసి ఎదుటి వాళ్లపై నెట్టేయడం వారి డీఎన్‌ఏలోనే ఉందన్నారు. వివేకా హత్య నుంచి మద్యం కుంభకోణం వరకు, సింగయ్యను కారు కింద తొక్కించటం నుంచి మాజీ మంత్రి కొడుకు యాక్సిడెంట్ కేసు తప్పించటం వరకు అన్నీ దొంగ పనులే చేశారని ఎద్దేవా చేశారు. బలవంతపు మత మార్పిడులు, హిందువులను క్రిస్టియన్లుగా మార్చడం లాంటి చర్యలు చేస్తున్నారని.. ఇలాంటి వన్నీ ఆ పార్టీ సిద్ధాంతంలో భాగమేనని అన్నారు. రాయలసీమలో కనీసం కడపకు ఏం చేశారో చెప్పగలరా అని ముఖ్యమంత్రి ప్రశ్నించారు.

## స్థానిక సంస్థల్లోనూ కూటమి ట్రిపుల్ ఇంజిన్ సర్కార్

అసెంబ్లీకి రాకుండా ప్రతిపక్ష హోదా కావాలని కోరడం సరికాదని చంద్రబాబు అన్నారు. ప్రతిపక్ష హోదా ఎవరో ఇచ్చేది కాదని, ప్రజలు ఇచ్చే అధికారమని గుర్తుంచుకోవాలని సూచించారు. 2019లో టీడీపీకి 23 సీట్లు వచ్చినప్పుడు ఐదు సీట్లు లాగేస్తే ప్రతిపక్ష హోదా ఉండదని ఎగతాళి చేసిన విషయాన్ని గుర్తు చేశారు. తాను కూడా రాయలసీమ బిడ్డనేనని, ఈ ప్రాంతాన్ని తిరుగులేని అభివృద్ధికి కేంద్రంగా తీర్చిదిద్దుతున్నామని చెప్పారు. సీమ అభివృద్ధి బుల్లెట్‌లా దూసుకెళ్తుందని.. రాయలసీమకు రప్పారప్పా రాజకీయాలు కావాలా? అని ప్రజలను ప్రశ్నించారు. కేంద్రంలో, రాష్ట్రంలో, స్థానిక సంస్థల్లో కూటమి ఉంటే ట్రిపుల్ ఇంజిన్ సర్కారు ఉన్నట్టేనని సీఎం చంద్రబాబు అన్నారు. కూటమి అభ్యర్థులను ఆశీర్వదించాలని ప్రజలను కోరారు. రాష్ట్ర అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. దేశం, రాష్ట్రం బాగుంటేనే ప్రజలంతా బాగుంటారని చెప్పారు. అభివృద్ధి-సంక్షేమం-సుపరిపాలనతో రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళ్తామని స్పష్టం చేశారు. అరాచకం వద్దు.. అభివృద్ధి కావాలి. సంక్షోభం వద్దు.. సంక్షేమం కావాలి. రాయలసీమకు శాంతి, నీళ్లు, పరిశ్రమలు, సుపరిపాలన, ఉపాధే కావాలని సీఎం వ్యాఖ్యానించారు. ఎవరెన్ని కుట్రలు చేసినా రాయలసీమ రైజింగ్‌ను ఎవరూ అడ్డుకోలేరని చంద్రబాబు స్పష్టం చేశారు. కార్యక్రమంలో మంత్రులు ఎస్.సవిత, పి.నారాయణ, బీసీ జనార్దన్‌రెడ్డి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్, పలువురు ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.



# పౌర సేవల్లో నాణ్యతకు సామర్థ్యమే కీలకం

- ఉద్యోగుల నైపుణ్యాల పెంపుపై సీఎం దిశానిర్దేశం
- రెండున్నరేళ్లలో గృహ నిర్మాణం లక్ష్యాల పూర్తికి కార్యాచరణ
- రాష్ట్రంలో 20 లక్షల ఇళ్లకు సౌర విద్యుత్ కనెక్షన్లు లక్ష్యంగా ప్రణాళిక
- ఆర్టీజీఎస్ సమీక్షలో ముఖ్యమంత్రి చంద్రబాబు



అమరావతి (చైతన్యరథం): ప్రజలకు అందించే ప్రభుత్వ సేవల్లో నాణ్యత పెరగాలంటే ఉద్యోగులు వారి సామర్థ్యాన్ని నిరంతరం పెంచుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. ప్రభుత్వ ఉద్యోగులు కొత్త విషయాలను నేర్చుకుంటూ తమ నైపుణ్యాలను మెరుగుపరచుకోవాలని సూచించారు. కెపాసిటీ బిల్డింగ్ కమిషన్, మిషన్ కర్మయోగి పోర్టల్, ఉన్నతి ద్వారా అందుబాటులో ఉన్న ఆన్‌లైన్ కోర్సులను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఆన్‌లైన్‌తో పాటు ఐఐఎంలు, ఐఐటీలు, విశ్వవిద్యాలయాలు తదితర సంస్థల్లో ఆఫ్‌లైన్ శిక్షణ కూడా పొందాలన్నారు. అమరావతిలోని క్యాంపు కార్యాలయంలో ఆర్టీజీఎస్ సమీక్షలో భాగంగా వివిధ శాఖలు అందిస్తున్న పౌర సేవలపై ముఖ్యమంత్రి సోమవారం సమావేశం నిర్వహించారు. ప్రభుత్వ ఉద్యోగుల సామర్థ్య పెంపునకు ఐగాట్ మిషన్ కర్మయోగి ఆన్‌లైన్ కోర్సులు ఎంతగానో ఉపయోగపడుతున్నాయని సీఎం తెలిపారు. ఓ సెకండరీగ్రేడ్ టీచర్ ఏకంగా 4,200 కోర్సులు పూర్తిచేసి తన సామర్థ్యాన్ని పెంచుకున్న విషయాన్ని ముఖ్యమంత్రి ప్రస్తావించారు.

ఉద్యోగులు తమ విధులకు సంబంధించిన అంశాలతో పాటు ఆధునిక సాంకేతికత, పరిపాలన, ప్రజా సేవకు సంబంధించిన కోర్సులను అభ్యసించాలని సూచించారు. సానుకూల ప్రజాభిప్రాయాన్ని పెంచుకోవడంలో వెనుకబడిన శాఖలు, విభాగాలపై ప్రత్యేకంగా దృష్టి పెట్టాలని చెప్పారు. సామర్థ్య పెంపుతో పాటు ప్రజల్లో ప్రభుత్వంపై సానుకూల అభిప్రాయం పెరిగేలా శాఖలు కార్యాచరణ రూపొందించుకోవాలని సూచించారు. త్వరలో క్షేత్రస్థాయిలో పని చేస్తున్న ప్రభుత్వ ఉద్యోగులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహిస్తానని సీఎం వెల్లడించారు.

### గుంతల పూడ్చివేతకు ఆధునిక సాంకేతికత

రహదారులపై గుంతల పూడ్చివేతకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. గుంతలను పూడ్చడంతో పాటు రహదారుల నిర్వహణపై నిరంతరం దృష్టి పెట్టాలని సూచించారు. బిటుమిన్ లభ్యత, ఫ్లైయాష్ అందుబాటులో ఉన్న పరిమాణంపై అధికారులను ఆరా తీశారు.

ఆర్టీసీ బస్సులు నిర్ణీత సమయానికి గమ్యస్థానాలకు చేరేలా షెడ్యూలింగ్, టైమ్ మేనేజ్‌మెంట్ పక్కాగా అమలు చేయాలని ఆదేశించారు. ప్రస్తుతం చేపట్టిన మూడు లక్షల ఇళ్ల నిర్మాణంతో పాటు మరో ఆరు లక్షల ఇళ్ల నిర్మాణానికి కార్యాచరణ రూపొందించాలని సీఎం సూచించారు. వచ్చే రెండున్నర ఏళ్లలో నిర్దేశించుకున్న గృహ నిర్మాణ లక్ష్యాలను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. రాష్ట్రంలో అర్హులందరికీ ఇళ్ల స్థలాలు ఇవ్వాల్సి ఉందని, దరఖాస్తు చేసుకున్న వారిలో అర్హులను త్వరగా గుర్తించాలని చెప్పారు. ఎక్కడా డూప్లికేషన్ లేకుండా వన్ ఫ్యామిలీ-వన్ హౌస్ విధానంలో అర్హులకు వేగంగా ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని ఆదేశించారు.

### సోలార్ ప్యానెళ్ల ఏర్పాటు లక్ష్యాన్ని చేరుకోవాలి

జల్‌జీవన్ మిషన్ ద్వారా పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో ప్రతి ఇంటికీ కుళాయి ద్వారా తాగునీరు అందించే లక్ష్యాన్ని రెండేళ్లలో పూర్తి చేయాలని సీఎం ఆదేశించారు. పట్టణ ప్రాంతాల్లో చేపడుతున్న మౌలిక సదుపాయాల కల్పన పనులను కూడా వేగవంతం చేయాలని సూచించారు. రాష్ట్రంలోని మారుమూల ప్రాంతాల్లో మొబైల్ కనెక్టివిటీ పెంచేందుకు అవసరమైన ప్రాంతాల్లో సెల్ టవర్లు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. పీఎం సూర్యఘర్ పథకం కింద ఇళ్లపై సోలార్ ప్యానెళ్ల ఏర్పాటు ప్రక్రియను వేగవంతం చేయాలని ముఖ్యమంత్రి సూచించారు. ఇప్పటికే 4.1 లక్షల కనెక్షన్లతో దేశంలో నాలుగో స్థానంలో ఉన్నామని అధికారులు తెలిపారు. ప్రభుత్వ కార్యాలయాలపైనా సౌర విద్యుత్ ఫలకాల ఏర్పాటుతో 200 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తికి ఆస్కారం ఉందని వివరించారు. కుప్పం నియోజకవర్గంలో మొత్తం ప్రాంతాన్ని ఇళ్లపై సోలార్ ప్యానెళ్ల ఏర్పాటుకు చర్యలు చేపడుతున్నట్టు వెల్లడించారు. రాష్ట్రవ్యాప్తంగా 20 లక్షల ఇళ్లకు సోలార్ కనెక్షన్లు అందించడమే లక్ష్యంగా పనిచేయాలని సీఎం ఆదేశించారు.

### పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా నైపుణ్య శిక్షణ

రాష్ట్రంలో రానున్న పెట్టుబడులకు అనుగుణంగా యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించేలా నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలను రూపొందించాలని సీఎం సూచించారు. ప్రస్తుత పారిశ్రామిక అవసరాలకు అనుగుణంగా యువతకు నైపుణ్యాలు అందించాలని చెప్పారు. పీఎం సేతు-ఆర్సెలార్ మిట్టల్ స్కిల్ సెంటర్ ద్వారా మెరుగైన శిక్షణ అందించాలని, ఐటీఐలు, పాలిటెక్నిక్ కళాశాలలను పరిశ్రమలతో అనుసంధానించి సమగ్ర కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని ఆదేశించారు. ఉద్యోగ అవకాశాల కల్పన నిరంతర ప్రక్రియగా ఉండాలని, యువతకు ఆన్‌లైన్ కోర్సుల ద్వారా కూడా నైపుణ్యాలు పెంపొందించాలని సూచించారు. నైపుణ్య పోర్టల్‌ను ఇతర వ్యవస్థలతో సమగ్రంగా అనుసంధానం చేయాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు. ఈ సమీక్షలో రెవెన్యూ, ఆర్థిక, ఐటీ, మహిళా శిశు సంక్షేమం, సెర్ప్, రవాణా, దేవదాయ, అగ్నిమాపక శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లో
# మౌలిక సదుపాయాలకు పెద్దపీట

- ఏజెన్సీ, వెనుకబడిన ప్రాంతాల పాఠశాలల అభివృద్ధిపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి
- 2029 నాటికి ప్రభుత్వ స్కూళ్లన్నింటిలో 4-స్టార్ మౌలిక సదుపాయాలు
- స్కిల్ డెవలప్‌మెంట్, స్కూళ్లలో మౌలిక సదుపాయాలపై మంత్రి లోకేష్ సమీక్ష



అమరావతి (చైతన్యరథం): రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని, ఏడాదిలోగా రాష్ట్రంలోని వన్-స్టార్ పాఠశాలలను టూ-స్టార్‌కు అప్‌గ్రేడ్ చేయాలని విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ అధికారులను ఆదేశించారు. సోమవారం ఆయన ఉండవల్లిలోని తన నివాసంలో మౌలిక సదుపాయాలు, స్కిల్ డెవలప్‌మెంట్ శాఖలపై సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి లోకేష్ మాట్లాడుతూ... ఇన్‌ఫ్రాకు సంబంధించి ఈ విద్యా సంవత్సరంలో జీరో-స్టార్ పాఠశాలలన్నింటినీ వన్-స్టార్‌కు చేరేలా అభివృద్ధి చేయాలన్నారు. 2029 నాటికి రాష్ట్రంలోని అన్ని పాఠశాలలను 4-స్టార్‌కు చేర్చే విధంగా ప్రణాళికలు రూపొందించాలని, కనీసం వెయ్యి పాఠశాలలను 5-స్టార్‌కు చేర్చాలన్నారు. ముఖ్యంగా ఏజెన్సీలోని పాఠశాలల్లో మౌలిక సదుపాయాలపై ప్రత్యేకంగా శ్రద్ధ వహించాలని సూచించారు. నియోజకవర్గానికి ఒకటి చొప్పున 175 లీప్ స్కూళ్లను అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు రూపొందించాల్సిందిగా కోరారు. పాఠశాల మౌలిక సదుపాయాల శాఖ కమిషనరు రంజిత్ బాషా స్పందిస్తూ... ప్రస్తుతం రాష్ట్రంలో వన్-స్టార్ 1,685, టూ-స్టార్ 15,618, త్రీ-స్టార్‌లో 19,099, ఫోర్-స్టార్‌లో 7,172 పాఠశాలలు ఉన్నాయని చెప్పారు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాల పురోగతిపై డీఈవోలు, ఎంఈవోలు, సీఆర్‌పీలకు బాధ్యతలు అప్పగించాలని మంత్రి సూచించారు. రాష్ట్రవ్యాప్తంగా 7వేల హైస్కూళ్లలో పూర్తిస్థాయిలో కంప్యూటర్ ల్యాబ్స్, అటల్ టింకరింగ్ ల్యాబ్స్ ఏర్పాటుపై అధికారులు దృష్టి సారించాలని కోరారు. అకడమిక్‌కు సంబంధించిన సంస్కరణలు పూర్తయినందున అధికారులు, ఉపాధ్యాయులంతా ఇక పూర్తిగా అభ్యసన ఫలితాలపైనే దృష్టి సారించాలని కోరారు.

### స్కిల్ డెవలప్‌మెంట్‌కు ప్రాధాన్యత ఇవ్వాలి

కేంద్ర ప్రభుత్వ స్కిల్ డెవలప్‌మెంట్ విభాగం ఆధీనంలోని ప్రధానమంత్రి కౌశల్ వికాస్ యోజన పథకం (పీఎంకేవీవై) ద్వారా విద్యార్థులకు నైపుణ్య శిక్షణ ఇచ్చేందుకు చర్యలు చేపట్టాలని మంత్రి లోకేష్ ఆదేశించారు. రాష్ట్రంలో ఈ ఏడాది 5 లక్షల మంది విద్యార్థులకు నైపుణ్య శిక్షణ లక్ష్యంగా అధికారులు పని చేయాలన్నారు. ప్రధానమంత్రి ఇంటర్న్‌షిప్ (పీఎంఐఎస్), ప్రధానమంత్రి నేషనల్ అప్రెంటిస్‌షిప్ స్కీమ్ (పీఎంఎన్ఏపీఎస్) వంటి పథకాలను సమర్థవంతంగా వినియోగించుకోవాలని సూచించారు.

రాష్ట్రంలోని నిరుద్యోగ యువతీ, యువకులను నైపుణ్యం పోర్టల్‌లోకి తీసుకువచ్చి, ఏఐ విద్య ద్వారా వారికి ఇంటర్వ్యూలు నిర్వహించాలని సూచించారు. సీడాప్, ఓంక్యాప్ ల ద్వారా జర్మన్, జపనీస్ వంటి భాషల్లో శిక్షణ ఇచ్చి విదేశాల్లో ఉద్యోగావకాశాలు కల్పించేలా చర్యలు చేపట్టాలన్నారు. సమావేశంలో మానవ వనరుల శాఖ ముఖ్య కార్యదర్శి జె. శ్యామలరావు, మౌలిక సదుపాయాలు, ఇంటర్మీడియట్ విద్య కమిషనర్ రంజిత్ బాషా, రాష్ట్ర విద్య, మౌలిక సదుపాయాల సంస్థ ఎండీ దివాన్‌రెడ్డి, స్కిల్ డెవలప్‌మెంట్ సీఈవో నారాయణస్వామి పాల్గొన్నారు.

చైతన్యరథం

# 5 లక్షల మంది మహిళా పారిశ్రామికవేత్తలే లక్ష్యం

- సాధికారిత చాటేలా 'నేషనల్ సరస్ మేళా' నిర్వహణ
- 'స్వయం ఏపీ'తో గ్రామీణ ఉత్పత్తులకు ప్రపంచ మార్కెట్
- సెర్ప్, మెప్మాపై సమీక్షలో ముఖ్యమంత్రి చంద్రబాబు



అమరావతి (చైతన్యరథం): స్వయం సహాయక సంఘాల సభ్యులు ఆర్థికంగా బలోపేతం అయ్యేలా అన్ని శాఖలు సమన్వయంతో కలిసి పని చేయాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అధికారులను ఆదేశించారు. దీనికి సెర్ప్, మెప్మా అధికారులు మద్దతుగా నిలవాలని సూచించారు. అవసరమైతే కార్పొరేట్ సంస్థల సహకారం తీసుకోవాలని నిర్దేశించారు. సంపద సృష్టికి ఎక్కడ, ఎలాంటి అవకాశాలున్నా వినియోగించుకునేలా డ్వాక్రా మహిళలను తీర్చిదిద్దాలన్నారు. 5 లక్షల మహిళలను పారిశ్రామికవేత్తలుగా చేయడం లక్ష్యం కావాలని, స్వయం ఉపాధి పొందాలనుకునే వారు ఫ్రాంచైజీలు ప్రారంభించినా ప్రోత్సహించాలని సీఎం స్పష్టం చేశారు. రాష్ట్రంలో కోటికి పైగా ఉన్న స్వయం సహాయక సంఘాల సభ్యులు ఆర్థికంగా బలపడితే... కోటి కుటుంబాలకు పైగా బలపడినట్టేనని సీఎం చెప్పారు. ఎంటర్‌ప్రెన్యూర్లు ఆర్థికంగా విజయవంతమైనప్పుడే గుర్తింపు వస్తుందన్నారు. లక్ష మంది మహిళలు ఒక్కొక్కరు ఏడాదికి రూ.5 లక్షల వ్యాపారం చేయగలిగితే రూ.5వేల కోట్ల ఆర్థిక సామర్థ్యం సాధించినట్టేన న్నారు. ఉండవల్లిలోని సీఎం క్యాంపు కార్యాలయంలో సోమ వారం చంద్రబాబు సెర్ప్, మెప్మా అధికారులతో 5 లక్షల మంది ఎంటర్‌ప్రెన్యూర్లను తీర్చిదిద్దడం, స్వయం ఏపీ అంశాలపై సమీక్షించారు. దేశంలోనే స్వయం సహాయక సంఘాలు అంతటి విస్తృతమైన వ్యవస్థ మరొక్కటి లేదని ప్రస్తావించారు. డ్వాక్రా సంఘాలు తయారుచేసే ఉత్పత్తులు ప్రపంచ మార్కెట్ చేరుకోవాలని, అదే సమయంలో మరి కొంతమందికి ఉపాధి కల్పించేలా ఎదగాలని సీఎం సూచించారు. డ్వాక్రా మహిళలు తయారు చేస్తున్న వేలాది ఉత్పత్తులకు ఒకే బ్రాండ్, నాణ్యత ప్రమాణాలు, ఆధునిక ప్యాకేజింగ్, ఈ-కామర్స్, సిగ్నేచర్ స్టోర్స్, మార్కెటింగ్ వ్యవస్థను అనుసంధానం చేస్తూ 'స్వయం ఏపీ'ని తీర్చిదిద్దాలన్నారు. తొలిసారిగా విజయవాడలో ఈ నెల 15 నుంచి 31వ తేదీ వరకు నిర్వహించతలపెట్టిన 'నేషనల్ సరస్ మేళా 2026'ను విజయవంతం చేయాలన్నారు. మహిళా సాధికారత చాటేలా ఈ మేళాను నిర్వహించాలని అధికారులను సీఎం ఆదేశించారు. దీనికి దేశవ్యాప్తంగా ఉన్న మహిళా ఎంటర్‌ప్రెన్యూర్లను, మహిళా ఎంపీలను ఆహ్వానించాలని నిర్దేశించారు. మరోవైపు సరస్ మేళాకు దేశం నలుమూలల నుంచి వివిధ స్వయం సహాయక సంఘాలు 600 స్టాళ్లు ఏర్పాటు చేస్తున్నాయని అధికారులు వివరించారు. మేళాకు రోజూ లక్ష మంది వస్తారని అంచనా వేస్తున్నామన్నారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అధికారికంగా 15న ప్రారంభిస్తారని తెలిపారు.

### 15 నుంచి 'స్వయం ఏపీ' విక్రయాలు

ఈ నెల 15వ తేదీ నుంచి సిగ్నేచర్ స్టోర్స్, ఫ్లిప్‌కార్ట్‌లో 'స్వయం ఏపీ' ఉత్పత్తుల విక్రయాలను ప్రారంభిస్తున్నట్టు సమీక్షలో అధికారులు వెల్లడించారు. బ్యాంక్ లింకేజీలోనూ రాష్ట్రంలోని స్వయం సహాయక సంఘ సభ్యులు ముందున్నారని తెలిపారు. రాష్ట్రంలో 5లక్షల మంది మహిళలను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దే లక్ష్యానికి అనుగుణంగా ఇప్పటికే చేపట్టిన కార్యక్రమాలు, మార్కెట్ అనుసంధానం, ఆర్థిక వనరులు, శిక్షణ, నాణ్యత ప్రమాణాల గురించి అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. గ్రామం నుంచి గ్లోబల్ మార్కెట్ వరకు మహిళలకు అండగా బలమైన వ్యవస్థ నెలకొల్పడం... అవకాశాలను గుర్తించి వ్యాపారాలుగా మలిచే కార్యాచరణ చేపట్టడం... రూ.68,585 కోట్ల రుణాలతో మహిళలకు ఆర్థిక మద్దతివ్వడం... మహిళల్లో కెపాసిటీ బిల్డింగ్, వ్యాపార నిర్వహణ కోసం ప్రముఖ సంస్థలతో శిక్షణ అందించడం... 60కి పైగా సంస్థల భాగస్వామ్యంతో సమగ్ర పారిశ్రామిక ప్రణాళిక రూపొందించడం... ఈ ఐదు ప్రధాన అంశాలతో మహిళలను వ్యాపారవేత్తలుగా తీర్చిదిద్దేలా ప్రణాళికలు రూపొందించినట్టు చెప్పారు. ఇప్పటికే వ్యాపారంలో విజయవంతమైన మహిళలను కొత్తగా వ్యాపారంలోకి వచ్చే మహిళలకు మెంటార్లుగా అనుసంధానం చేస్తున్నట్టు తెలిపారు. 5 లక్షల మంది మహిళలను పారిశ్రామికవేత్తలుగా చేసేందుకు జిల్లా స్థాయిలో ప్రత్యేక శిబిరాలు నిర్వహించనున్నట్టు అధికారులు సీఎంకి వివరించారు.

### గ్రామీణ మహిళా వ్యాపారులకు మద్దతు

గ్రామీణ మహిళా వ్యాపారాలను చిన్న స్థాయి జీవనోపాధి కార్యకలాపాల నుంచి సంపద సృష్టించే సంస్థలుగా మార్చేందుకు ఇంక్యుబేషన్ కార్యక్రమాలు చేపడుతున్నట్టు అధికారులు ముఖ్యమంత్రికి తెలిపారు. ఐఐఎం విశాఖపట్నం, సెంచూరియన్ యూనివర్సిటీ వంటి సంస్థలతో కలిసి మహిళా వ్యాపారాలకు మెంటార్‌షిప్, మార్కెట్, రుణం, వనరులు, వ్యాపార నైపుణ్యాల అనుసంధానం చేస్తున్నామన్నారు. మహిళల సొంత బ్యాంకింగ్ సంస్థగా ఉన్న స్త్రీనిధి ద్వారా 4.73 లక్షల మంది మహిళలకు రూ.4,800 కోట్ల రుణాలు అందించామని తెలిపారు. ఎస్‌హెచ్‌జీ మహిళలు ఇప్పటికే ఆహారం, హస్తకళలు, వస్త్రాలు తదితర రంగాల్లో 23వేలకు పైగా ఉత్పత్తులు తయారు చేస్తున్నట్టు అధికారులు చెప్పారు. సమావేశంలో మంత్రి కొండపల్లి శ్రీనివాస్, వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# తాగునీటి విషయంలో రాజకీయాలకు తావులేదు

- గత ఏడు దశాబ్దాల్లో నిర్మించిన వసతులకు మించి ఈ ఐదేళ్లలోనే భారీ నీటి మౌలిక వసతులు
- రాయలసీమ నుంచి ఉద్దానం వరకు ప్రతి ప్రాంతానికీ సురక్షిత తాగునీరు
- ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్

ప్రొద్దుటూరు(చైతన్యరథం): తాగునీటి విషయంలో రాజకీయాలకు తావు లేదని... అభివృద్ధి విషయంలో ప్రాంతం, పార్టీ అనే తేడా లేకుండా ప్రజలందరికీ సమాన ప్రాధాన్యత ఇవ్వడమే కూటమి ప్రభుత్వ విధానమని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అన్నారు. ప్రతి ఇంటికీ సురక్షితమైన తాగునీరు, ప్రతి గ్రామానికీ నీటి భద్రత కల్పించడమే 'అమరజీవి జలధార' లక్ష్యమని తెలిపారు. సోమవారం ఆయన సీఎం చంద్రబాబుతో కలిసి కడప జిల్లా ప్రొద్దుటూరులో 'జల్‌జీవన్ మిషన్-అమరజీవి జలధార' ప్రాజెక్టులో భాగంగా రూ.30,156 కోట్ల విలువైన తాగునీటి పనులకు శంకుస్థాపన చేశారు.

ఈ సందర్భంగా పవన్‌కల్యాణ్ మాట్లాడుతూ... "శ్రీరామచంద్రుని పాదస్పర్శతో పునీతమైన నేల. మహాత్మా గాంధీ నడయాడిన నేల. తెలుగు సాహిత్యాన్ని తన అక్షరాలతో సుసంపన్నం చేసిన సరస్వతీపుత్ర పుట్టపర్తి నారాయణాచార్యులు కు జన్మనిచ్చిన నేల ప్రొద్దుటూరు. బంగారం, వస్త్ర వ్యాపారంలో మినీ ముంబైగా, దసరా ఉత్సవాల్లో రెండో మైసూరుగా ప్రొద్దుటూరుకు ప్రత్యేక గుర్తింపు ఉంది." అన్నారు.

### గత మౌలిక వసతులకు భారీగా అదనపు సామర్థ్యం

'1953లో ఆంధ్ర రాష్ట్రం ఏర్పడినప్పటి నుంచి 2024 వరకు రాష్ట్రంలో తాగునీటి మౌలిక వసతుల అభివృద్ధి క్రమంగా జరిగింది. గత ఏడు దశాబ్దాల్లో నిర్మించిన మౌలిక వసతులతో పోలిస్తే కేవలం ఈ ఐదేళ్లలోనే 'అమరజీవి జలధార' ద్వారా 50శాతం నుంచి 175శాతంవరకు అదనపు సామర్థ్యాన్ని సృష్టి స్తున్నాం. రూ.9వేల కోట్లతో 50,283 సింగిల్ విలేజ్ స్కీమ్స్, రెట్రోఫిట్టింగ్ పనులు, రూ.19,500 కోట్లతో 32 మల్టీ విలేజ్ స్కీమ్స్ చేపడుతున్నాం. నీటి నాణ్యత పర్యవేక్షణ కోసం రూ.1,624కోట్లు కేటాయించాము. ఉద్దానం నుంచి డోన్ వరకు,కర్నూలు నుంచి కుప్పం వరకు, గండికోట, పీఏబీఆర్, ఏలేరు, తాండవ, హిర మండలం, ధవళేశ్వరం తదితర జలాశయాల ఆధా రంగా తాగునీటిపథకాలను చేపడుతున్నాం. ఉద్దానం, ఎ.కొండూరు వంటి కిడ్నీ సమస్యలు అధికంగా ఉన్న ప్రాంతాలతోపాటు రాయలసీమలోని కరువు ప్రభావిత ప్రాంతాలు, పులివెందుల, పుంగ నూరు, పలమనేరు, గోదావరి ప్రాంతాల్లోని కాలుష్య ప్రభావిత ప్రాంతాలు, మార్కాపురం వంటి ఫ్లోరైడ్ ప్రభావిత ప్రాంతాల్లోనూ సురక్షితమైన తాగునీరు అందించడమే ప్రభుత్వ లక్ష్యం.' అని పవన్‌కల్యాణ్ అన్నారు.

### నీటి నాణ్యతపై ప్రత్యేక దృష్టి

నీటి వనరులకు కొరత లేని ఉమ్మడి గోదావరి జిల్లాల్లో కూడా తాగునీటి భద్రతను దృష్టిలో పెట్టుకుని



రూ.6వేల కోట్లతో జల్ జీవన్ మిషన్ పనులు చేపట్టాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఆక్వా సాగు, పారిశ్రామిక కాలుష్యం కారణంగా కొన్ని ప్రాంతాల్లో భూగర్భ, ఉపరితల నీటివనరులు కలుషితమవుతున్నాయి. అందుకే నీటి నమూనాలను ఎప్పటికప్పుడు సేకరించి పరీక్షిస్తున్నాం.కాలుష్యానికి కారణమవుతున్న ఆక్వా ప్రాసెసింగ్ యూనిట్లపై కఠిన చర్యలు తీసుకుంటూ షోకాజ్ నోటీసులు జారీ చేస్తున్నాం. అదే సమయంలో తాగు నీటి పథకాల్లో నీటిశుద్ధికి కీలకమైన ఫిల్టర్ బెడ్స్ నిర్వహణకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నాం. ఇప్పటి వరకు రూ.35కోట్లతో 340ఫిల్టర్ బెడ్స్‌ను పునరుద్ధరించాం. మరో 552 ఫిల్టర్ బెడ్స్‌ను రూ.88కోట్లతో పునరుద్ధరిస్తున్నాం. పంప్ హౌస్‌లు, రిజర్వాయర్లు, పైప్‌లైన్ల నిర్వహణతో పాటు నీటి నాణ్యతను నిరంతరం పర్యవేక్షించడం, ఇతర అవసరమైన సహాయక కార్యకలాపాల కోసం రూ.1,600కోట్లు కేటాయించాం.

### తాళ్లమాపురానికి రూ.3.5 కోట్ల అభివృద్ధి పనులు

ప్రొద్దుటూరు నియోజకవర్గంలోని తాళ్లమాపురం పంచాయతీ ప్రజలు గత ప్రభుత్వ హయాంలో తమ సమస్యల పరిష్కారం కోసం అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారని స్థానికులు చెబుతున్నారు. దాదాపు 6వేల జనాభా ఉన్న ఈ గ్రామంలో రోడ్లు, తాగునీరు వంటి కనీస మౌలిక వసతుల కోసం ప్రజలు పలు మార్లు వినతులు సమర్పించినా, తగిన స్పందన లభించలేదనే ఆవేదన ఉంది. ఇకపై ఇలాంటి పరి స్థితులకు తావు లేకుండా తాళ్లమాపురం, సాగిలి గొడ్డుపల్లి, ముల వారిపల్లి గ్రామాల్లో మౌలిక వసతులు కల్పనకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నాం. దాదాపు రూ.1.5కోట్లతో రెండు కిలోమీటర్ల సీసీ రోడ్డు, మ్యాజిక్ డ్రైన్లు నిర్మించ డంతోపాటు, మరో రూ.2కోట్లతో 90కిలో లీటర్ల సామర్థ్యం కలిగిన ఓవర్ హెడ్ రిజర్వాయర్, నాలుగు కిలోమీటర్ల పైప్‌లైన్లు,ప్రత్యేక బోర్‌వెల్ ఏర్పాటు చేయనున్నాం. మొత్తం రూ.3.5కోట్ల విలువైన ఈ పనులను తక్షణం చేపట్టాలని అధికారులను ఆదేశిస్తున్నాను.

### కాంట్రాక్టర్లకు సకాలంలో బిల్లుల చెల్లింపు

గత ప్రభుత్వ హయాంలో ఉపాధిహామీ, జల్ జీవన్ మిషన్ పథకాలకింద పనులుచేపట్టిన చిన్న,మధ్య తరహా కాంట్రాక్టర్లకు బిల్లులుపెండింగులో ఉండిపోయాయి. దీంతో వారుఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ సమస్యపై ప్రత్యేక దృష్టిసారించాం. ఎఫ్ఐఎఫ్ఓ విధానంలో బిల్లులను సకాలంలో చెల్లిస్తూ కాంట్రాక్టర్లకు ఆర్థిక భరోసా కల్పిస్తున్నాం. 15వ ఆర్థిక సంఘం నిధులను కూడా పంచాయతీలకు ఎప్పటికప్పుడు విడుదల చేస్తున్నాం. ఇప్పటివరకు రూ.4,200కోట్లను విడుదల చేశాం. త ద్వారా గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేస్తున్నాం" అని డిప్యూటీ సీఎం అన్నారు.



## ప్రొద్దుటూరులో
# సీఎం చంద్రబాబుకు ఘన స్వాగతం
## ‘అమరజీవి జలధార’ పనులకు శ్రీకారం

ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సోమవారం కడప జిల్లా ప్రొద్దుటూరులో పర్యటించారు. హెలిపాడ్ వద్ద ఆయనకి టీడీపీ, బీజేపీ, జనసేన నేతలు ఆత్మీయ స్వాగతం పలికారు. ప్రొద్దుటూరులో రూ.30,156 కోట్లతో ‘జల్‌జీవన్ మిషన్ 2.0–అమరజీవి జలధార’ పనులను ప్రారంభించి కొత్తపల్లి గ్రామంలో పైలాన్‌ను ఆవిష్కరించారు. చిత్తూరు, తిరుపతి, అన్నమయ్య జిల్లాలకు తాగునీరు అందించే పనులకు సంబంధించి 13 శిలాఫలకాలను ఆవిష్కరించారు. వేదిక వద్ద ఏర్పాటుచేసిన ప్రత్యేక ర్యాంప్‌పై సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ కలిసి నడుస్తూ సభకు తరలివచ్చిన ప్రజలకు అభివాదం చేశారు.











# దేశానికి, రాష్ట్రానికి గర్వకారణం

**ఏషియన్ గేమ్స్ స్వర్ణ పతక గ్రహీత, ప్రఖ్యాత ఆర్చర్ జ్యోతి సురేఖను అభినందించిన మంత్రి లోకేష్**



అమరావతి (చైతన్యరథం): జపాన్‌లో జరిగిన ఏషియన్ గేమ్స్–2026లో భారతదేశానికి ప్రాతినిధ్యం వహించి ఆర్చరీ కాంపౌండ్ మహిళల టీమ్ విభాగంలో స్వర్ణ పతకం సాధించిన ప్రఖ్యాత ఆర్చర్ వెన్నం జ్యోతిసురేఖ, ఆమె తండ్రి సురేంద్రకుమార్ విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్‌ను సోమవారం ఉండవల్లి లోని ఆయన నివాసంలో కలిశారు. ఏషియన్ గేమ్స్‌లో ఇప్పటి వరకు నాలుగు గోల్డ్ మెడల్స్ సహా ఆరు పతకాలు సాధించి సురేఖ చరిత్ర సృష్టించారు. ఏషియన్ గేమ్స్‌లో తన ప్రతిభతో స్వర్ణం కైవసం చేసుకున్న జ్యోతి సురేఖను ఈ సందర్భంగా మంత్రి అభినందించారు. అంతర్జాతీయ వేదికపై మువ్వన్నెల జెండా రెపరెపలాడించి దేశానికి, రాష్ట్రానికి గర్వకారణంగా నిలిచారని ప్రశంసించారు. 2028 ఒలింపిక్స్‌లో పతకం సాధించడమే లక్ష్యంగా ముందుకు సాగాలని, అన్ని విధాలా అండగా ఉంటామని లోకేష్ హామీ ఇచ్చారు.



## ‘స్థానిక’ ఎన్నికలకు
# నేడు కూటమి నేతల భేటీ

అమరావతి (చైతన్యరథం): రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలకు రంగం సిద్ధమవుతున్న వేళకూటమి అగ్రనేతలు సీట్ల సర్దుబాటుపై ప్రత్యేక దృష్టి సారించారు. మంగళవారం సీఎం క్యాంపు కార్యాలయంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ సమావేశం కానున్నారు. ఏ స్థానంలో ఏ పార్టీ పోటీ చేయాలనే అంశంపై వీరు చర్చించనున్నారు. కాగా స్థానిక సంస్థల ఎన్నికలకు ఈ నెలలోనే ఏ క్షణంలోనైనా షెడ్యూల్ విడుదలయ్యే అవకాశం ఉందనే చర్చ రాజకీయ వర్గాల్లో నడుస్తోంది. డిసెంబరు నాటికి మున్సిపల్, పంచాయతీ ఎన్నికలను పూర్తి చేసేందుకు రాష్ట్ర ఎన్నికల సంఘం ఏర్పాట్లు చేస్తోంది.

# తక్కువ పెట్టుబడితో అధిక లాభాలు

- రైతుకు సాంకేతికతను చేరువ చేస్తాం
- మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు వెల్లడి
- బాపట్లలో సీఫెట్, వ్యవసాయ యంత్ర పరికరాల వర్క్‌షాప్, శిక్షణ కేంద్రాలను ప్రారంభించిన మంత్రి అచ్చెన్నాయుడు
- ఆంగ్రూ వినూత్న రైతుల నెట్‌వర్క్‌కు 'రైతు కోసం'గా నామకరణం
- 'రైతు మిత్ర సలహావాణి' ఆర్‌ఐఏఏ ఆవిష్కరణ.. తెలుగులో రైతులకు 24 గంటల సేవలు
- మారుతున్న ఆహార అలవాట్లకు అనుగుణంగా పంటలు-వంగడాల అభివృద్ధి.. యాంత్రీకరణ, ఏఐ ఆవిష్కరణలకు ప్రోత్సాహం
- విద్యార్థులు క్షేత్రస్థాయిలో రైతులకు సలహాలు అందించాలని మంత్రి పిలుపు





బాపట్ల (చైతన్యరథం): రైతులకు తక్కువ పెట్టుబడితో అధిక లాభాలు అందించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్, పశుసంవర్ధక, పాడి అభివృద్ధి, మత్స్యశాఖల మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తెలిపారు. ఆధునిక వ్యవసాయ పద్ధతులు, యాంత్రీకరణ, కృత్రిమ మేధ ఆధారిత సేవలు, పంటలకు విలువ జోడింపును సమన్వయం చేసి రైతులకు సాగును లాభసాటిగా మార్చేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. సాధారణ రైతులు, చదువుకోని రైతులు సైతం సులభంగా సలహాలు, సహాయ సహకారాలు పొందగలిగేలా సాంకేతికతను అందుబాటులోకి తీసుకురావాలని పేర్కొన్నారు. ఆచార్య ఎన్.జి. రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో బాపట్లలో నూతనంగా ఏర్పాటైన సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఇన్ పోస్ట్-హార్వెస్ట్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ (CEPHET-సీఫెట్) ప్రధాన భవనాన్ని, వ్యవసాయ యంత్ర పరికరాల వర్క్‌షాప్, శిక్షణ కేంద్రాన్ని సోమవారం మంత్రి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. సీఫెట్ ప్రధాన భవనం, వర్క్‌షాప్, శిక్షణ కేంద్రంలోని సౌకర్యాలను పరిశీలించారు. ఇంక్యుబేషన్ సెంటర్‌ను, ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ఫార్మ్ మెషినరీ అండ్ ఇంప్లిమెంట్స్, పోస్ట్ హార్వెస్ట్ టెక్నాలజీ ఎగ్జిబిషన్‌ను సందర్శించారు. అనంతరం బాపట్ల వ్యవసాయ కళాశాల ఆడిటోరియంలో నిర్వహించిన సమావేశంలో ప్రసంగించారు.

ఈ సందర్భంగా 'ఏఎన్‌జీఆర్ఏయూ ఇన్నోవేటివ్ కిసాన్ నెట్‌వర్క్'గా రూపొందించిన ఆంగ్రూ వినూత్న రైతుల నెట్‌వర్క్ (AIKN)ను మంత్రి ప్రారంభించి, దానికి 'రైతు కోసం' అని నామకరణం చేశారు. రైతులకు వ్యవసాయ సలహాలు, సహాయ సహకారాలను సులభంగా అందించేందుకు 'రైతు కోసం' యాప్‌ను ప్రారంభించినట్లు తెలిపారు. 'రైతు మిత్ర సలహావాణి'-ఆర్ఐఏఏ కృత్రిమ మేధ ఆధారిత వాయిస్ ఏజెంట్‌ను, 'అగ్రికల్చర్ బియాండ్ ఫార్మింగ్' పుస్తకాన్ని కూడా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు మాట్లాడుతూ ఒకే పట్టణంలో వ్యవసాయ రంగానికి సంబంధించిన మూడు కీలక కళాశాలలు ఉండటం బాపట్లకు గర్వకారణమని మంత్రి పేర్కొన్నారు. వ్యవసాయ కళాశాల ద్వారా నాణ్యమైన విత్తనాలు, నేల సారం, చీడపీడల నివారణ, ఆధునిక వంగడాలు, అధిక దిగుబడులపై శాస్త్రవేత్తలు రైతులకు సలహాలు అందిస్తున్నారని వివరించారు. డాక్టర్ ఎన్టీఆర్ వ్యవసాయ ఇంజనీరింగ్ కళాశాల విత్తనం వేసే దశ నుంచి పంట కోత వరకు సాంకేతికత, యాంత్రీకరణ, ఆధునిక పరికరాల రూపకల్పనలో తోడ్పడుతోందన్నారు. డాక్టర్ ఎన్టీఆర్ ఫుడ్ సైన్స్ అండ్ టెక్నాలజీ కళాశాల రైతులు పండించిన పంటలను నేరుగా విక్రయించడానికే పరిమితం కాకుండా, వాటికి విలువ జోడించి మార్కెట్ చేసుకునేందుకు సహకరిస్తోందని తెలిపారు. ఈ మూడు విభాగాల అనుసంధానంతో రైతులకు ప్రయోజనం చేకూర్చాలని సూచించారు. మారుతున్న ఆహార అలవాట్లకు అనుగుణంగా పంటలను, వంగడాలను అభివృద్ధి చేయాలని మంత్రి శాస్త్ర వేత్తలకు సూచించారు. పాత పద్ధతుల్లోనే వ్యవసాయం కొనసాగిస్తే రైతులు నష్టపోయే పరిస్థితులు ఉంటాయని పేర్కొన్నారు. ప్రస్తుతం మార్కెట్‌లో డిమాండ్ ఉన్న ప్రాధాన్య వంగడాలపై ప్రత్యేక దృష్టి సారించి, రైతులకు ఆర్థిక లబ్ధి చేకూరేలా చూడాలని చెప్పారు. ఆయా వంగడాలను అందుబాటులోకి తీసుకువచ్చి, వాటి సాగుకు రైతులను ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని తెలిపారు.

## పరిశోధనలకు ప్రోత్సాహం

యాంత్రీకరణ, కృత్రిమ మేధపై దృష్టి సారించి రైతుల సమస్యలకు పరిష్కారాలు చూపే ఆవిష్కరణలు చేయాలని మంత్రి పిలుపునిచ్చారు. విశ్వవిద్యాలయం మంచి పరిశోధనలు చేస్తోందని ప్రశంసించారు. పరిశోధనలు, నూతన ఆవిష్కరణల అభివృద్ధికి విశ్వవిద్యాలయ ఉపకులపతికి, శాస్త్రవేత్తలకు ప్రభుత్వం తరపున పూర్తి ప్రోత్సాహం, సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు. ఆధార్ లేదా గుర్తింపు వివరాలతో సమస్యను తెలియజేస్తే పరిష్కారాన్ని పొందగలిగే స్థాయికి ఆధునిక సాంకేతికత, కృత్రిమ మేధ అభివృద్ధి చెందాయని మంత్రి వ్యాఖ్యానించారు. ఈ అవకాశాలను వ్యవసాయ రంగంలో ఉపయోగించుకోవాలని సూచించారు. ఐదేళ్ల వైసీపీ పాలనలో నిర్వీర్యమైన వ్యవసాయ, నీటిపారుదల రంగాలకు తమ ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందన్నారు. ఉచిత విత్తనాల పంపిణీ, సకాలంలో విత్తనాల సరఫరా, భూసార పరీక్షలు, వ్యవసాయ యాంత్రీకరణ, విపత్తుల సమయంలో నష్టపరిహారం వంటి చర్యలతో రైతులకు అండగా నిలుస్తున్నామని తెలిపారు. ఉద్యాన రంగ అభివృద్ధికి మదనపల్లెలో ప్రభుత్వ-ప్రైవేటు భాగస్వామ్యంతో రూ. 1,00,000 కోట్ల ప్రాజెక్టును ప్రారంభించినట్లు మంత్రి పేర్కొన్నారు.

విద్యార్థులు తరగతి గదులకే పరిమితం కాకుండా నిరంతరం క్షేత్రస్థాయిలో ఉంటూ రైతులకు సలహాలు అందించాలన్నది ముఖ్యమంత్రి చంద్రబాబు ఆకాంక్ష అని తెలిపారు. 81 ఏళ్ల సుదీర్ఘ చరిత్ర కలిగిన బాపట్ల వ్యవసాయ కళాశాల నుంచి ఎంతోమంది రాజకీయ నాయకులు, ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు, వ్యాపారవేత్తలు ఎదిగారని కొనియాడారు. సూపర్ ఎల్‌నినో ప్రభావంతో వర్షపాతం తగ్గినా నీటిని ఆదా చేసుకుంటూ సాగు కొనసాగించేలా సూక్ష్మ సాగునీటి విధానాలను ప్రోత్సహిస్తున్నామని, డ్రిప్, స్ప్రింక్లర్ల వినియోగాన్ని పెంచేందుకు చర్యలు చేపడుతున్నామని చెప్పారు. ఈ సమావేశంలో బాపట్ల, పరుచూరు, చీరాల శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు, ఏలూరి సాంబశివరావు, ఎం. మాలకొండయ్య యాదవ్, విశ్వవిద్యాలయ ఉపకులపతి డా.పి.వి. సత్యనారాయణ, బాపట్ల జిల్లా కలెక్టర్ డా. వి. వినోద్‌కుమార్, బాపట్ల అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ చైర్మన్ సలగల రాజశేఖర్‌బాబు, ఆప్కో చైర్మన్ సజ్జా హేమలత, రైతులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# 9న కొండేపిలో సీఎం చంద్రబాబు పర్యటన

- నర్సింగోలులో 8,500 మంది రైతులకు పట్టాదారు పాస్‌పుస్తకాల పంపిణీ
- 'మీ భూమి - మీ హక్కు' కార్యక్రమంలో రాజముద్రతో పాస్‌పుస్తకాలు అందజేత
- ముఖ్యమంత్రి పర్యటనకు మంత్రులు ఆనం, డోలా స్థల పరిశీలన



ఒంగోలు (చైతన్యరథం): రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈ నెల 9వ తేదీన ప్రకాశం జిల్లా కొండేపి నియోజకవర్గంలో పర్యటించనున్న నేపథ్యంలో పర్యటన ఏర్పాట్లను రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి, ఒంగోలు జిల్లా ఇన్‌చార్జి మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి, రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామి, జిల్లా కలెక్టర్ పి. రాజాబాబుతో కలిసి సోమవారం పరిశీలించారు.

కలికివాయి బిట్రగుంట, నర్సింగోలు ప్రాంతాల్లో ముఖ్యమంత్రి పర్యటనకు అనువైన స్థలాలను జిల్లా అధికారులతో కలిసి మంత్రులు పరిశీలించారు. అనంతరం నర్సింగోలులోని శ్రీ రామలింగేశ్వర స్వామి, పార్వతీదేవి ఆలయంతో పాటు శనీశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ఈ సందర్భంగా మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి మాట్లాడుతూ: రైతుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రతి నెల 9వ తేదీన రైతుల సంక్షేమానికి సంబంధించిన కార్యక్రమాలను నిర్వహిస్తున్నారని తెలిపారు. ఈ నెల 9వ తేదీన కొండేపి నియోజకవర్గంలోని నర్సింగోలులో సుమారు 8,500 మంది రైతులకు పట్టాదారు పాస్‌పుస్తకాలను పంపిణీ చేయనున్నట్లు వెల్లడించారు. 'మీ భూమి - మీ హక్కు' కార్యక్రమంలో భాగంగా రాజముద్రతో ముద్రించిన పట్టాదారు పాస్‌పుస్తకాలను రైతులకు అందజేస్తామని తెలిపారు.

ముఖ్యమంత్రి పర్యటనకు సంబంధించి కలికివాయి బిట్రగుంట, నర్సింగోలు ప్రాంతాల్లో మూడు స్థలాలను పరిశీలించినట్లు మంత్రి తెలిపారు. నర్సింగోలు స్థలానికి సంబంధించి జిల్లా కలెక్టర్ ద్వారా ముఖ్యమంత్రి కార్యాలయానికి నివేదిక పంపించనున్నట్లు వెల్లడించారు. మరో రెండు, మూడు రోజుల్లో ముఖ్యమంత్రి పర్యటనకు సంబంధించిన పూర్తి కార్యక్రమం ఖరారయ్యే అవకాశం ఉందన్నారు. ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతం చేసేందుకు ప్రజలు, రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి విజ్ఞప్తి చేశారు.

## రైతుల భూ హక్కుల పరిరక్షణ: మంత్రి డోలా

రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామి మాట్లాడుతూ.. ఈ నెల 9వ తేదీన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కొండేపి నియోజకవర్గంలోని నర్సింగోలులో పర్యటించి 8,000 మందికి పైగా రైతులకు పట్టాదారు పాస్‌పుస్తకాలను అందజేయనున్నట్లు తెలిపారు 'మీ భూమి - మీ హక్కు' కార్యక్రమం ద్వారా రైతులకు భూమిపై సంపూర్ణ హక్కు కల్పించే దిశగా ప్రభుత్వం చర్యలు చేపడుతోందన్నారు. రాజముద్రతో ముద్రించిన పట్టాదారు పాస్‌పుస్తకాలను రైతులకు అందజేయడం ద్వారా భూ హక్కులకు మరింత భద్రత కల్పిస్తున్నామని తెలిపారు.

జిల్లాలో ఇప్పటికే సుమారు 4,000 ఎకరాల నిషేధిత భూములకు సంబంధించిన గ్రామ కంఠాల క్లియరెన్స్ ఇచ్చినట్లు మంత్రి తెలిపారు. నర్సింగోలు గ్రామంలో సుమారు 400 ఎకరాలకు క్లియరెన్స్ ఇచ్చినట్లు వెల్లడించారు. ఇప్పటివరకు వేల ఎకరాలకు సంబంధించిన రైతులకు పట్టాదారు పాస్‌పుస్తకాలను అందజేసినట్లు తెలిపారు. కలికివాయి బిట్రగుంట, నర్సింగోలు ప్రాంతాలను పరిశీలించిన అనంతరం నర్సింగోలులో ముఖ్యమంత్రి పర్యటన నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. రైతులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు దామచర్ల జనార్దన్ రావు, ఇంటూరి నాగేశ్వరరావు, విజయ్ కుమార్, ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి, మేరీటైమ్ బోర్డు చైర్మన్ దామచర్ల సత్య, జిల్లా కలెక్టర్ పి. రాజాబాబు, ఎస్పీ శ్రీ హర్షవర్ధన్ రాజు, జాయింట్ కలెక్టర్ శ్రీమతి కల్పనా కుమారి, ఆర్డీవో చంద్రశేఖర్ నాయుడు, ప్రజాప్రతినిధులు, అధికారులు, స్థానికులు, తదితరులు పాల్గొన్నారు.

# వివేకా హత్య కేసులో...
# జగన్ రెడ్డి మౌనం నేరాంగీకారమే

- అధికారం కోసం సొంత బాబాయ్‌ని బలిచ్చిన నీచ చరిత్ర జగన్‌ది
- పేదవాడి సొంతింటి కలను చిదిమేసింది గొడ్డలిపార్టీ ప్రభుత్వమే
- సీఎం చంద్రబాబు నేతృత్వంలో హార్టికల్చర్ హబ్‌గా 'రాయలసీమ రైజింగ్'కు బాటలు
- పల్లె పండుగ 3.0తో గ్రామాల్లో వేగంగా అభివృద్ధి పనులు
- మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి స్పష్టీకరణ

అమరావతి (చైతన్యరథం): సొంత బాబాయ్ వైఎస్ వివేకానందరెడ్డి దారుణ హత్య కేసులో దర్యాప్తు సంస్థలన్నీ ఆధారాలతో సహా తాడేపల్లి ప్యాలెస్ వైపే వేలెత్తి చూపుతున్నా జగన్మోహన్ రెడ్డి నోరు మెదపకపోవడం ముమ్మాటికీ నేరాన్ని అంగీకరించడమేనని రాష్ట్ర రవాణా, యువజన, క్రీడా శాఖల మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు.

మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో సోమవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ...కడప ఎంపీ టికెట్ కోసం ఏకంగా రూ.40 కోట్ల భారీ సుపారీ కుమ్మరించి సొంత కుటుంబాన్నే బలితీసుకున్న చరిత్ర జగన్‌ది కాదా అని సూటిగా ప్రశ్నించారు.



ఈడీ, సీబీఐ దర్యాప్తు సంస్థలు వేగంగా వాస్తవాలను వెలికితీస్తుంటే సమాధానం చెప్పలేక జగన్ మొహం చాటేస్తున్నారని మండిపడ్డారు. ముఖ్యమంత్రి పదవిని అడ్డం పెట్టుకుని ఐదేళ్ల పాటు ఈ కేసును నీరుగార్చారని, పులివెందులలోకి కేంద్ర దర్యాప్తు అధికారులు అడుగుపెట్టకుండా అడ్డుకున్న చరిత్ర వైసీపీ ప్రభుత్వానిదేనని ఆగ్రహం వ్యక్తం చేశారు.

**వాళ్లది విధ్వంసం.. మాది అభివృద్ధి**

ఒకవైపు గొడ్డలి పార్టీ విధ్వంసకర రాజకీయాలు చేస్తుంటే, మరోవైపు కూటమి ప్రభుత్వం ప్రజల సంక్షేమం, అభివృద్ధిని పరుగులు పెట్టిస్తోందని మంత్రి పేర్కొన్నారు. ప్రొద్దుటూరు వేదికగా సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ రాష్ట్ర వ్యాప్తంగా రూ.61.60 లక్షల కుళాయిలతో 27.36 లక్షల కుటుంబాలకు తాగునీరు అందించే 'జలజీవన్ మిషన్' బృహత్తర కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని తెలిపారు. పల్లె పండుగ 3.0 కింద రూ.1,185 కోట్లతో సీసీ, బీటీ రోడ్లు, మినీ గోకులాలు, మ్యాజిక్ డ్రైన్ల పనులు ముమ్మరంగా సాగుతున్నాయన్నారు. పీఎంఏవై గ్రామీణ్ 2.0 ద్వారా రాష్ట్రంలో రూ.7,170 కోట్లతో పేదలకు మూడు లక్షల పక్కా ఇళ్ల నిర్మాణం చేపడుతున్నామని స్పష్టం చేశారు. నాడు వైసీపీ హయాంలో పేదలకు సెంటున్నర స్థలం పేరుతో భూదందాలు చేశారని, కూటమి ప్రభుత్వంలో మాత్రం పారదర్శకంగా సంక్షేమ పథకాలను లబ్ధిదారులకు అందిస్తున్నామని వివరించారు.

**సీమకు జలసిరులు**

రాయలసీమ సాగునీటి కష్టాలను తీర్చడానికి ఎన్టీఆర్ హంద్రీ-నీవా ప్రాజెక్టుకు శంకుస్థాపన చేస్తే, చంద్రబాబు నాయుడు నాలుగు పర్యాయాల్లోనూ నిధులు కేటాయించి కుప్పం వరకు కృష్ణా జలాలను తరలించి చూపించారని కొనియాడారు. రాయలసీమతో పాటు ప్రకాశం జిల్లాను కలుపుకుని పది జిల్లాలను 'హార్టికల్చర్ హబ్'గా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం కార్యాచరణ సిద్ధం చేసిందన్నారు. హైదరాబాద్‌లో ఐఎస్‌బీని ఏర్పాటు చేసినట్లే, మంత్రి నారా లోకేష్ చొరవతో మూడో తరం అంబానీలతో చర్చించి దేశంలోనే తొలిసారిగా 'ఇండియన్ స్కూల్ ఆఫ్ అగ్రికల్చర్'ను మదనపల్లెలో ఏర్పాటు చేస్తున్నామని గర్వంగా వెల్లడించారు.

**34 శాతం రిజర్వేషన్లు ఇస్తాం**

తెలుగుదేశం పార్టీ బీసీలకు ఎల్లప్పుడూ వెన్నెముకగా నిలుస్తుందని, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు అమలు చేయడంతో పాటు అధిక స్థానాలను కేటాయించేందుకు కట్టుబడి ఉన్నామని స్పష్టం చేశారు. గత వైసీపీ పాలనలో దౌర్జన్యాలు, బెదిరింపులతో స్థానిక సంస్థలను కైవసం చేసుకున్నారని, ఇప్పుడు మాత్రం చట్టబద్ధంగా, ఎన్నికల కమిషన్ నిబంధనల ప్రకారం పారదర్శక ఎన్నికలు జరగబోతున్నాయని తెలిపారు. గడిచిన రెండున్నరేళ్ల కూటమి సుపరిపాలన, అభివృద్ధి, శాంతిభద్రతలే తమకు శ్రీరామరక్ష అని, స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి ప్రభంజనం సృష్టించి సీఎం చంద్రబాబుకి ఘన విజయాన్ని కానుకగా అందిస్తామని మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు.

## రాష్ట్రంలో నాటక రంగానికి పూర్వవైభవం

- ఔత్సాహికులకు శిక్షణ శిబిరాలు
- 'గురజాడ నాటక శిక్షణ'కు రూ. 20 లక్షలు మంజూరు
- మంత్రి కందుల దుర్గేష్ వెల్లడి




అమరావతి (చైతన్యరథం): రాష్ట్రంలో నాటక రంగాన్ని మరింత బలోపేతం చేయడం, నైపుణ్యాలను అభివృద్ధి చేయడం, నాటక కార్యకలాపాలలో యువత భాగస్వామ్యాన్ని ప్రోత్సహించడమే ధ్యేయంగా "గురజాడ నాటక శిక్షణ" పేరిట ప్రత్యేక నాటక శిక్షణా శిబిరాలను నిర్వహించేందుకు ప్రభుత్వం ఉత్తర్వులు (జీవో ఆర్టీ నంబర్ 1933) జారీ చేసినట్లు సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ వెల్లడించారు. అర్హత కలిగిన నాటక సమాజాలు, నాటక పరిషత్తులు, గుర్తింపు పొందిన నాటక సంస్థలు, విశ్వవిద్యాలయాలు, ఇతర తగిన భాగస్వామ్య సంస్థల సహకారంతో పబ్లిక్-ప్రైవేట్ పార్టనర్‌షిప్ విధానంలో ఈ శిక్షణా శిబిరాలు నిర్వహిస్తామని సోమవారం ఒక ప్రకటనలో మంత్రి తెలిపారు. ఇందుకోసం 2026-27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి రూ. 20 లక్షల వ్యయానికి ప్రభుత్వం ఆమోదం తెలిపిందని పేర్కొన్నారు. ఈ శిబిరాల ద్వారా బాలల, యువజన విభాగాలు, నాటక రచయితలు, దర్శకుల, మేకప్, సాంకేతిక రంగాలలో నిపుణుల ద్వారా శిక్షణ అందిస్తారన్నారు. ఫ్యాకల్టీ గౌరవ వేతనాలు, ఇతర ఖర్చుల వివరాలను జీవోలో స్పష్టంగా పొందుపరిచామని తెలిపారు.

కళాకారులను అత్యుత్తమ ప్రమాణాలతో నాటకోత్సవాలకు సన్నద్ధం చేసేందుకు ఈ శిక్షణా శిబిరాలు ఎంతగానో దోహదపడతాయని మంత్రి దుర్గేష్ పేర్కొన్నారు. తెలుగు నాటక రంగానికి మహాకవి గురజాడ వెంకట అప్పారావు అందించిన అమూల్యమైన సేవలను స్మరించుకుంటూ, ఆయన 164వ జయంతి సందర్భాన్ని పురస్కరించుకుని ఈ శిక్షణా కార్యక్రమాలను ఆయన పేరు మీదే నిర్వహించాలని ఎఫ్.డి.సి అధికారులను ఆదేశించినట్లు ఆయన వెల్లడించారు. ఈ శిబిరాల విజయవంతానికి తగిన అన్ని ముందస్తు చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.అంతరించిపోతున్న కళలను పరిరక్షించడమే ప్రభుత్వ బాధ్యత అని, సాంకేతికంగా ఎన్ని డిజిటల్ యుగాలు మారినా సజీవ కళల గొప్పతనం ఎప్పటికీ శాశ్వతమే అని మంత్రి దుర్గేష్ తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ దిశానిర్దేశంలో ఎఫ్‌డీసీ ఎంతో చురుగ్గా పనిచేస్తోందన్నారు. బోర్డు ఏర్పాటైన అనతికాలంలోనే ఇప్పటికే ప్రతిష్ఠాత్మకమైన నంది ఫిల్మ్, టీవీ అవార్డులు, నంది నాటకోత్సవాలు, కందుకూరి పురస్కారాలను ప్రకటించామని గుర్తుచేశారు. డిసెంబర్‌లో అమరావతి లేదా విజయవాడ వేదికగా నంది చలనచిత్ర పురస్కారాలు, తిరుపతి వేదికగా నంది టీవీ అవార్డులను అందజేస్తామని, అలాగే జనవరి నెలలో నంది నాటకోత్సవాలు, కందుకూరి పురస్కారాల ప్రదానోత్సవం ఘనంగా నిర్వహించనున్నట్లు మరోమారు మంత్రి దుర్గేష్ స్పష్టం చేశారు.

## విద్యుత్‌శాఖలో వేగంగా కారుణ్య నియామకాలు

- మంత్రి గొట్టిపాటి రవికుమార్ వెల్లడి
- ఈపీడీసీఎల్ కార్పొరేట్ కార్యాలయంలో 43 మందికి నియామక పత్రాల అందజేత



విశాఖపట్నం (చైతన్యరథం): కూటమి ప్రభుత్వం వచ్చాక విద్యుత్ శాఖలో కారుణ్య నియామకాల్లో వేగం పెంచామని ఇంధనశాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్ స్పష్టం చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత విద్యుత్ శాఖలో 445 మందికి పైగా కారుణ్య నియామకాలు చేపట్టామని పేర్కొన్నారు. విశాఖపట్నంలోని ఈపీడీసీఎల్ కార్పొరేట్ కార్యాలయంలో సోమవారం ఉద్యోగులకు కారుణ్య నియామక పత్రాలను మంత్రి గొట్టిపాటి రవికుమార్ అందజేశారు. ఈ కార్యక్రమంలో విశాఖపట్నం ఎంపీ శ్రీభరత్, టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు, ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణ బాబు, ఈపీడీసీఎల్ సీఎండీ పృథ్వీ తేజ్, విద్యుత్ శాఖ అధికారులు పాల్గొన్నారు. 43 మంది ఉద్యోగులకు కారుణ్య నియామక పత్రాలు అందజేశారు. అనంతరం ఈపీడీసీఎల్ కమాండ్ కంట్రోల్ సెంటర్‌ను పరిశీలించారు.

ఈ సందర్భంగా మంత్రి గొట్టిపాటి మాట్లాడుతూ సచివాలయాల్లో పనిచేస్తున్న ఎనర్జీ అసిస్టెంట్లను విద్యుత్ శాఖలోకి తీసుకున్నామని మంత్రి గొట్టిపాటి వెల్లడించారు. సీఎం చంద్రబాబుకు విద్యుత్ శాఖపై ప్రత్యేక దృష్టి ఉందన్నారు. త్వరలో గ్రౌండ్ లెవెల్‌లో ఉన్న లైన్‌మన్ పోస్టులను భర్తీ చేస్తామని ప్రకటించారు. విద్యుత్ వినియోగంలో ప్రజలకు అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని తెలిపారు. అండర్ గ్రౌండ్ కేబులింగ్ చేస్తున్నామని వివరించారు. భవిష్యత్తులో విద్యుత్ శాఖలో సమస్యలు లేకుండా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. తమ ప్రభుత్వం వచ్చాక కరెంట్ బిల్లు పెంచలేదని.. విద్యుత్ బిల్లు పెంచకూడదని సీఎం చంద్రబాబు ఆదేశించారన్నారు. ఉద్యోగులు విధుల్లో జాగ్రత్త వహించాలని సూచించారు. విద్యుత్ శాఖలో ప్రమాదాలు జరగకుండా చూడాలని మంత్రి గొట్టిపాటి రవికుమార్ దిశానిర్దేశం చేశారు.

**రాంబిల్లి సెజ్‌లో సబ్ స్టేషన్ ప్రారంభం**

అనకాపల్లి: జిల్లాలోని రాంబిల్లి సెజ్ పరిధిలో నూతనంగా నిర్మించిన విద్యుత్ సబ్‌స్టేషన్‌ను ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్ సోమవారం ప్రారంభించారు. అచ్యుతాపురం సెజ్ పరిధిలో కంపెనీలకు విద్యుత్తు అందించేందుకు ఈ 220/132//33 కె.వి విద్యుత్ ఉప కేంద్రాన్ని (గ్యాస్ ఇన్సులేటెడ్) నిర్మించారు. ఈ సందర్భంగా మంత్రి గొట్టిపాటి మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత నూతన పరిశ్రమలకు అవకాశం కల్పిస్తోందన్నారు. గత ప్రభుత్వం పరిశ్రమలకు విద్యుత్ సబ్‌స్టేషన్లను అశ్రద్ధ చేసిందని విమర్శించారు. గత ప్రభుత్వంలో నిర్లక్ష్యానికి గురైన విద్యుత్ సబ్‌స్టేషన్లను ముఖ్యమంత్రి చంద్రబాబు సూచనల మేరకు పునరుద్ధరిస్తున్నట్లు మంత్రి గొట్టిపాటి రవికుమార్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ఏపీ ఆర్ డీసీ చైర్మన్ ప్రగడ నాగేశ్వరరావు, ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్, కలెక్టర్ విజయ్ కృష్ణన్ హాజరయ్యారు.

# బీసీల అభ్యున్నతి టీడీపీతోనే సాధ్యం

- ఎన్టీఆర్ హయాం నుంచే బీసీలకు అండగా టీడీపీ
- 34 శాతం రిజర్వేషన్ల కోసం చంద్రబాబు న్యాయ పోరాటం
- బీసీలపై ప్రేమ ఉంటే సుప్రీంకోర్టులో వైసీపీ కూడా పోరాడాలి
- బీసీల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం అనేక చర్యలు
- టీడీపీ-బీసీల బంధాన్ని ఎవరూ విడదీయలేరు
- ఎమ్మెల్యే బుర్ల రామాంజనేయులు ఉద్ఘాటన



అమరావతి (చైతన్యరథం): బీసీల అభ్యున్నతి, సంక్షేమం తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమని ప్రత్తిపాడు ఎమ్మెల్యే బుర్ల రామాంజనేయులు ఉద్ఘాటించారు. సోమవారం మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ బీసీల పట్ల గొడ్డలి పార్టీ అధినేత జగన్‌మోహన్‌రెడ్డి, ఆ పార్టీ నాయకులు విషం చిమ్ముతున్నారని విమర్శించారు. రాష్ట్ర జనాభాలో 50 శాతానికి పైగా ఉన్న బీసీలు కులవృత్తులు, స్వశక్తితో గ్రామీణ వ్యవస్థకు వెన్నెముకగా నిలుస్తున్నారని, వారి అభివృద్ధిని అడ్డుకోవడం సరికాదన్నారు. బీసీల అభివృద్ధికి టీడీపీ ఆవిర్భావం నుంచి కృషి చేస్తోందని రామాంజనేయులు తెలిపారు. 1979లో మండల కమిషన్ ఏర్పాటు కాగా, దాని సిఫారసులను అమలు చేయడంలో ఎన్టీ రామారావు కీలకంగా వ్యవహరించారని గుర్తుచేశారు. 1983 నుంచి మండల కమిషన్ సిఫారసుల అమలుకు ఎన్టీఆర్ చర్యలు చేపట్టారన్నారు. 1993లో ఏర్పాటైన జాతీయ బీసీ కమిషన్‌కు రాజ్యాంగబద్ధమైన అధికారాలు కల్పించేందుకు సీఎం చంద్రబాబు తరువాతి కాలంలో కేంద్రంతో చర్చలు జరిపి ఒత్తిడి తీసుకువచ్చారని చెప్పారు. 2015లో బీసీలకు ప్రత్యేక సబ్‌ప్లాన్ తీసుకువచ్చి సుమారు రూ.40 వేల కోట్లు ఖర్చు చేసి 30 పథకాలు అమలు చేశామని రామాంజనేయులు తెలిపారు. విదేశీ విద్య, బెస్ట్ అవైలబుల్ స్కూల్స్, కోచింగ్ సెంటర్లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ వంటి పథకాలు బీసీ విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడ్డాయని రామాంజనేయులు తెలిపారు.

**34 శాతం కోటాకు కట్టుబడిఉన్నాం**

ఎన్టీఆర్ స్థానిక సంస్థల్లో బీసీలకు 20 శాతం రిజర్వేషన్లు కల్పిస్తే, చంద్రబాబు దానిని 34 శాతానికి పెంచారని పేర్కొన్నారు. గత వైసీపీ ప్రభుత్వం బీసీ రిజర్వేషన్లను 24 శాతానికి తగ్గించిందని ఆయన ఆరోపించారు. ఆ నిర్ణయంపై సుప్రీంకోర్టును ఆశ్రయించడంలో వైసీపీ ప్రభుత్వం విఫలమైందన్నారు.

ప్రస్తుతం చంద్రబాబు ప్రభుత్వం బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు అసెంబ్లీ, శాసనమండలిలో చర్చించి తీర్మానాలు చేసిందని, జీవోలు జారీ చేసి అమలు దిశగా చర్యలు చేపట్టిందని తెలిపారు. రాజ్యాంగ పరిమితుల నేపథ్యంలో హైకోర్టు ఉత్తర్వులు వచ్చినప్పటికీ వాటిని సవాల్ చేస్తూ సుప్రీంకోర్టును ఆశ్రయించిన ఘనత చంద్రబాబు ప్రభుత్వానిదేనన్నారు. బీసీలకు 34 శాతం రిజర్వేషన్లపై వైసీపీకి చిత్తశుద్ధి ఉంటే సుప్రీంకోర్టులో తమతో కలిసి ఎందుకు పోరాడటం లేదని రామాంజనేయులు ప్రశ్నించారు. బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు సమంజసమని భావిస్తే వైసీపీ కూడా సుప్రీంకోర్టులో పిటిషన్ వేయాలని, ఇంప్లీడ్ కావాలని రామాంజనేయులు సవాల్ చేశారు.

**బీసీల సంక్షేమానికి పలు చర్యలు**

కూటమి ప్రభుత్వం బీసీల సంక్షేమం కోసం అనేక చర్యలు చేపడుతోందని తెలిపారు. గీత కార్మికులకు ఎక్సైజ్ షాపుల్లో 10 శాతం అవకాశం కల్పించామని, వడ్డెరలకు మైనింగ్ లీజుల్లో రిజర్వేషన్లు ఇచ్చామని చెప్పారు. దేవాలయాల్లో నాయీ బ్రాహ్మణుల గౌరవ వేతనాన్ని రూ.15 వేల నుంచి రూ.25 వేలకు పెంచామని, మత్స్యకారులకు వేట నిషేధ సమయంలో రూ.20 వేల భృతి అందిస్తున్నామని తెలిపారు. నేతన్నలకు రూ.25 వేల ఆర్థిక సహాయం అందించడంతో పాటు చేనేతలకు 200 యూనిట్లు, పవర్‌లూమ్‌లకు 500 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందిస్తున్నామని చెప్పారు. బీసీల హక్కులకు రక్షణ కల్పించేందుకు ప్రత్యేక చట్టాన్ని తీసుకువచ్చిన ఘనత కూడా చంద్రబాబుకే దక్కుతుందని రామాంజనేయులు అన్నారు. వైసీపీ పాలనలో బీసీ పథకాలు రద్దు చేశారని, బీసీ సబ్‌ప్లాన్ నిధులు దారి మళ్లించారని ఆరోపించారు. టీడీపీకి మద్దతుగా నిలిచారనే కారణంతో బీసీ వర్గాలకు చెందిన పలువురు కార్యకర్తలపై దాడులు జరిగాయని, పల్నాడులో చంద్రయ్య, ప్రొద్దుటూరులో నందం సుబ్బయ్య, రేపల్లెలో అమర్నాథ్ గౌడ్ హత్య ఘటనలను ఆయన ప్రస్తావించారు. వైసీపీ పాలనలో సుమారు 300 మంది బీసీలు ప్రాణాలు కోల్పోయారని ఆరోపించారు. కూటమి ప్రభుత్వం బీసీల అవసరాలకు అనుగుణంగా కొత్త పథకాలను అమలు చేస్తోందని ఎమ్మెల్యే తెలిపారు. ఆదరణ వంటి పథకాలతో బీసీ వృత్తిదారులకు అండగా నిలుస్తున్నామన్నారు. ఇళ్ల నిర్మాణంలో బీసీలకు అదనంగా రూ.50 వేల సహాయం అందిస్తున్నామని, భవిష్యత్తులో నిర్మించే ఇళ్లలోనూ బీసీలకు ప్రాధాన్యత ఇస్తామని చెప్పారు. ఇళ్లపై సౌర విద్యుత్ వ్యవస్థ ఏర్పాటు చేసుకునే వారికి సబ్సిడీ అందిస్తున్నామని ఎమ్మెల్యే రామాంజనేయులు తెలిపారు.

# ఇళ్ల స్థలాలకు మౌలిక సదుపాయాలు కల్పించాలి

- టీడీపీ ప్రభుత్వం ఇచ్చిన ఇల్లు కబ్జా.. ఎదురు తిరిగితే దాడి
- వారసత్వ భూమి ఆన్‌లైన్ చేయించుకునేందుకు ఇబ్బందులు
- న్యాయం కోసం టీడీపీ కేంద్ర కార్యాలయంలో బాధితుల వినతులు
- అర్జీలు స్వీకరించిన మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, ఏపీఎస్ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ల నారాయణ





అమరావతి (చైతన్యరథం): మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా వినతుల స్వీకరణ కార్యక్రమానికి వివిధ సమస్యలపై తరలివచ్చిన జనం అర్జీలు సమర్పించారు. వినతులు స్వీకరించిన రాష్ట్ర రవాణా, యువజన, క్రీడల శాఖల మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, ఏపీఎస్ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ల నారాయణ సమస్యల పరిష్కారానికి కృషి చేశారు.

ఎన్టీఆర్ జిల్లా, ఇబ్రహీంపట్నం మండలం మల్లెల పద్మారావు కాలనీకి చెందిన కొందరు గ్రీవెన్స్ లో అర్జీ ఇస్తూ..తాము సుమారు 5000 మంది సడక్ రోడ్డులో జీవనం కొనసాగిస్తున్నామన్నారు. 2017 తెలుగుదేశం ప్రభుత్వం సమయంలో ఇళ్ల స్థలాలు కేటాయించింది. ఆ తర్వాత వచ్చిన జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం మాపై కక్ష సాధింపు చర్యల్లో భాగంగా కనీస మౌలిక సదుపాయాలు కల్పించలేదు. ముఖ్యంగా వీధి దీపాలు, రహదారులు, తాగునీటి సరఫరా డ్రైనేజీ, పారిశుద్ధ్య సౌకర్యాలు లేకపోవడంతో ఇప్పటికీ నానా ఇబ్బందులు పడుతున్నాం. ఇప్పటికైన ప్రభుత్వం తమ సమస్యను పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు.

పల్నాడు జిల్లా నరసరావు పేటకు చెందిన బత్తుల సుబ్బలక్ష్మి అర్జీ ఇస్తూ.. 2014-19 మధ్య టీడీపీ ప్రభుత్వం హయంలో తమకు ఇంటి స్థలం ఇచ్చారని తెలిపారు. అందులో నేను ఓ చిన్నపాటి ఇల్లు నిర్మించుకున్నాను. ప్రభుత్వం 10 బస్తాల సిమెంట్, కొంత మొత్తంలో డబ్బులు కూడా సహాయం చేశారు. అయితే ఈ మధ్య గ్రామానికి చెందిన కొందరు ఆ ఇంటిని ఆక్రమించారు. అదేమని అడిగితే తనను బయటకు గెంటేశారు. దీనిపై విచారణ జరిపి తన ఇంటిని తిరిగి ఇప్పించాలని కోరారు.

గుంటూరు జిల్లా మంగళగిరికి చెందిన దొండపాటి విశ్రాంతి అర్జీ ఇస్తూ.. తమకు గుంటూరు పట్టణంలో పలకలూరి రోడ్డు ఏరియాలో 300 గజాల స్థలం ఉందన్నారు. 2021లో నా భర్త దొండపాటి బాలకృష్ణ చనిపోవడంతో నేను మంగళగిరిలోని బంధువుల ఇంటికి వచ్చేశాను. ఆ తర్వాత సదరు స్థలంలో ఇద్దరు వ్యక్తులు రేకుల షెడ్ వేసి ఆక్రమించుకున్నారు. నేను వెళ్లి ఆ షెడ్ తీయమని అడిగితే నాపై దుర్భాషలు ఆడుతూ దౌర్జన్యానికి దిగారు. తనకు ముగ్గురు పిల్లలు ఉన్నారని, తనకు న్యాయం చేయాలని కోరారు.

ఎన్టీఆర్ కృష్ణా జిల్లా జగ్గయ్యపేట మండలం ధర్మవరప్పాడు తండాకు చెందిన రత్న నాయక్ అర్జీ ఇస్తూ.. తమ గ్రామంలో ఖాతా నెం. 49 సర్వే నెం. 314/4లో ఎకరం 50 సెంట్లు, 1274/6 సర్వే నెంబర్ లో 37 సెంట్లు భూమి మా తాత పేరు మీద ఉందన్నారు. ఆ భూమిని మా నాన్న తన పేరు మీదుగా ఎక్కించుకోలేక పోయారు. నేను గత ఐదు సంవత్సరాలుగా ప్రయత్నం చేస్తున్నాను. అయినా అధికారులు సహకరించడం లేదు. దీనిపై స్పందించి వెంటనే తనపేరు మీద ఆ భూమి కాగితాలు వచ్చే విధంగా చూడాలని కోరారు.

తిరుపతి జిల్లా సత్యవేడు మండలం వానెల్లూరు గ్రామానికి చెందిన జి. అరవింద్ అర్జీ ఇస్తూ... శ్రీ సిటీ పోలీస్ స్టేషన్ పరిధిలో 01-07-2026 తేదీ రాత్రి తమ గ్రామానికి చెందిన కొందరు వ్యక్తులు తమ ఇంటిపై దాడి చేశారని తెలిపారు. దీనిపై మేము పోలీసు స్టేషన్ లో ఫిర్యాదు కూడా చేశాం. ఈ ఘటనలో మా అమ్మపై దాడి చేసి ఆమె పట్ల అవమానకరంగా ప్రవర్తించారు. నాకు రెండు చేతులు విరిగిపోయాయి. దీనిపై ఎఫ్ఐఆర్ నమోదు చేయడంలో పోలీసులు నిర్లక్ష్యం వహిస్తూ ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారు. తగు విచారణ జరిపించి తమకు న్యాయం చేయాలని కోరారు.

కర్నూలు జిల్లా హోళగుంద మండలం కొణిలతోడ గ్రామానికి చెందిన హెచ్. విరూపాక్షి అర్జీ ఇస్తూ.. 2022 వైసీపీ ప్రభుత్వ హయాంలో మా అన్న హెచ్. హనుమంతును మా గ్రామానికే చెందిన బోయ శ్రీనివాసులు అనే వ్యక్తి హత్య చేశారని తెలిపారు. దీనిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు కూడా నమోదైంది. ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నిబంధనలు ప్రకారం ఈ కేసును త్వరితగతిన విచారణ జరిపి న్యాయం చేయాలని కోరుతున్నాం. ఈ చట్ట ప్రకారం బాధితులకు ప్రభుత్వం అందించే 5 ఎకరాల భూమి, ప్రభుత్వ ఉద్యోగం కూడా మా కుటుంబానికి ఇచ్చి ఆర్థికంగా ఆదుకోవాలని కోరారు.

వీటితో పాటు పలువురు పింఛన్, రేషన్, ఇళ్ల నిర్మాణాల సమస్యలపై అర్జీలు ఇచ్చి పరిష్కరించాలని కోరగా.. మరికొందరు ఉద్యోగాల కోసం రెస్యూమ్ లు ఇచ్చారు. అనారోగ్య సమస్యలతో ఇబ్బంది పడుతున్నాం ఆర్థిక తోడ్పాటు కల్పించాలని మరికొందరు అభ్యర్థనలు అందించారు.

# గర్భిణులకు సరైన పోషణ, బాలింతల సంరక్షణ

- ప్రతి చిన్నారికి పోషకాహారం.. ఆరోగ్యం, ప్రేమతో కూడిన బాల్యం
- ప్రభుత్వ లక్ష్యమని మంత్రి సంధ్యారాణి ఉద్ఘాటన
- 'మన అంగన్‌వాడీ - మన బాధ్యత' విజయవంతం చేద్దామని పిలుపు



అమరావతి (చైతన్యరథం): రాష్ట్రంలో ప్రతి గర్భిణీకి సరైన పోషణ, ప్రతి బాలింతకు అవసరమైన సంరక్షణ, ప్రతి చిన్నారికి పోషకాహారం, ఆరోగ్యం, ప్రేమతో కూడిన బాల్యాన్ని అందించడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని గిరిజన, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి తెలిపారు. రాష్ట్రంలో అనుబంధ పోషకాహార కార్యక్రమం ద్వారా 23,17,660 మంది లబ్ధి పొందుతున్నారని మంత్రి తెలిపారు. ఇందులో 4,38,952 మంది గర్భిణులు, పాలిచ్చే తల్లులు, 11,35,772 మంది 7 నెలల నుంచి 3 సంవత్సరాల పిల్లలు, 7,35,785 మంది 3 నుంచి 6 సంవత్సరాల పిల్లలు, 7,161 మంది కిశోరి బాలికలు ఉన్నారని పేర్కొన్నారు.

**పోషక లోపాల్లో గణనీయమైన తగ్గుదల**

పోషకాహార కార్యక్రమాల సమర్థవంతమైన అమలు, అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా నిరంతర పోషణ సేవలు, తల్లిదండ్రుల్లో అవగాహన పెంపుతో చిన్నారుల్లో పోషక లోపాలను గణనీయంగా తగ్గించగలిగామని మంత్రి తెలిపారు. జూన్ 2024 నుంచి సెప్టెంబర్ 2026 వరకు 5 సంవత్సరాల వయస్సు పిల్లల్లో పోషక లోపాల సూచికల్లో గణనీయమైన మెరుగుదల నమోదైందని వెల్లడించారు. పిల్లలకు పోషకాహారం అందించడంతో పాటు వారి ఎదుగుదల, ఆరోగ్యం, అభివృద్ధిని నిరంతరం పర్యవేక్షించడం ద్వారా ఈ సానుకూల ఫలితాలను సాధించామని మంత్రి పేర్కొన్నారు.

**మన అంగన్‌వాడీ - మన బాధ్యత**

కేంద్ర ప్రభుత్వం ప్రారంభించిన పోషణ్ అభియాన్‌లో భాగంగా నిర్వహిస్తున్న రాష్ట్రీయ పోషణ మాసం-2026 సందర్భంగా "మన అంగన్‌వాడీ - మన బాధ్యత" అనే ప్రధాన సందేశంతో ప్రజల్లో పోషణ, ఆరోగ్యం, సంరక్షణపై అవగాహన పెంచాలని మంత్రి సూచించారు. అంగన్‌వాడీ కేంద్రాలు కేవలం ప్రభుత్వ సేవలు అందించే ప్రదేశాలుగా కాకుండా, పిల్లల పోషణ, ఆరోగ్యం, సంరక్షణ, ప్రారంభ బాల్య వికాసానికి గ్రామ సమాజం మొత్తం భాగస్వామ్యమయ్యే కేంద్రాలుగా బలోపేతం చేయాలని తెలిపారు.

**వైవిధ్యమైన ఆహారం.. తగినంత ప్రొటీన్**

పిల్లలకు కేవలం కడుపు నిండే ఆహారం కాకుండా, పోషక విలువలతో కూడిన వైవిధ్యమైన ఆహారం అందించడం అత్యంత ముఖ్యమని మంత్రి తెలిపారు. చిరుధాన్యాలు, పప్పులు, కూరగాయలు, పండ్లు, గింజలు, విత్తనాలు, పాలు, గుడ్లు వంటి స్థానికంగా లభించే పోషక పదార్థాలను రోజువారీ ఆహారంలో భాగం చేయాలని సూచించారు. ఖరీదైన ఆహారమే మంచి పోషకాహారం అనే భావన అవసరం లేదని, స్థానికంగా సులభంగా లభించే పప్పులు, శనగలు, వేరుశెనగలు, నువ్వులు, పాలు, గుడ్లు వంటి ఆహార పదార్థాల ద్వారా పిల్లలకు అవసరమైన ప్రొటీన్ అందించవచ్చని మంత్రి చెప్పారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో వంట ప్రదర్శనలు, పోషణ మేళాలు, ప్రొటీన్ రిచ్ ప్లేట్ పోటీలు నిర్వహించి కుటుంబాలకు అవగాహన కల్పించాలని సూచించారు.

**తాజా వేడి భోజనం.. నాణ్యతపై ప్రత్యేక దృష్టి**

అంగన్‌వాడీ కేంద్రాల్లో అందించే తాజా వేడి భోజనం నాణ్యత, వైవిధ్యం, పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి పెట్టాలని మంత్రి ఆదేశించారు. చిరుధాన్యాలు, పప్పులు, సీజనల్ కూరగాయలు, మునగ వంటి స్థానిక పదార్థాలతో వారపు మెనూను వైవిధ్యంగా రూపొందించాలని తెలిపారు. తల్లిదండ్రులు, పంచాయతీలు, స్వయం సహాయక సంఘాలు, అంగన్‌వాడీ నిర్వహణ కమిటీలను భాగస్వామ్యం చేసి ఆహార నాణ్యతపై సామాజిక పర్యవేక్షణను పెంచాలని సూచించారు.

**సమాజ భాగస్వామ్యంతో అంగన్‌వాడీల బలోపేతం**

"మన అంగన్‌వాడీ - మన బాధ్యత" అనే సందేశం కార్యరూపం దాల్చాలంటే సమాజ భాగస్వామ్యం అత్యంత కీలకమని మంత్రి తెలిపారు. అంగన్‌వాడీ నిర్వహణ కమిటీలు చురుకుగా పనిచేసి పిల్లల హాజరు, ఆహార నాణ్యత, మెనూ అమలు, సేవల క్రమబద్ధతను పర్యవేక్షించాలని సూచించారు. ప్రతి అంగన్‌వాడీ కేంద్రంలో ఎస్ఎన్‌పీ మెనూ బోర్డులు ఏర్పాటు చేసి ఆ రోజు అందించే భోజన వివరాలు, లబ్ధిదారుల హక్కులను స్పష్టంగా ప్రదర్శించాలని చెప్పారు. తల్లుల కమిటీలు, పంచాయతీలు, ఎస్‌హెచ్‌జీలు, స్థానిక సంఘాలు కూడా పోషణ సేవల పర్యవేక్షణలో భాగస్వాములు కావాలని మంత్రి కోరారు.

**పోషణతో పాటు బాల్య ప్రేరణకు ప్రాధాన్యం**

పిల్లల ఆరోగ్యకరమైన ఎదుగుదలకు మంచి ఆహారంతో పాటు ప్రేమగా మాట్లాడటం, ఆడించడం, కథలు చెప్పడం, వయస్సుకు తగిన ఆటలు, అభ్యాసం అందించడం కూడా ఎంతో ముఖ్యమని మంత్రి తెలిపారు. ముఖ్యంగా మొదటి 1,000 రోజులు, ప్రారంభ బాల్య దశ పిల్లల శారీరక, మానసిక అభివృద్ధికి అత్యంత కీలకమని పేర్కొన్నారు. అంగన్‌వాడీ కార్యకర్తలు గృహ సందర్శనల ద్వారా తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని సూచించారు.

తల్లి పోషణ, గర్భధారణ సమయంలో సంరక్షణ, శిశువు జీవితంలోని మొదటి 1,000 రోజుల ప్రాధాన్యతతో పీఎంఎంవీవై కార్యక్రమాన్ని అనుసంధానం చేయాలని మంత్రి సూచించారు.

**సెప్టెంబర్ 25 నుంచి అక్టోబర్ 7 వరకు అంగన్‌వాడీ ఉత్సవం-2026**

రాష్ట్రీయ పోషణ మాసంలో భాగంగా సెప్టెంబర్ 25 నుంచి అక్టోబర్ 7, 2026 వరకు రాష్ట్రంలోని అన్ని అంగన్‌వాడీ కేంద్రాల్లో "అంగన్‌వాడీ ఉత్సవం-2026" నిర్వహిస్తున్నట్లు మంత్రి తెలిపారు. తల్లులు, పిల్లలను అంగన్‌వాడీ కేంద్రాలకు ఆహ్వానించడం, అంగన్‌వాడీ కార్యకర్తలను ప్రజల సమక్షంలో సత్కరించడం, పిల్లలు-తల్లులు-తండ్రులు-స్థానిక ప్రజాప్రతినిధులు-ఎస్‌హెచ్‌జీలను కార్యక్రమాల్లో భాగస్వామ్యం చేయడం ద్వారా అంగన్‌వాడీలను ప్రజలకు మరింత చేరువ చేయాలని సూచించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పోషణ, ఆరోగ్యం, మహిళా సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించడంతో పాటు పిల్లల కోసం ఆటలు, వినోద కార్యక్రమాలు, పోషకాహార స్నాక్స్, పండ్ల పంపిణీ వంటి కార్యక్రమాలను నిర్వహించి అంగన్‌వాడీ ఉత్సవాన్ని పండుగ వాతావరణంలో నిర్వహించాలని మంత్రి కోరారు.

**శాఖల సమన్వయంతోనే పోషణ లక్ష్యం సాధ్యం**

పోషణ అనేది ఒక్క స్త్రీ, శిశు సంక్షేమ శాఖ బాధ్యత మాత్రమే కాదని మంత్రి స్పష్టం చేశారు. ఆరోగ్య శాఖ, విద్యా శాఖ, సమగ్ర శిక్ష, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, సెర్ప్/ఎస్‌హెచ్‌జీలు, స్థానిక సంస్థలు, ఆర్‌బీఎస్‌కే బృందాలు, స్వచ్ఛంద సంస్థలు, తదితర శాఖలు, సంస్థలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.

**అంగన్‌వాడీ సిబ్బందికి మంత్రి అభినందనలు**

గ్రామస్థాయిలో తల్లి, చిన్నారికి అత్యంత దగ్గరగా ఉండే అంగన్‌వాడీ కార్యకర్తలు, హెల్పర్లు, సూపర్‌వైజర్లు, జిల్లా అధికారులు పోషణ కార్యక్రమాల విజయానికి కీలకమని మంత్రి తెలిపారు. కేవలం సమావేశాలు నిర్వహించడమే కాకుండా, కుటుంబాలు స్వయంగా పాటించగలిగే పోషణ, సంరక్షణ, బాల్య ప్రేరణ పద్ధతులను చేసి చూపించాలని సూచించారు. ప్రతి కుటుంబంలో కనీసం ఒక మంచి అలవాటును తీసుకురాగలిగితేనే పోషణ మాసం నిజమైన విజయాన్ని సాధించినట్లవుతుందని మంత్రి పేర్కొన్నారు. ప్రతి గర్భిణీకి సరైన పోషణ, ప్రతి బాలింతకు సరైన సంరక్షణ, ప్రతి చిన్నారికి పోషకాహారం, ప్రేమతో కూడిన బాల్యం అందించడం సమష్టి బాధ్యత అని మంత్రి గుమ్మిడి సంధ్యారాణి తెలిపారు. ప్రభుత్వం, కుటుంబాలు, అంగన్‌వాడీ సిబ్బంది, స్థానిక సంస్థలు, ప్రజలు సమష్టిగా పనిచేసి "మన అంగన్‌వాడీ - మన బాధ్యత" అనే సందేశాన్ని ప్రతి ఇంటికీ తీసుకెళ్లాలని ఆమె పిలుపునిచ్చారు. సరైన పోషణతో ఆరోగ్యకరమైన బాల్యాన్ని, ఆరోగ్యకరమైన బాల్యంతో బలమైన భవిష్యత్తును నిర్మించడమే సుపోషిత ఆంధ్రప్రదేశ్ లక్ష్యమని మంత్రి స్పష్టం చేశారు.

## మూడేళ్లలో పేదలందరికీ పక్కా ఇళ్లు..

# కూటమి ప్రభుత్వ లక్ష్యం

- ఈ సంకల్పమే నేడు ఏపీకి నంబర్ వన్ ర్యాంకు తెచ్చింది
- సీఎం చంద్రబాబు విజన్, డెడికేషన్ పేదల సొంతింటి కల సాకారం కోసమే
- రాష్ట్రంలో త్వరలో 3లక్షల ఇళ్ల నిర్మాణం దిశగా అడుగులు
- 6 లక్షల ఇళ్లు ఇవ్వడానికి ముందుకొచ్చిన కేంద్ర ప్రభుత్వం
- త్రీడీ కాంక్రీట్ ప్రింటింగ్, అధునాతన టెక్నాలజీతో శరవేగంగా పీఎంఏవై - 2.0 అమలు
- గృహనిర్మాణ శాఖ మంత్రి కొలుసు పార్థసారథి స్పష్టీకరణ

అమరావతి (చైతన్యరథం): 2029 నాటికి రాష్ట్రంలోని ప్రతి నిరుపేదకి సొంతింటి కలలను సాకారం చేయడమే ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వ సంకల్పం అని రాష్ట్ర గృహనిర్మాణం, సమాచార, పౌరసంబంధాలశాఖ మంత్రి కొలుసు పార్థసారథి స్పష్టం చేశారు.. ప్రధానమంత్రి ఆవాస్ యోజన - 2.0 అర్బన్ పథకం అమలులో ఏపీకి జాతీయ స్థాయిలో నంబర్ - 1 ర్యాంకు లభించిన సందర్భంగా మంత్రి పార్థసారథి హర్షం వ్యక్తం చేస్తూ సోమవారం ఓ ప్రకటన విడుదల చేశారు. పేదల కలలను సాకారం చేసే ఒక స్వచ్ఛమైన సంకల్పాన్ని చేపట్టిన కూటమి ప్రభుత్వానికి కేంద్ర ప్రభుత్వం అండగా నిలవడం, ఏపీకి 6లక్షల ఇళ్లను ఇవ్వడానికి ఒప్పుకోవడం చాలా సంతోషకరమైన విషయమన్నారు. ఇప్పటికే త్వరలో రాష్ట్రంలో 3లక్షల ఇళ్ల నిర్మాణానికి కూటమి ప్రభుత్వం శరవేగంగా అడుగులు ముందుకు వేస్తోంది. ఈ తరుణంలో రాష్ట్ర ప్రభుత్వానికి సరికొత్త ఉత్సాహాన్ని ఇచ్చే విధంగా జాతీయస్థాయిలో మొదటి ర్యాంకు లభించడం గర్వకారణం. ఇదే స్ఫూర్తితో గృహనిర్మాణ శాఖ పనితీరును రోజురోజుకు మెరుగుపరచుకుంటూ ముందుకు వెళతాం. త్రీడీ కాంక్రీట్ ప్రింటింగ్ టెక్నాలజీ, ఇతర అధునాతన టెక్నాలజీలను అనుసంధానం చేసుకుంటూ ఇళ్ల నిర్మాణాలను వేగవంతం చేస్తున్నాం. ఇప్పటికే ఒక్కో ఇంటి నిర్మాణం యూనిట్ వ్యయాన్ని రూ.2.50లక్షలకు పెంచాం. పీఎంఏవై - 2.0 క్రింద



రాష్ట్రవ్యాప్తంగా అర్బన్ ప్రాంతంలో 68,309 ఇళ్లు మంజూరుకాగా, వాటిలో 50,122 ఇళ్ల పనులు ప్రారంభించి, పూర్తిచేసి ఉత్తమ ప్రతిభ కనబరిచిన రాష్ట్రాల్లో దేశంలోనే అత్యధికశాతం సాధించి మన రాష్ట్ర ప్రభుత్వం అగ్రగామిగా నిలిచింది. ఈ నంబర్ వన్ ర్యాంకింగ్ వచ్చేందుకు కష్టపడి పనిచేసిన అధికారులందరినీ మనస్ఫూర్తిగా అభినందిస్తున్నాను. రానున్న కాలంలోనూ ఇదే స్ఫూర్తితో పనిచేయాలని కోరుతున్నాను. సీఎం చంద్రబాబు విజన్, డెడికేషన్ పేదల సొంతింటి కలలను సాకారం చేయడం కోసమే. చంద్రబాబు విజన్ రాష్ట్ర ప్రజలకు ఒక వరం.

జాతీయ స్థాయిలో మొదటిర్యాంకు సాధించిన సందర్భంగా గృహనిర్మాణశాఖ పనితీరును ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ, ప్రోత్సహిస్తూ ముందుకు నడిపిన సీఎం చంద్రబాబుకి ప్రత్యేక కృతజ్ఞతలు, ధన్యవాదాలు తెలియజేస్తున్నానని మంత్రి పేర్కొన్నారు. ప్రపంచ ఆవాస దినోత్సవాన్ని పురస్కరించుకుని ఢిల్లీలోని విజ్ఞాన్ భవన్ లో కేంద్ర గృహనిర్మాణ, పట్టణ వ్యవహారాల సహాయ మంత్రి తోఖన్ సాహు చేతులు మీదుగా రాష్ట్ర ప్రభుత్వం తరపున గృహనిర్మాణ శాఖ ప్రత్యేక కార్యదర్శి, ఇన్చార్జి మేనేజింగ్ డైరెక్టర్ కొర్లపాటి హెప్సిబారాణికి ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.

# అక్షరాలు నేర్పే గురువు.. జీవితాన్ని తీర్చిదిద్దే శిల్పి

- ఉపాధ్యాయులకు మంత్రి నిమ్మల రామానాయుడు ప్రశంసలు
- పాలకొల్లులో ఘనంగా అంతర్జాతీయ గురుపూజోత్సవ వేడుకలు
- ధర్మారావు ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉత్తమ ఉపాధ్యాయ దంపతులను సత్కరించిన మంత్రి నిమ్మల



పాలకొల్లు (చైతన్యరథం): తల్లిదండ్రులు జన్మనిస్తే.. ఉపాధ్యాయులు ఆ జన్మకు అర్థాన్ని చూపిస్తారని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు అన్నారు. ఒక మంచి ఉపాధ్యాయుడు పాఠాలు మాత్రమే బోధించడని.. జీవితాన్ని ఎలా గెలవాలో నేర్పిస్తారని పేర్కొన్నారు. విద్యార్థి విజయమే తన విజయంగా భావించి, సమాజానికి మంచి పౌరులను తీర్చిదిద్దే గురువుల సేవకు విలువ కట్టలేమన్నారు. గురువు చేతిలోని చాక్‌పీస్ ముక్క.. ఒక విద్యార్థి భవిష్యత్తును మార్చే శక్తి కలిగిన కలం వంటిదన్నారు. ఉపాధ్యాయుడిని గౌరవించడం అంటే.. మన భవిష్యత్తును గౌరవించడమేనని పేర్కొన్నారు.

పశ్చిమ గోదావరి జిల్లా పాలకొల్లులోని శ్రీరామచంద్ర గార్డెన్స్‌లో సోమవారం సాయంత్రం అంతర్జాతీయ గురుపూజోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ధర్మారావు ఫౌండేషన్ ఆధ్వర్యంలో పాలకొల్లు నియోజకవర్గానికి చెందిన ఉత్తమ ఉపాధ్యాయుల ను సతీ సమేతంగా మంత్రి నిమ్మల రామానాయుడు ఘనంగా సన్మానించారు. శాలువాలు కప్పి, గజమాలలు వేసి, ప్రశంసాపత్రాలు అందజేసి గౌరవించారు. ప్రతి ఉపాధ్యాయుడిని మంత్రి ఆప్యాయంగా అభివాదం చేసి సత్కరించారు.

ఈ సందర్భంగా మంత్రి రామానాయుడు మాట్లాడుతూ ఉపాధ్యాయులు, అధ్యాపకులతో తనకు ఎంతో అనుబంధం, గౌరవం ఉందన్నారు. పాఠశాల విద్యార్థి దశ నుంచి ఆంధ్ర విశ్వవిద్యాలయం వరకు విద్యాభ్యాసం సాగించడంతోపాటు, పదేళ్లపాటు నర్సాపురంలోని వైఎన్ కళాశాలలో అధ్యాపకుడిగా పనిచేసిన అనుబంధం తనకు ఉందన్నారు. ఆ అభిమానంతోనే తన తండ్రి ధర్మారావు పేరిట ఏర్పాటు చేసిన ధర్మారావు ఫౌండేషన్ ద్వారా గత 11 ఏళ్లుగా ఉత్తమ ఉపాధ్యాయులను సత్కరించడం ఆనవాయితీగా కొనసాగిస్తున్నట్లు తెలిపారు. సమాజంలోని అన్ని వృత్తుల్లోకెల్లా ఉపాధ్యాయ వృత్తి ఎంతో గౌరవప్రదమైనదని అన్నారు. నేటి భావి భారత పౌరులను తీర్చిదిద్దే బాధ్యత ఉపాధ్యాయులపై ఉందన్నారు. ఉపాధ్యాయులు కేవలం బోధనకే పరిమితం కాకుండా.. క్రమశిక్షణ, ఉన్నత విలువలతో కూడిన విద్యను అందిస్తూ విద్యార్థులను మంచి మార్గంలో నడిపించే మార్గదర్శకులుగా నిలవాలని సూచించారు.

**ప్రజాసేవలోనే నిజమైన ఆనందం**

రాజకీయాల్లో మంత్రి పదవి ఉందన్న గర్వం కంటే ప్రజలకు సేవ చేయడంలోనే తనకు నిజమైన ఆనందం, సంతోషం కలుగుతుందని రామానాయుడు అన్నారు. తాను రాజకీయాల్లోకి రాకముందే ధర్మారావు ఫౌండేషన్‌ను ఏర్పాటు చేసి నిరంతరం అనేక ప్రజాహిత సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. తాను ఏ స్థాయిలో ఉన్నా ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ అండగా ఉంటానని, భవిష్యత్తులోనూ అదే విధంగా సహకరిస్తానని భరోసా ఇచ్చారు.

**2 లక్షల టీచర్ ఉద్యోగాల భర్తీ ఘనత చంద్రబాబుదే**

దేశంలోనే డీఎస్సీ ద్వారా 2 లక్షల ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేసిన ఘనత చంద్రబాబుదేనని మంత్రి రామానాయుడు తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే చంద్రబాబు డీఎస్సీ ఫైల్ పై తొలి సంతకం చేసి, 16,340 ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేశారన్నారు. పాదయాత్ర లో అధికారంలోకి వస్తే, ప్రతి ఏటా డీఎస్సీ, మెగా డీఎస్సీ అని చెప్పిన జగన్ అధికారంలోకి వచ్చాక ఐదేళ్లలో ఒక్క డీఎస్సీ కూడా నిర్వహించలేదని, ఒక్క టీచర్ పోస్టు కూడా భర్తీ చేయలేదన్నారు. ఈ ఏడాది కూడా తమ ప్రభుత్వం డీఎస్సీ నిర్వహించి మరో మారు టీచర్ పోస్టులను భర్తీ చేస్తుందన్నారు. డీఎస్సీలో కష్టపడి ఉద్యోగాలు సాధించిన టీచర్లను ప్రతిపక్ష హోదా కూడా లేని పార్టీ నేతలు అవమానిస్తూ, వారి ఆత్మగౌరవాన్ని దెబ్బతీసేలా అవహేళన చేస్తున్నారనీ, క్రీడల్లో ప్రతిభ చాటి, నిబంధనల ప్రకారం డీఎస్సీలో ఉపాధ్యాయునిగా ఉద్యోగం పొందిన వారిని ఫేక్ అంటూ అవమానించడం సరికాదన్నారు. గత ప్రభుత్వంలో జరిగిన గ్రూప్ 1 అక్రమాలపై ప్రజల దృష్టి మళ్లించేందుకే, మెగా డీఎస్సీ పై ఉద్దేశపూర్వకంగా దుష్ప్రచారానికి పాల్పడుతున్నారన్నారు.

ఈ కార్యక్రమంలో హైదరాబాద్‌కు చెందిన హాస్యబ్రహ్మ శంకర నారాయణ, నాయకులు కోడి విజయభాస్కర్, పెచ్చెట్టి బాబు, గండేటి వెంకటేశ్వరరావు, ఉన్నమట్ల కబర్ధి, జక్కంపూడి కుమార్, ఎర్రంశెట్టి పద్మారావు, అల్లూరి పద్మవర్మ, మహమ్మద్ జానీ, రియా, మామిడి శెట్టి పెద్దిరాజు, విన్నకోట గోపి, ఎంఈఓ శర్మ, హెచ్‌ఎం వై ప్రభాకర్ శాస్త్రి, రావూరి వెంకట అప్పారావు, పీతల శ్రీనివాస్, ఆరేటి ప్రకాష్, కేవీ కృష్ణ వర్మ, మద్దాల రాంప్రసాద్, తదితరులు పాల్గొన్నారు. పెద్ద సంఖ్యలో ఉపాధ్యాయులు, వారి కుటుంబ సభ్యులతో సహా పాల్గొన్నారు. మంత్రి రామానాయుడు అందరికీ గౌరవంగా భోజనాలను ఏర్పాటు చేశారు.

# స్విట్జర్లాండ్‌తో ఏపీ బలమైన బంధం



- పెట్టుబడులకు రాష్ట్రం అత్యంత అనుకూలం
- ఆ దేశ ప్రతినిధులతో చర్చల్లో పరిశ్రమల శాఖ మంత్రి టీజీ భరత్

న్యూఢిల్లీ (చైతన్యరథం): ఆంధ్రప్రదేశ్‌లో పెట్టుబడుల వరద పారించే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం అడుగులు వేస్తోంది. ఇందులో భాగంగానే స్విట్జర్లాండ్‌తో ఆర్థిక, పారిశ్రామిక సంబంధాలను మరింత బలోపేతం చేసే దిశగా పరిశ్రమలు, వాణిజ్య శాఖా మంత్రి టీజీ భరత్ న్యూఢిల్లీలో కీలక చర్చలు జరిపారు.

**ద్వైపాక్షిక చర్చలు, ప్రముఖుల భేటీ**

స్విస్ కాన్ఫెడరేషన్ స్టేట్ సెక్రెటరీ ఫర్ ఎకనామిక్ అఫైర్స్ (SECO) హెలెనా బుడ్లిగర్ ఆర్టియదాతో మంత్రి భరత్ ద్వైపాక్షిక సమావేశం నిర్వహించారు. స్విస్ రాయబార కార్యాలయం ఆధ్వర్యంలో జరిగిన "ఏపీ–స్విట్జర్లాండ్ బిజినెస్ ఫోరమ్"లో స్విస్ ప్రభుత్వ ఉన్నతాధికారులు, పారిశ్రామిక దిగ్గజాలు పాల్గొన్నగా.. వారికి ఏపీలో ఉన్న పెట్టుబడి అవకాశాలను మంత్రి వివరించారు.

**అభివృద్ధికి అగ్రపీఠం - ఆకర్షణీయ రంగాలు**

స్విస్ పారిశ్రామిక నైపుణ్యాలు, ఏపీ వృద్ధి లక్ష్యాలకు సరిగ్గా సరిపోతాయని మంత్రి పేర్కొన్నారు. అడ్వాన్స్‌డ్ మ్యానుఫ్యాక్చరింగ్, ప్రెసిషన్ ఇంజినీరింగ్, ఫార్మా, బయోటెక్, మెడ్‌టెక్, క్లీన్ ఎనర్జీ, మొబిలిటీ, లాజిస్టిక్స్ రంగాలలో పెట్టుబడులకు రాష్ట్రం స్వర్గధామమని చెప్పారు. రాష్ట్రంలో "వేగం, స్థిరత్వం, సేవాభావం విధానంతో పాటు, ఏపీఈడీబీ ద్వారా పారిశ్రామికవేత్తలకు సింగిల్ డెస్క్ విధానంలో పూర్తి సహకారం అందిస్తున్నామని స్పష్టం చేశారు.

భారీ అవకాశాలు

భారత్–ఇఎఫ్‌టిఏ వాణిజ్య ఒప్పందం (TEPA) ద్వారా రానున్న 15 ఏళ్లలో 100 బిలియన్ డాలర్ల పెట్టుబడులు, 1 మిలియన్ ఉద్యోగాల లక్ష్య సాధనలో ఏపీ కీలక పాత్ర పోషిస్తుందని మంత్రి ధీమా వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జూరిచ్, దావోస్ పర్యటనల స్ఫూర్తితో ఈ బంధం మరింత బలపడిందని గుర్తుచేశారు.

**విశాఖ సదస్సుకు స్విస్ కంపెనీలకు ఆహ్వానం**

నవంబర్ 12-13 తేదీలలో విశాఖపట్నంలో జరగనున్న ప్రఖ్యాత సీఐఐ భాగస్వామ్య సదస్సుకు తరలిరావాల్సిందిగా స్విస్ పారిశ్రామిక వర్గాలను మంత్రి సాదరంగా ఆహ్వానించారు.

పెట్టుబడిదారుల ఆసక్తిని క్షేత్రస్థాయి ప్రాజెక్టులుగా మార్చడమే లక్ష్యంగా ప్రభుత్వం దూసుకెళ్తోందని ఈ సందర్భంగా ఆయన ఉద్ఘాటించారు. ఈ సదస్సులో ఆంధ్రప్రదేశ్ భవన్ రెసిడెంట్ కమిషనర్ ప్రవీణ్ కుమార్ పాల్గొన్నారు.

# 'స్థానికం'లో ఓటమి భయం!

- ఎన్నికలు ఆపాలంటూ సుప్రీంకోర్టుకు వైసీపీ
- 16వ ఆర్థిక సంఘం నిధులు ఆగిపోతాయని తెలిసీ కుటిల రాజకీయం

అమరావతి (చైతన్యరథం): రాష్ట్రంలో స్థానిక ఎన్నికలు జరగకుండా అడ్డుకునేందుకు వైసీపీ శతవిధాలా ప్రయత్నిస్తోంది. ఎన్నికలు వాయిదా వేయాలంటూ వైసీపీ నేతలు వేసిన పిటిషన్‌ను రాష్ట్ర హైకోర్టు కొట్టేయడంతో సుప్రీంకోర్టును ఆశ్రయించింది. వార్డుల విభజన, స్థానిక ఎన్నికల నిర్వహణకు అనుకూలంగా రాష్ట్ర హైకోర్టు ఈనెల 1న తీర్పు ఇచ్చిన విషయం తెలిసిందే. ఎన్నికల నిర్వహణకు హైకోర్టు పచ్చజెండా ఊపడంపై సుప్రీంకోర్టులో సోమవారం ఉదయం వైసీపీ పిటిషన్ దాఖలు చేసింది. రాష్ట్ర ఎన్నికల కమిషన్‌ను ప్రతివాదిగా చేర్చింది.

స్థానిక సంస్థల ఎన్నికలు జరగాలి, ప్రజాపాలన పునఃప్రారంభం కావాలి, కేంద్రం నుంచి రూ. 3,700 కోట్ల 16వ ఆర్థిక సంఘం నిధులు గ్రామాల. పట్టణాల అభివృద్ధికి విడుదల కావాలనే సంకల్పంతో కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంటే అడ్డుకునేందుకు గొడ్డలిపార్టీ కుట్రలు చేస్తోంది. నేను అధికారంలో లేకపోతే ఈ రాష్ట్రం నాశనమైపోయినా పర్లేదనే వైఖరి జగన్ రెడ్డి కుటిల రాజకీయాలకు అద్దం పడుతోంది.

గతంలో ఐదేళ్ల తుగ్లక్ పాలనలో సరిగ్గా ఎన్నికలు జరపక, 15వ ఆర్థిక సంఘానికి చెందిన రూ. 615 కోట్ల నిధులను కేంద్రం నుంచి రాకుండా ముంచేసిన ఘనత జగన్‌దే. ఇప్పుడు మళ్లీ అదే కుటిలత్వంతో 16వ ఆర్థిక సంఘం విడుదల చేయాల్సిన రూ. 3,700 కోట్ల అభివృద్ధి నిధులను అడ్డుకోవటమే ధ్యేయంగా జగన్ నీచ రాజకీయం చేస్తున్నారు.

ఒకవైపు కూటమి ప్రభుత్వం బీసీలకు 34% రిజర్వేషన్లు దక్కాలని, వెనుకబడిన వర్గాల ఆత్మాభిమానాన్ని నిలబెట్టి, వారికి రాజ్యాధికారం కల్పించాలనే లక్ష్యంతో సుప్రీంకోర్టులో ధర్మపోరాటం చేస్తోంది. కానీ బీసీ ద్రోహి జగన్ మాత్రం నేరుగా "ఎన్నికలు ఆపండి" అంటూ, పరోక్షంగా బీసీలకు రిజర్వేషన్లు రాజ్యాంగ విరుద్ధం అంటూ పిటిషన్ల మీద పిటిషన్లు వేస్తూ, ఓ వైపు నిధులు ఆగేలా మరోవైపు బీసీల భవిష్యత్తును కాలరాసేందుకు తెగబడుతున్నాడు. బీసీల హక్కుల కోసం ప్రభుత్వం పోరాడుతుంటే, మోకాలడ్డుతూ రాష్ట్రాన్ని సర్వనాశనం చేయాలని జగన్ ఆరాటపడటం దారుణం కాకపోతే మరేమిటి? ఎన్నికలొస్తే ప్రజలు స్థానికంగా కూడా పాతరేస్తారన్న భయంతో కోర్టుల చుట్టూ తిరుగుతున్న జగన్ నైజాన్ని జనం కూడా గమనిస్తున్నారు. రాష్ట్ర ప్రయోజనాలను, బీసీల భవిష్యత్తును బలిపీఠం ఎక్కిస్తున్న జగన్‌కు మరోసారి గట్టిగా గుణపాఠం చెప్పేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారు.

చైతన్యరథం

# విజయవాడ ఉత్సవ్ 2.0, దసరా వేడుకలకు రండి





- జాతీయ అతిథులకు ఆత్మీయ ఆహ్వానం
- ఢిల్లీ, పశ్చిమ బెంగాల్ సీఎంలకు, కేంద్ర మంత్రులకు ఆహ్వాన పత్రికలు అందజేత
- విజయవాడ ఆధ్యాత్మిక, సాంస్కృతిక వైభవాన్ని దేశవ్యాప్తంగా చాటిచెప్పడమే లక్ష్యం

ఢిల్లీ/కోల్‌కతా (చైతన్యరథం): విజయవాడలో అత్యంత వైభవంగా నిర్వహించనున్న దేవి శరన్నవరాత్రి దసరా ఉత్సవాలు, విజయవాడ ఉత్సవ్ 2.0కు దేశంలోని ప్రముఖ ప్రజాప్రతినిధులు, కేంద్ర మంత్రులు, వివిధ రాష్ట్రాల ముఖ్యమంత్రులను ఆహ్వానిస్తున్నారు.

శ్రీకనకదుర్గ అమ్మవారి దివ్య ఆశీస్సులు పొందడంతో పాటు విజయవాడ ఆధ్యాత్మిక, సాంస్కృతిక వైభవాన్ని వీక్షించాలని వారికి ఆత్మీయ ఆహ్వానం అందిస్తున్నారు.

ఈ సందర్భంగా ఢిల్లీ ముఖ్యమంత్రి రేఖా గుప్తా, కేంద్ర మంత్రులు గజేంద్ర సింగ్ షెకావత్, జి. కిషన్ రెడ్డి, డా. పెమ్మసాని చంద్రశేఖర్‌కు రాష్ట్ర మంత్రి సత్యకుమార్ యాదవ్, విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని), ఎంపీ హరీష్ బాలయోగి, విజయవాడ ఉత్సవ్ కమిటీ సభ్యులు నరసింహారావు, తదితరులు సోమవారం ఆహ్వాన పత్రికలు అందించారు.

అదేవిధంగా పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి సువేందు అధికారిని కోల్‌కతాలో కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు స్వయంగా కలిసి విజయవాడలో నిర్వహించనున్న దసరా నవరాత్రి ఉత్సవాలు, విజయవాడ ఉత్సవ్ 2.0లో పాల్గొనాలని ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో విజయవాడ ఉత్సవ్ కమిటీ సభ్యులు ముత్తవరపు మురళి, మణికంఠ పాల్గొన్నారు.

విజయవాడలో నిర్వహించే దసరా నవరాత్రి వేడుకలు కేవలం ఆధ్యాత్మిక కార్యక్రమాలకే పరిమితం కాకుండా, నగర సాంస్కృతిక వైభవాన్ని దేశవ్యాప్తంగా పరిచయం చేసేలా విజయవాడ ఉత్సవ్ 2.0ను మరింత ఘనంగా నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. విజయవాడకు ఉన్న చారిత్రక, ఆధ్యాత్మిక, సాంస్కృతిక ప్రత్యేకతలను దేశవ్యాప్తంగా చాటిచెప్పడంతో పాటు, వివిధ రాష్ట్రాల ప్రజలు, ముఖ్యమంత్రులు, కేంద్ర మంత్రులు, ప్రముఖులు ఈ వేడుకల్లో భాగస్వాములు కావాలన్నదే ఉత్సవ్ ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు. విజయవాడ ఉత్సవ్‌ను "విజయవాడ ప్రజలందరి ఉత్సవం"గా విజయవంతం చేయడంతో పాటు, నగర ఆధ్యాత్మిక, సాంస్కృతిక వారసత్వాన్ని జాతీయ స్థాయిలో మరింత బలంగా చాటిచెప్పేందుకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని నిర్వాహకులు కోరారు.








# శ్రీశైల శరన్నవరాత్రి మహోత్సవాలకు పకడ్బందీ ఏర్పాట్లు

- ఈ నెల 11 నుంచి 20 వరకు శరన్నవరాత్రి మహోత్సవాలు
- భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ప్రత్యేక దృష్టి
- దేవదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డికి ఆహ్వానం



శ్రీశైలం: మహాక్షేత్రం శ్రీశైలంలో ఈ నెల 11 నుంచి 20వ తేదీ వరకు నిర్వహించనున్న శ్రీదేవి శరన్నవరాత్రి మహోత్సవాలకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని అధికారులు నిర్ణయించారు. పది రోజుల పాటు జరిగే ఉత్సవాలకు రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చే అవకాశం ఉన్న నేపథ్యంలో భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ప్రత్యేక ఏర్పాట్లపై దృష్టి సారించారు.

శ్రీశైలం దేవస్థానం ధర్మకర్తల మండలి చైర్మన్ పోతుగుంట రమేష్ నాయుడు, ఈవో శ్రీనివాసరావు దేవదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డికి ఉత్సవాల తొలి అధికారిక ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ వేదపండితులు మంత్రికి వేద ఆశీర్వచనాలు అందించి శేషవస్త్రాలు, ప్రసాదాలను అందజేశారు.

### భక్తుల సౌకర్యాలపై ప్రత్యేక దృష్టి

ఉత్సవాల సమయంలో రద్దీకి అనుగుణంగా క్యూలైన్లు, దర్శన ఏర్పాట్లు చేపట్టాలని అధికారులకు సూచించారు. తాగునీరు, పారిశుద్ధ్యం, భద్రత, వసతి సదుపాయాల్లో ఎలాంటి లోటుపాట్లు లేకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. అన్ని శాఖలు సమన్వయంతో పనిచేస్తూ ఉత్సవాలను సజావుగా నిర్వహించేలా పకడ్బందీ ప్రణాళిక రూపొందించాలని సూచించారు.

### వరుణయాగం.. సహస్ర ఘటాభిషేకం

శ్రీశైలం మల్లన్న ఆలయంలో దేవస్థానం ఆధ్వర్యంలో వరుణయాగ సహిత సహస్ర ఘటాభిషేకం నిర్వహించనున్నారు. సకాలంలో తగినంత వర్షాలు కురిసి పంటలు సమృద్ధిగా పండాలని, రాష్ట్రం సస్యశ్యామలంగా ఉండాలనే సంకల్పంతో ఐదు రోజుల పాటు ఈ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు.

ఈ కార్యక్రమానికి హాజరు కావాలని కోరుతూ ఆలయ ఈవో శ్రీనివాసరావు, చైర్మన్ పోతుగుంట రమేష్ నాయుడు, వేదపండితులు మంత్రి ఆనం రామనారాయణరెడ్డికి ఆహ్వాన పత్రిక అందజేశారు. అనంతరం వేదపండితులు మంత్రికి వేద ఆశీర్వచనం అందించారు. శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామివార్ల కృపాకటాక్షాలు భక్తులందరిపై ఉండాలని ఆకాంక్షించారు.





చైతన్యరథం



## కడుపునిండా భోజనం..మెరుగైన వసతులు..

# విద్యార్థుల ఆరోగ్యానికి పెద్దపీట

- సొంత బిడ్డల్లా సంక్షేమ హాస్టళ్లపై కూటమి ప్రభుత్వం శ్రద్ధ
- డైట్ ఛార్జీల పెంపుతో పౌష్టికాహారం
- వారంలో ఆరు రోజులు గుడ్లు..మూడు రోజులు చికెన్
- పెండింగ్ బిల్లుల చెల్లింపుతో పాటు హాస్టళ్ల అభివృద్ధికి భారీగా నిధులు
- కొత్తగా వసతిగృహాల నిర్మాణం
- తాగునీరు, మరుగుదొడ్లు, మంచాలు, మౌలికవసతులకు ప్రాధాన్యం
- విద్యార్థుల భవిష్యత్తుకు భరోసా

పేదింటి పిల్లలకు చదువు చెప్పించడం మాత్రమే కాదు.. కడుపునిండా తిండి, ఆరోగ్యకరమైన వాతావరణం, కనీస వసతు లు కల్పించడం పెద్ద బాధ్యత. దానిని బాధ్యతగా తీసుకుని కూట మి ప్రభుత్వం విద్యార్థుల సంక్షేమానికి పెద్దపీట వేస్తోంది. సంక్షేమ హాస్టళ్లు, గురుకులాల్లో చదువుతున్న విద్యార్థుల భోజనం నుంచి వసతి వరకు ప్రతి అంశంపై దృష్టి పెట్టి ఒక్కొక్క సమస్యను పరిష్క రిస్తూ ముందుకు సాగుతోంది. ముఖ్యంగా పెరిగిన నిత్యావసరాల ధరలకు అనుగు ణంగా డైట్ ఛార్జీలను పెంచడం ద్వారా హాస్టల్ విద్యార్థుల ఆకలి కష్టాలకు పరిష్కారం చూపింది. 3 నుంచి 6వ తరగతి విద్యార్థుల డైట్ ఛార్జీలను నెలకు రూ.1,150 నుంచి రూ.1,265కు పెంచింది. 7 నుంచి 10వ తరగతి విద్యార్థులకు రూ.1,400 నుంచి రూ.1,600కు, ఇంటర్, ఆపై తరగతులు చదివే విద్యార్థు లకు రూ.1,600 నుంచి రూ.1,800కు పెంచింది. ఇది కేవలం అంకెల పెంపు కాదు.. విద్యార్థుల ఆరోగ్యంపై కూటమి ప్రభుత్వా నికి ఉన్న నిబద్ధత. పెంచిన ఛార్జీలకు అనుగుణంగా వారంలో ఆరు రోజులు గుడ్లు, మూడు రోజులు నాణ్యమైన చికెన్ అందేలా చర్యలు తీసుకుంటోంది. ప్రతిరోజూ పాలు, పండ్లు అందిస్తూ సమతుల్యమైన ఆహారం అందించేందుకు ప్రయత్నిస్తోంది. పేదింటి పిల్లలకు చదువుతో పాటు పౌష్టికాహారం అందితేనే వారి భవిష్యత్తు బలపడుతుందన్న ఆలోచన ఇందులో కనిపిస్తోంది.

### హాస్టల్ అంటే నాలుగు గోడలు కాదు

విద్యార్థులకు భోజనం పెట్టడంతో ప్రభుత్వ బాధ్యత ముగిసి పోదు. వారికి సరైన వసతి, తాగునీరు, మరుగుదొడ్లు, మంచాలు, పరిశుభ్రమైన వాతావరణం కూడా అవసరం. అందుకే కూటమి ప్రభుత్వం హాస్టల్ మౌలికవసతులపై కూడా దృష్టి పెట్టింది. కేంద్ర సహకారంతో రూ.221 కోట్ల భారీ వ్యయంతో 65 నూతన వసతి గృహాల నిర్మాణాన్ని చేపట్టింది. రాష్ట్రంలోని హాస్టళ్ల మరమ్మతుల కోసం రూ.143 కోట్లను కేటాయించింది. ప్రభుత్వం ఏర్పడిన తొలి 15 నెలల్లోనే సంక్షేమ హాస్టళ్ల అభివృద్ధి, పాత బకాయిల చెల్లింపుల కోసం రూ.178.5 కోట్ల నిధులను కేటాయించింది. బీసీ హాస్టళ్లకు గతంలో పెండింగ్‌లో ఉన్న రూ.110 కోట్ల డైట్ బిల్లులను విడుదల చేయడంతో పాటు విద్యార్థుల రూ.20.5 కోట్ల కాస్మెటిక్ ఛార్జీల బకాయిలను చెల్లించింది. మొత్తంగా రూ.130. 5 కోట్ల బకాయిలను తీర్చింది. అదనంగా హాస్టల్ మరమ్మతులకు రూ.10 కోట్లు, మంచాలు, ఇతర మౌలికవసతుల కోసం రూ.25 కోట్లు మంజూరు చేసింది. 2025 జూలైలో బీసీ హాస్టళ్ల రూపు రేఖలు మార్చేందుకు మరో రూ.13 కోట్లను కేటాయించింది. 2024 నవంబరులో కొత్త హాస్టళ్ల నిర్మాణంతో పాటు రాష్ట్రవ్యాప్తం గా ఉన్న 840 హాస్టళ్ల నిర్వహణకు రూ.143 కోట్లను విడుదల చేయడం కూడా ఇదే దిశలో తీసుకున్న చర్య.



కరెంట్ అనాలిసిస్

తెలుసుకుందాం | విశ్లేషిద్దాం | సిద్ధమవుదాం

జమ్ము సాయికల్యాణ్, అనలిస్ట్, తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయం

### తాగునీటి నుంచి మరుగుదొడ్ల వరకు...

హాస్టల్ విద్యార్థుల ఆరోగ్యం కేవలం భోజనంతోనే ముడిపడి ఉండదు. పరిశుభ్రమైన తాగునీరు, మరుగుదొడ్లు, పరిశుభ్రమైన పరిసరాలు కూడా అంతే ముఖ్యం. అందుకే సంక్షేమ హాస్టళ్లలో స్వచ్ఛమైన తాగునీరు అందించేందుకు రూ.5.18 కోట్లతో ఆర్వో ప్లాంట్లను ఏర్పాటు చేసింది. అంబేద్కర్ గురుకుల పాఠశాలల్లో అత్యవసర మరమ్మతుల కోసం రూ.8 కోట్లు వెచ్చించింది. గురుకులాల్లో చదువుతున్న విద్యార్థినుల ఆత్మగౌరవం, పరిశుభ్రతకు ప్రాధాన్యం ఇస్తూ రూ.56.46 కోట్లతో నూతన మరుగు దొడ్ల నిర్మాణాన్ని చేపట్టింది. ప్రభుత్వ భవనాల్లోని 330 బాలికల సాంఘిక సంక్షేమ హాస్టళ్ల మరమ్మతులకు రూ.57.66 కోట్లను విడుదల చేసింది. స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ భాగస్వామ్యంతో 200 బాలికల హాస్టళ్లలో 1,259 అదనపు ఆధునిక మరుగుదొడ్ల నిర్మాణానికి కూడా ప్రతిపాదించింది. ఆప్కో ద్వారా సాంఘిక సంక్షేమ హాస్టళ్లలోని విద్యార్థులకు నాణ్యమైన కొత్త దుప్పట్లు, కార్పెట్లను పంపిణీ చేసింది. పేద, మధ్యతరగతి విద్యార్థులకు పరిశు భ్రమైన వాతావరణంలో నాణ్యమైన పోషకాహారం అందిం చేందుకు 'స్మార్ట్ కిచెన్స్'ను తీసుకురావడం ద్వారా వంటశాలల నిర్వహణలోనూ ఆధునికతకు శ్రీకారం చుట్టింది.

### విద్యార్థి సంక్షేమానికి టీడీపీ హయాంలో పెద్దపీట

విద్యార్థుల సంక్షేమానికి టీడీపీ ప్రభుత్వం నాడు, నేడు, ఎన్నడూ పెద్దపీట వేస్తూ వస్తోంది. 2014–19 మధ్య ఆహార ధర లకు అనుగుణంగా డైట్ ఛార్జీలను పెంచుతూ వచ్చింది. 2018 లో 3 నుంచి 7వ తరగతి విద్యార్థులకు రూ.750 నుంచి రూ.1,200కు పెంచారు. 8 నుంచి 10వ తరగతి విద్యార్థులకు రూ.850 నుంచి రూ.1,200కు, ఇంటర్ విద్యార్థులకు రూ. 1,050 నుంచి రూ.1,400కు డైట్ ఛార్జీలను సవరించారు. భోజనంతో పాటు కాస్మెటిక్, హెయిర్‌కట్, కుట్టు ఛార్జీలను కూడా పెంచారు. 2019–20 వరకు సంక్షేమ హాస్టళ్లలో మెస్, నాణ్యమైన దుస్తులు, నోట్‌బుక్స్ సక్రమంగా అందేలా వ్యవ స్థను కొనసాగించారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో చదివే పేద విద్యార్థుల కోసం మధ్యాహ్న భోజన పథకాన్ని కూడా ప్రవేశ పెట్టారు. విద్యార్థుల ఆకలి తీర్చడం, వారి చదువుకు అండగా నిలవడం టీడీపీ పాలనలో ఒక విధానంగా కొనసాగింది.

### వైసీపీ పాలనలో ఎందుకు ఈ దుస్థితి?

గత ఐదేళ్ల వైసీపీ పాలనలో హాస్టల్ విద్యార్థుల ఆరోగ్యం, పోషకాహారం కల్పించడం విషయంలో నిర్లక్ష్యం వహించడంపై ప్రశ్నలు తలెత్తుతున్నాయి.



నిత్యావసరాల ధరలు పెరుగుతున్నా హాస్టల్ విద్యార్థుల డైట్ ఛార్జీలను పెంచలేదు. కిలో పామాయిల్ రూ.140, కందిపప్పు రూ.130కు చేరినా పాత ధరలతోనే భోజనం ఎలా నాణ్యంగా అందుతుంది? కిలో చికెన్ ధర రూ.240కు చేరినప్పుడు పాత ఛార్జీలతో వారానికి మూడు రోజు లు చికెన్ ఎలా పెట్టగలరు? అని ఆలోచించలేదు. దాంతో విద్యా ర్థుల పోషకాహారంపై, భోజనంపై ప్రభావం పడింది. వారానికి మూడురోజులు ఇవ్వాల్సిన చికెన్ ఒక రోజుకు తగ్గడం, ఆరు రోజులు ఇవ్వాల్సిన గుడ్లు రెండు రోజులకు పరిమితం కావడం వంటి పరిస్థితులు ఏర్పడ్డాయి. సరుకులు, కాస్మెటిక్ వస్తువులు, పారిశుధ్యం, గ్యాస్ బిల్లులు చెల్లించకపోవడంతో హాస్టళ్ల నిర్వహణే కష్టంగా మారింది. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ గురుకులాలకు సరఫరా చేసిన సరుకులకు నెలల తరబడి బిల్లులు చెల్లించలేదని ఆరోపణలు వచ్చాయి. గ్యాస్ సిలిండర్ల బిల్లులు చెల్లించకపోవడం తో సరఫరా నిలిచిపోయి హాస్టళ్లలో పొయ్యి వెలగని పరిస్థితులు కూడా ఏర్పడ్డాయని విమర్శలు వచ్చాయి.

### నాడు బిల్లులు ఆపితే బాధపడింది ఎవరు?

వైసీపీ ప్రభుత్వంలో సరఫరాదారులకు నెలల తరబడి బిల్లులు చెల్లించలేదు. బిల్లులు చెల్లించకపోతే దాని ప్రభావం పడేది విద్యా ర్థులపైనే. నాడు నాలుగు నెలలకు పైగా బిల్లులు నిలిచిపోవడం వంటి కారణాలతో సరుకుల సరఫరా ఆగిపోయిందని ఆరోపణలు వచ్చాయి. గురుకులాల్లో పనిచేసే పారిశుధ్య, వంట, భద్రతా సిబ్బందికి దాదాపు 10 నెలల పాటు జీతాలు కూడా అం దలేదు. జీతాలు అందక వంట సిబ్బంది మానేయడంతో విద్యార్థు లకు వంట చేయడానికి మనుషులను వెతుక్కోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. విద్యార్థుల హెయిర్ కటింగ్, సబ్బుల కొనుగోలు వంటి కనీస అవసరాలకు సంబంధించిన కాస్మెటిక్ ఛార్జీలను కూడా సక్రమంగా విడుదల చేయలేదు. మోడల్ స్కూళ్లలో ఆరు నెలల పాటు బిల్లులు ఆగిపోవడంతో ప్రిన్సిపాళ్లు అప్పులు చేసి నిర్వహణ కొనసాగించాల్సి వచ్చింది..చివరకు హాస్టళ్లు మూసివేసే పరిస్థితికి కూడా తీసుకొచ్చారు.

### గత ప్రభుత్వంలో మధ్యాహ్న భోజన కార్మికుల కష్టాలు

వైసీపీ పాలనలో పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం అందించే పేద మహిళల పరిస్థితి కూడా భిన్నంగా లేదు. నాలుగు నెలల పాటు మధ్యాహ్న భోజనం బిల్లులు చెల్లించకపోవడంతో దాదాపు రూ.500 కోట్ల బకాయిలు పేరుకుపోయాయని ఆరోపణలు వచ్చా యి. ఒక్కో విద్యార్థికి రూ.9.40 చొప్పున రావాల్సిన బిల్లులు నిలిచి పోవడంతో వంట కార్మికులు అప్పులపాలయ్యారు. వంట సహాయ కులకు నెలకు రూ.1,500గా ఉన్న గౌరవ వేతనం కూడా నాలుగు నెలల పాటు విడుదల కాలేదు. రాష్ట్రవ్యాప్తంగా 88 వేల మందికి పైగా మధ్యాహ్న భోజన కార్మికులు ఉన్నారు. కరోనా కాలంలో పాఠశాలలు మూసి ఉన్న సమయంలో విద్యార్థుల ఇళ్లకు వెళ్లి బియ్యం, గుడ్లు, చిక్కీ అందించిన ఈ కార్మికులకు కూడా సకాలం లో జీతాలు అందలేదు. ఇక టీడీపీ హయాంలో ప్రభుత్వ జూని యర్ కళాశాలల్లో విజయవంతంగా అమలైన మధ్యాహ్న భోజన పథకాన్ని వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నిలిపివేసింది. పాల ఉత్పత్తుల సమాఖ్యకు రూ.130 కోట్ల బిల్లులు, కోడిగుడ్ల సరఫరాదారులకు రూ.110 కోట్ల బిల్లులు పెండింగ్‌లో పెట్టారు.

### నాడు ప్రచారానికి వేల కోట్లు..
### పిల్లల కడుపు మాత్రం మాడ్చారు

ప్రభుత్వ కార్యాలయాలకు రంగులు వేయడం, బినామీ కాంట్రా క్టర్లకు ప్రజాధనం దోచిపెట్టడం, 'నాడు–నేడు' పేరుతో భారీగా ఖర్చు చేయడం వంటి కార్యక్రమాలకు వేల కోట్ల రూపాయలు ఖర్చు చేసిన గత ప్రభుత్వం.. హాస్టల్ విద్యార్థుల భోజనానికి మాత్రం సరిపడా నిధులు కేటాయించలేకపోయింది. పిల్లలను చదివించడం అంటే కేవలం పుస్తకాలు ఇవ్వడం కాదు. వారు ఆకలితో తరగతి గదిలో కూర్చోకుండా చూడాలి. ఆరోగ్యంగా ఉండేలా పోషకాహారం అందించాలి. పరిశుభ్రమైన వాతావరణం కల్పించాలి. తగిన వసతులు కల్పించాలి. అప్పుడే విద్యార్థి భవిష్య త్తుకు భరోసా ఇచ్చినట్లు అవుతుంది. వసతిగృహాల విద్యార్థుల విషయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు సారథ్యంలోని కూటమి ప్రభుత్వం ఎంతో శ్రద్ధ తీసుకుంటోంది. డైట్ ఛార్జీల పెంపు నుంచి పెండింగ్ బిల్లుల చెల్లింపుల వరకు, కొత్త హాస్టళ్ల నిర్మాణం నుంచి మరమ్మతుల వరకు, గుడ్లు–చికెన్ నుంచి పాలు–పండ్ల వరకు.. విద్యార్థి సంక్షేమాన్ని ఒక సమగ్ర బాధ్యతగా తీసుకుంది. విద్యార్థుల పొట్ట నిండితేనే వారి చదువు సాఫీగా సాగుతుంది. వారి ఆరోగ్యం బాగుంటేనే వారి భవిష్యత్తు బాగుంటుంది. ఆ చిన్నారుల భవిష్యత్తు ను దృష్టిలో పెట్టుకుని హాస్టళ్లను బలోపేతం చేయడం, డైట్ ఛార్జీల ను పెంచడం, మౌలికవసతులు కల్పించడం ద్వారా కూటమి ప్రభుత్వం హాస్టల్ బిడ్డలకు పెద్దదిక్కుగా నిలుస్తోంది.

# విద్యుత్ వినియోగం పొదుపుపై ప్రజల్లో అవగాహన పెంచాలి

**●కారుణ్య నియామకాల ద్వారా 43 మందికి ఉద్యోగాలు.. నియామక పత్రాలు అందజేత : ఎంపీ శ్రీభరత్**



విశాఖపట్నం (చైతన్యరథం): విద్యుత్‌ను పొదుపుగా, సమర్థవంతంగా వినియోగించేలా ప్రజల్లో మరింత అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని విశాఖపట్నం పార్లమెంట్ సభ్యులు మతుకుమిల్లి శ్రీభరత్ అన్నారు. విశాఖపట్నంలోని ఏపీఈపీడీసీఎల్ కార్పొరేట్ కార్యాలయంలో నిర్వహించిన కారుణ్య నియామక పత్రాల అందజేత కార్యక్రమంలో ఏపీ ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్‌తో కలిసి ఎంపీ శ్రీభరత్ నియామక పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా శ్రీభరత్ మాట్లాడుతూ... రాష్ట్రంలో పునరుత్పాదక విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యం గణనీయంగా పెరుగుతున్న నేపథ్యంలో విద్యుత్ వినియోగాన్ని కూడా సమర్థవంతంగా నిర్వహించాల్సిన అవసరం ఉందన్నారు. గత ఏడాది కాలంలో రాష్ట్రంలో సుమారు 4 గిగావాట్ల పునరుత్పాదక విద్యుత్ సామర్థ్యం అదనంగా అందుబాటులోకి వచ్చిన నేపథ్యంలో పగటిపూట విద్యుత్‌ను వినియోగించేలా ప్రజలను ప్రోత్సహించాలని సూచించారు. ముఖ్యంగా ఉదయం 8.30 గంటల నుంచి మధ్యాహ్నం 2-3 గంటల మధ్య వాషింగ్ మెషిన్లు, డిష్‌వాషర్లు, ఈవీ వాహనాల ఛార్జింగ్ వంటి అధిక విద్యుత్ వినియోగించే పరికరాలను ఉపయోగించడం ద్వారా గ్రిడ్‌పై రాత్రి వేళల్లో ఉండే భారాన్ని తగ్గించవచ్చని తెలిపారు. విద్యుత్ పొదుపు అనేది కేవలం ప్రభుత్వ బాధ్యత కాదని, ప్రతి వినియోగదారుడి బాధ్యతగా భావించాలని ఎంపీ శ్రీభరత్ కోరారు.

**సేవా స్ఫూర్తితో ప్రజలకు మెరుగైన విద్యుత్ సేవలు**

పార్లమెంట్‌లో ఇటీవల ఎనర్జీ కమిటీ సభ్యుడిగా బాధ్యతలు స్వీకరించడం ద్వారా దేశ విద్యుత్ రంగానికి సంబంధించిన విధానాలు, సవాళ్లపై మరింతగా పనిచేసే అవకాశం లభించడం సంతోషంగా ఉందన్నారు. రాష్ట్ర అవసరాలు, విద్యుత్ రంగ అభివృద్ధికి సంబంధించిన అంశాలను పార్లమెంట్ వేదికగా ప్రస్తావించేందుకు కృషి చేస్తానని తెలిపారు. కారుణ్య నియామకాల ద్వారా ఉద్యోగాలు పొందుతున్న అభ్యర్థులు తమ విధులను అంకితభావంతో నిర్వహించాలని శ్రీభరత్ సూచించారు. విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన తమ కుటుంబ సభ్యుల సేవా స్ఫూర్తిని కొనసాగిస్తూ ప్రజలకు మెరుగైన విద్యుత్ సేవలు అందించడమే వారికి నిజమైన నివాళి అవుతుందని అన్నారు. ఏపీఈపీడీసీఎల్ పరిధిలో గత మూడేళ్లలో 2024లో 37, 2025లో 77, 2026లో ఇప్పటివరకు 43 కారుణ్య నియామకాలు చేపట్టినట్లు ఏపి ఈపిడిసి ఎల్ సి.ఎం.డి పృథ్వీ తేజ తెలిపారు. గ్రామ, వార్డు సచివాలయాల్లో ఎనర్జీ అసిస్టెంట్లుగా చేరి ఐదేళ్ల సర్వీసు పూర్తి చేసుకున్న 2,650 మందిలో 2,234 మందిని జూనియర్ లైన్‌మెన్‌లుగా క్రమబద్ధీకరించినట్లు అధికారులు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఏపీ ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, విశాఖపట్నం పార్లమెంట్ సభ్యులు మతుకుమిల్లి శ్రీభరత్, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాస్, విశాఖ తూర్పు ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు, ఏపీఈపీడీసీఎల్ ఉన్నతాధికారులు, నూతనంగా నియమితులైన ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# వైభవంగా విజయవాడ ఉత్సవ్--2... పనులకు శంకుస్థాపన

**●దుర్గమ్మ, కృష్ణమ్మ చెంత ఆధ్యాత్మికత, సంస్కృతి, కళల మహా సంగమం :యువనాయకులు బొండా సిద్ధార్థ**

విజయవాడ (చైతన్యరథం): విజయవాడ నగర దసరా శోభను మరింత ఇనుమడింపజేస్తూ నిర్వహించనున్న విజయవాడ ఉత్సవ్--2 ఏర్పాట్లకు శ్రీకారం చుట్టారు. విజయవాడ సింగ్‌నగర్‌లోని మాకినేని బసవపున్నయ్య స్టేడియంలో ఉత్సవాలకు సంబంధించిన పనులకు యువనాయకులు బొండా సిద్ధార్థ, గొట్టిముక్కల రఘు, ఆంధ్రప్రదేశ్ కల్చరల్ కార్పొరేషన్ చైర్మన్ తేజస్విని, నాగవంశం కార్పొరేషన్ చైర్మన్ ఎరబోతు రమణ ప్రత్యేక పూజలు నిర్వహించి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా బొండా సిద్ధార్థ మాట్లాడుతూ... గత ఏడాది విజయవాడ ఉత్సవ్‌కు ప్రజల నుంచి లభించిన విశేష స్పందన, ఆదరణను దృష్టిలో పెట్టుకుని ఈసారి విజయవాడ ఉత్సవ్--2ను మరింత ఘనంగా, వైభవంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. దుర్గమ్మ, కృష్ణమ్మ చెంత ఆధ్యాత్మికత, ఆహ్లాదం, కళలు, సంస్కృతుల సమ్మేళనంగా విజయవాడ ఉత్సవ్--2ను నిర్వహించి నగర ప్రజలకు సరికొత్త అనుభూతిని అందించనున్నామని తెలిపారు.



పున్నమిఘాట్, మాకినేని బసవపున్నయ్య స్టేడియం తదితర ప్రాంతాల్లో నిర్వహించే కార్యక్రమాలు ప్రజలకు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తాయని పేర్కొన్నారు. విజయవాడ ఉత్సవ్ ద్వారా విజయవాడ నగర ఆధ్యాత్మిక, సాంస్కృతిక వైభవాన్ని రాష్ట్రంతో పాటు దేశవ్యాప్తంగా చాటిచెప్పే అవకాశం లభిస్తుందని తెలిపారు. దేశవ్యాప్తంగా గుర్తింపు పొందిన ప్రముఖ కళాకారులు, గాయకులు, సాంస్కృతిక బృందాలు ఈ ఉత్సవాల్లో పాల్గొననున్నారని చెప్పారు. స్థానిక కళాకారులకు కూడా ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తూ వారికి తమ ప్రతిభను చాటుకునే గొప్ప వేదికను కల్పిస్తున్నామని తెలిపారు.

# క్వాంటం టెక్నాలజీపై విద్యార్థులు అవగాహన పెంచుకోవాలి : మన్నవ




నూజివీడు (చైతన్యరథం): రాజీవ్ గాంధీ యూనివర్సిటీ ఆఫ్ నాలెడ్జ్ టెక్నాలజీస్ నూజివీడు క్యాంపస్‌లో IBM Quantum భాగస్వామ్యంతో అక్టోబర్ 5 నుంచి 9 వరకు నిర్వహిస్తున్న IBM-- Plus Qiskit Fall Festµ2026 కార్యక్రమాన్ని ఏపీ టెక్నాలజీ సర్వీసెస్ ఛైర్మన్ మన్నవ మోహనకృష్ణ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా మన్నవ మోహనకృష్ణ మాట్లాడుతూ.. ఈ కార్యక్రమానికి 29,000 రిజిస్ట్రేషన్లతో రికార్డు స్థాయిలో కనివిని ఎరుగని రీతిలో భారీ స్పందన లభించిందన్నారు. భారతదేశంతో పాటు ప్రపంచవ్యాప్తంగా 29,000 మంది క్వాంటం టెక్నాలజీపై ఆసక్తి ఉన్న విద్యార్థులు, పరిశోధకులు, టెక్నాలజీ నిపుణులు వర్చువల్‌గా కార్యక్రమానికి హాజరయ్యారు. క్వాంటం కంప్యూటింగ్‌పై పెరుగుతున్న ఆసక్తికి ఇది నిదర్శనం అని మన్నవ మోహనకృష్ణ అన్నారు. నేషనల్ క్వాంటం మిషన్, అమరావతి క్వాంటం వ్యాలీ మిషన్ లక్ష్యాలకు అనుగుణంగా విద్యార్థులకు క్వాంటం కంప్యూటింగ్‌పై ప్రాక్టికల్ నైపుణ్యాలను అందించేందుకు ఈ కార్యక్రమం దోహదపడుతుందని తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు దూరదృష్టి, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ టెక్నాలజీ విజన్‌తో ఆంధ్రప్రదేశ్‌ను భవిష్యత్ సాంకేతికతలకు వేదికగా తీర్చిదిద్దుతున్నామని పేర్కొన్నారు. అమరావతి క్వాంటం వ్యాలీ ద్వారా ఆంధ్రప్రదేశ్‌ను ప్రపంచస్థాయి క్వాంటం టెక్నాలజీ కేంద్రంగా అభివృద్ధి చేయడమే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. ఇందులో భాగంగా గ్లోబల్ క్వాంటం హ్యాకథాన్, స్టార్టప్ సమ్మిట్, క్వాంటం ఎక్స్‌పోతో పాటు IBM Qiskit™ హైబ్రిడ్ హ్యాండ్స్-ఆన్ ట్రైనింగ్ వంటి కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు మన్నవ మోహనకృష్ణ వెల్లడించారు. క్వాంటం కంప్యూటింగ్ రంగంలో విద్యార్థులకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో పాటు పరిశ్రమ అవసరాలకు అనుగుణమైన ప్రాక్టికల్ అనుభవాన్ని అందించడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని మన్నవ మోహన కృష్ణ తెలిపారు.

# కార్యకర్తల కుటుంబాలకు అండగా ఉంటాం

**● నివాళులర్పించిన ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి**



పార్వతీపురం (చైతన్యరథం): మన్యం జిల్లా గుమ్మలక్ష్మీపురం మండలం ఎల్విన్‌పేటలోని ప్రతిభ భారతి కాలనీకి చెందిన సీనియర్ టీడీపీ కార్యకర్త బిడ్డిక సురేష్ అనారోగ్యంతో మృతి చెందారు. చెముడుగూడ గ్రామానికి చెందిన ఫీల్డ్ అసిస్టెంట్ గౌడు రమేష్ అనారోగ్యంతో మృతి చెందారు. వారి మృతి విషయం తెలుసుకున్న ప్రభుత్వ విప్, కురుపాం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి సోమవారం నాడు వారి స్వగృహాలకు వెళ్లి మృతుల కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులను ఓదార్చి, మృతుల ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. కుటుంబసభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. పరామర్శలో ఎమ్మెల్యే వెంట నాయకులు పాడి సుదర్శనరావు, పోలూరు శ్రీనివాసరావు, కోలా రంజిత్, రామారావు, తదితరులు ఉన్నారు.

# జల జీవన్ మిషన్ - అమరజీవి జలధారలో రూ.150 కోట్ల నిధులు మంజూరు చేసిన కూటమి ప్రభుత్వం

**● పాతపట్నంలో పనులు చేపట్టిన ఎమ్మెల్యే మామిడి గోవిందరావు**



పాతపట్నం (చైతన్యరథం): ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కూటమి ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న జల జీవన్ మిషన్ – అమరజీవి జలధార కార్యక్రమంలో భాగంగా ఇంటింటికీ తాగునీరు అందించేందుకు రాష్ట్రవ్యాప్తంగా చేపడుతున్న పనులకు నేడు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ చేతుల మీదుగా శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమంలో భాగంగా పాతపట్నం నియోజకవర్గానికి రూ.150 కోట్ల నిధులు మంజూరు కాగా, పాతపట్నం నియోజకవర్గ కేంద్రంలోని దువ్వారివీధిలో ఈ పనులను స్థానిక శాసనసభ్యులు మామిడి గోవిందరావు ప్రారంభించారు. ప్రతి కుటుంబానికి పరిశుభ్రమైన, సురక్షితమైన తాగునీరు అందుబాటులోకి తీసుకురావడమే లక్ష్యంగా ఈ పనులు చేపడుతున్నామని ఎమ్మెల్యే తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో తాగునీటి సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపే దిశగా జలజీవన్ మిషన్ కార్యక్రమం ద్వారా మౌలిక వసతులను అభివృద్ధి చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఎన్డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలు, సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# పార్టీలోకి పలువురు చేరిక... ఆహ్వానించిన దొన్నుదొర



అరకువేలి (చైతన్యరథం): దుంబ్రిగూడ మండలం గసభ పంచాయతీ పరిధిలోని ముస్సిగూడ, బొడ్డమామిడి, నిట్టమామిడి, నందివలస, కుమిడికుంటి గ్రామాల నుంచి వైఎస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీకి చెందిన పలు కుటుంబాలు సోమవారం తెలుగుదేశం పార్టీలో చేరాయి. వీరందరికీ అరకు వేలిలోని తన క్యాంపు కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ అరకు నియోజకవర్గ ఇన్చార్జి, ఏపిఎస్‌ఆర్టిసి విజయనగరం ప్రాంతీయ జోన్ చైర్మన్ డా సియ్యారి దొన్ను దొర కండువాలు వేసి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన ప్రతి ఒక్కరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. చంద్రబాబునాయుడు పాలన దక్షత, ఆలోచన విధానాలు నచ్చి తెలుగుదేశం పార్టీలో చేరిన ప్రతి ఒక్కరికీ మంచి భవిష్యత్తు ఉంటుందని తెలిపారు. గిరిజన ప్రాంతంలో కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, అందిస్తున్న సంక్షేమ కార్యక్రమాలను దృష్టిలో ఉంచుకొని పార్టీలో చేరిన ప్రతి ఒక్కరికీ పేరుపేరునా శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా దొన్ను దొర మాట్లాడుతూ... గిరిజన ప్రాంత ప్రజల కోసం కూటమి ప్రభుత్వం అనేక సంస్కరణలు తీసుకొస్తుందన్నారు. మన పిల్లల చదువుకునే హాస్టల్స్లో మెస్ ఛార్జ్ పెంచారని, ఈరోజు రహదారి లేని వాళ్లకు కూడా నూతనంగా రోడ్లు వేస్తున్నారని చెప్పారు. ఇవి మాత్రమే కాకుండా ఇదివరకు వైఎస్‌ఆర్ కాంగ్రెస్ ప్రభుత్వంలో మహిళలకు ట్రైకార్ రుణాలు అందించని పరిస్థితి లేదని ట్రై కార్ ను పూర్తిగా నిర్వీర్యం చేశారని తెలిపారు. కానీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఈరోజు డ్వాక్రా మహిళలందరికి ట్రైకార్ ద్వారా రుణాలు ఇస్తున్న పరిస్థితిని ప్రతి ఒక్కరు గమనించాలన్నారు. మహిళలకు అందిస్తున్న రుణాల ద్వారా వారి బిడ్డలను ఉన్నత చదువులు చదివించుకుని ఆర్థికంగా పురోభివృద్ధి సాధించేందుకు కూడా అవకాశం ఏర్పడిందన్నారు. అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందిస్తూనే మరోపక్క వ్యవసాయపరంగా రైతులకు ప్రతి సంవత్సరం రూ.20,000 అందిస్తుందన్నారు. దీంతో పాటు వ్యవసాయ పరికరాలను సబ్సిడీపై అందిస్తుంది అని తెలిపారు.

# జగ్గంపేటలో 63 లక్షలతో ఓవర్ హెడ్ ట్యాంక్‌కు ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ శంకుస్థాపన!

**●పల్లె పండుగ 3.0లో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా త్రాగునీటి సంబరాలు**



జగ్గంపేట (చైతన్యరథం): రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న పల్లె పండుగ 3.0 కార్యక్రమంలో భాగంగా జగ్గంపేటలో మరో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. స్థానిక గుర్రంపాలెం రోడ్డులోని బాలాజీ నగర్ ఎదురుగా గ్రామీణ నీటి సరఫరా, పారిశుద్ధ్య శాఖ ఆధ్వర్యంలో నిర్మించనున్న ఓవర్ హెడ్ వాటర్ ట్యాంక్ శంకుస్థాపన మహోత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి జగ్గంపేట శాసనసభ్యులు, తిరుమల తిరుపతి దేవస్థానం బోర్డు సభ్యులు, తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు జ్యోతుల నెహ్రూముఖ్య అతిథిగా హాజరై కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ... రాష్ట్రంలో కడప జిల్లాలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆధ్వర్యంలో అందరికీ మంచినీరు అందించే బృహత్తర కార్యక్రమం ప్రారంభమైందని, అందులో భాగంగానే ప్రతి నియోజకవర్గంలో ఈ శంకుస్థాపనలు జరుగుతున్నాయని అన్నారు. జగ్గంపేట పట్టణంలోని కొన్ని ప్రాంతాల దీర్ఘకాలిక తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారంగా 63 లక్షల రూపాయల వ్యయంతో ఈ ఓవర్ హెడ్ ట్యాంక్ నిర్మిస్తున్నామని, ఈ ట్యాంక్ ద్వారా జగ్గంపేట ప్రాంతంలో నిరంతర మంచినీటి సరఫరా అందిస్తామని హామీ ఇచ్చారు. నిన్న సాయంత్రమే నియోజకవర్గాల్లో ఈ కార్యక్రమం నిర్వహించాలని ప్రభుత్వం నుంచి ఆదేశాలు రావడంతో, సమయం తక్కువ ఉన్నప్పటికీ ప్రజలకు ఇబ్బంది కలగకూడదనే ఉద్దేశంతో వెంటనే ఈ కార్యక్రమాన్ని నిర్వహించామని తెలిపారు.

**అధికారుల తీరుపై ఎమ్మెల్యే అసహనం!**

కార్యక్రమ నిర్వహణలో గ్రామీణ నీటి సరఫరా శాఖ అధికారులు బాధ్యతారహితంగా వ్యవహరించారని ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. కాంట్రాక్టర్ ఆసుపత్రికి వెళ్లి అందుబాటులో లేకపోవడం, ఒక శాసనసభ్యుడు వచ్చే శంకుస్థాపన కార్యక్రమానికి కనీసం పూజలు నిర్వహించే పురోహితుడిని, శాస్త్రోక్తంగా పనులు చేసే మేస్త్రీని కూడా ఏర్పాటు చేయకపోవడంపై జెఈని హెచ్చరించారు. భవిష్యత్తులో ఇటువంటి నిర్లక్ష్యం పునరావృతం కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం, జనసేన, బిజెపి, నాయకులు, అధికారులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# వైసీపీ నుంచి టీడీపీలోకి భారీ చేరికలు

**● ఆహ్వానించిన కొవ్వూరు ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు**



కొవ్వూరు (చైతన్యరథం): పట్టణంలో తెలుగుదేశంపార్టీలోకి భారీగా చేరికలు జరిగాయి. కొవ్వూరులోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో కొవ్వూరు పట్టణానికి చెందిన వివిధ వార్డులకు చెందిన వైసీపీ నాయకులు, కార్యకర్తలు 167 మంది తెలుగుదేశం పార్టీలో చేరారు. జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బొడ్డు వెంకట రమణ చౌదరి, కొవ్వూరు నియోజకవర్గ శాసనసభ్యులు ముప్పిడి వెంకటేశ్వరరావు సమక్షంలో ఈ చేరికలు జరిగాయి. ఈ కార్యక్రమంలో టూమెన్ కమిటీ సభ్యులు జొన్నలగడ్డ సుబ్బరాయ చౌదరి, కంఠమణి రామకృష్ణ, మద్దిపట్ల శివరామ కృష్ణ, పార్లమెంటు కమిటీ సభ్యులు ఆళ్ళ హరిబాబు, కాశీ నవీన్, దాయన రామకృష్ణ, మరపట్ల కళాధర్ చక్రవర్తి, AMC నాదేళ్ల శ్రీరామ్, వేమగిరి వెంకట్రావ్, అర్జిల్లీ రామకృష, సూరపని చిన్ని, సూరదేవర రంజిత్, భావన రత్నకుమారి, పట్టణ టీడీపీ నాయకులు, వార్డు నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారికి టీడీపీ కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా నూతనంగా పార్టీలో చేరిన వారు తెలుగుదేశం పార్టీ సిద్ధాంతాలు, ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై టీడీపీలో చేరుతున్నట్లు తెలిపారు. కొవ్వూరు పట్టణంలో టీడీపీ పట్ల ప్రజల్లో ఉన్న ఆదరణకు ఈ భారీ చేరికలు నిదర్శనంగా నిలిచాయి. నూతనంగా పార్టీలో చేరిన వారందరికీ నాయకులు శుభాకాంక్షలు తెలియజేస్తూ, పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ సమన్వయంతో పనిచేయాలని సూచించారు.

# స్టార్టప్ ఆలోచనలతో వచ్చి పారిశ్రామికవేత్తలుగా ఎదగాలి

**●కాకినాడ జిల్లా యువత భవిష్యత్తు కోసం "స్కిల్, స్టార్టప్, భారత్ హబ్" : రాజ్యసభ సభ్యుడు సానా సతీష్‌బాబు**

**●రూ.5.30 కోట్ల ఎంపీ ల్యాడ్స్ నిధులతో "స్కిల్స్, స్టార్టప్స్, భారత్ హబ్ - స్కిల్ సెంటర్"కు శంకుస్థాపన**




కాకినాడ (చైతన్యరథం): కాకినాడ జిల్లా యువతకు స్థానికంగానే నైపుణ్య శిక్షణ అందించి, ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలనే ఉన్నత లక్ష్యంతో "స్కిల్, స్టార్టప్, భారత్ హబ్"ను ఏర్పాటు చేస్తున్నట్లు రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబు పేర్కొన్నారు. సోమవారం ప్రభుత్వ ఐటీఐ కళాశాల ప్రాంగణంలో రూ.5.30 కోట్ల రాజ్యసభ ఎంపీ ల్యాడ్స్ నిధులతో చేపట్టిన తొలి దశ స్కిల్ సెంటర్ అభివృద్ధికి జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్, శాసనమండలి సభ్యులు పేరాబత్తుల రాజ శేఖరం, కర్రి పద్మశ్రీ, కాకినాడ అర్బన్, రూరల్, పెద్దా పురం,ప్రత్తిపాడు శాసన సభ్యులు వనమాడి వెంకటేశ్వర రావు, పంతం నానాజీ, నిమ్మకాయల చిన్న రాజప్ప, వరుపుల సత్యప్రభ, డి సి సి బి చైర్మన్ తుమ్మల రామస్వామిలతో కలసి రాజ్యసభ ఎంపీ సానా సతీష్ బాబు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రాజ్యసభ ఎంపీ సానా సతీష్ బాబు మాట్లాడుతూ... మూడేళ్ల క్రితం 'కాకినాడ జిల్లా కోసం' అనే ప్రత్యేక కార్యక్రమం ద్వారా ఇంటింటికీ, ప్రతి విద్యార్థికి క్వశ్చనేర్ ఇచ్చి సర్వే నిర్వహించామని వివరించారు. ఆ సర్వేలో 80 శాతం మంది ప్రధానంగా ఉద్యోగాలు, ఉపాధి సమస్యలపైనే దృష్టి సారించాలని కోరడంతో, దానిపైనే ప్రత్యేక దృష్టి పెట్టాలని నిర్ణయించుకున్నట్లు తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆశీస్సులతో రాజ్యసభ సభ్యుడిగా ఎన్నికైన తర్వాత, ఈ ఆలోచనకు శ్రీకారం చుట్టినట్లు, గత రెండేళ్లుగా స్థానిక శాసనసభ్యులు ఎవరూ తమకు రోడ్లు, డ్రెయిన్లు లేదా నిధులు కావాలని అడగకుండా, కాకినాడ యువతకు ఉద్యోగాలు ఇచ్చేలా ఈ మంచి కార్యక్రమాన్ని చేపట్టాలని తనను ప్రోత్సహించినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

**'వన్ హోమ్ - వన్ ఎంటర్‌ప్రెన్యూర్'**

స్థానిక యువతకు భవిష్యత్తు పునాదులు వేయడమే తమ ప్రధాన ఆలోచన అని స్పష్టం చేశారు. ఈ హబ్ ద్వారా కేవలం శిక్షణ (స్కిల్) మాత్రమే కాకుండా, ముఖ్యమంత్రి విజన్ 'వన్ హోమ్ – వన్ ఎంటర్‌ప్రెన్యూర్'(ప్రతి ఇంటికీ ఒక పారిశ్రామికవేత్త) అనుగుణంగా ప్రతీ ఇంటి నుండి ఒక ఎంటర్‌ప్రెన్యూర్ వచ్చేలా ఇన్క్యుబేషన్, స్కిల్ డెవలప్‌మెంట్ సేవలు అందిస్తామన్నారు. ఇది దేశంలోనే కాకుండా రాష్ట్రంలోనే ఒక వినూత్నమైన హైబ్రిడ్ మోడల్ సెంటర్ అని, రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ మోడల్‌ను కూడా ఇందులో సమ్మిళితం చేస్తున్నామని చెప్పారు. ఈ ప్రాజెక్టును రూ.15 నుండి 20 కోట్ల అంచనా వ్యయంతో నిర్మిస్తున్నామని, మొదటి దశలో స్కిల్ సెంటర్, రెండో దశలో తుని, కోనసీమ వంటి దూర ప్రాంతాల విద్యార్థులు ఇక్కడే ఉండి శిక్షణ పొందేందుకు వసతి (హాస్టల్) సౌకర్యాలు కల్పిస్తామన్నారు. ఇప్పటికే కాకినాడ చుట్టుపక్కల ఉన్న దివీస్ ఫార్మా, అరబిందో ఫార్మా, ఎఎం గ్రీన్, కోరమండల్ ఫెర్టిలైజర్స్ వంటి ప్రముఖ పరిశ్రమల ప్రతినిధులతో మాట్లాడామని, పరిశ్రమలకు అవసరమైన నైపుణ్యాలలోనే యువతకు శిక్షణనిచ్చి నేరుగా ఎంప్లాయిమెంట్ కల్పించేలా ఒప్పందాలు చేసుకుంటున్నామని తెలిపారు.

**ఏటా 20వేల మందికి ఉచిత నైపుణ్య శిక్షణ**

ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, సైబర్ సెక్యూరిటీ, వెబ్ డెవలప్‌మెంట్, డ్రోన్, అగ్రిటెక్, గ్రీన్ ఎనర్జీ, ఫుడ్ ప్రాసెసింగ్, ఆక్వా, ఆయిల్ అండ్ గ్యాస్ రంగాలలో ప్రత్యేక శిక్షణ ఇస్తామన్నారు. భవన నిర్మాణం పూర్తయ్యే వరకు వేచి చూడకుండా స్థానిక కళాశాలల సహాయంతో ఇప్పటికే శిక్షణ ప్రారంభించామని, ఐదు నెలల క్రితం బెంగళూరు నుండి వచ్చిన శిక్షకుల ద్వారా 35 మందికి జావాలీ శిక్షణ ఇప్పించి ఉద్యోగాలు కూడా కల్పించామని వెల్లడించారు. గవర్నమెంట్ ఐటిఐ ప్రాంగణంలో ప్రభుత్వం కేటాయించిన రెండు ఎకరాల స్థలంలో ఈ హబ్‌ను నిర్మిస్తున్నామని, అలాగే రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఆలోచనల మేరకు ఐటిఐల పునరుద్ధరణలో భాగంగా ఇక్కడ న్యాక్ సెంటర్‌ను కూడా ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. కాకినాడ జిల్లా నుండి ఏటా 20,000 మంది వివిధ కోర్సుల విద్యార్థులు బయటకు వస్తున్నారని, ప్రస్తుతానికి ఏటా 1,000 మందికి నైపుణ్య శిక్షణ, ఉపాధి కల్పించడంతో పాటు 100 మందిని ఎంటర్‌ప్రెన్యూర్లుగా తీర్చిదిద్దడమే తమ లక్ష్యమని తెలిపారు. ఈ సెంటర్‌లో డిజిటల్ లైబ్రరీ, మెంటార్స్ సేవలు, ప్రభుత్వ స్కీమ్‌లు పొందేలా ప్రత్యేక కౌంటర్‌ను ఏర్పాటు చేస్తున్నామని వివరించారు.

# బాలల ఆరోగ్యమే రాష్ట్ర భవిష్యత్తుకు పునాది : మంత్రి గుమ్మిడి

**●అంగన్‌వాడీ కేంద్రాల బలోపేతానికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత**



గన్నవరం (చైతన్యరథం): రాష్ట్రంలోని ప్రతి చిన్నారికి పౌష్టికాహారం అందించడం, గర్భిణీలు, బాలింతల ఆరోగ్య పరిరక్షణ, అంగన్‌వాడీ కేంద్రాలను మరింత బలోపేతం చేయడమే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గిరిజన సంక్షేమ, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి తెలిపారు. గన్నవరంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ప్రార్థనా మందిరంలో మహిళా అభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన 9వ రాష్ట్రీయ పోషణ మాస్--2026 రాష్ట్ర స్థాయి కార్యక్రమానికి మంత్రి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కార్యక్రమంలో మహిళా అభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ఏ. సూర్యకుమారి, శాఖ డైరెక్టర్ ఎం. వేణుగోపాల్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ విప్, గన్నవరం నియోజకవర్గ శాసనసభ్యుడు యార్లగడ్డ వెంకట్రావు, కృష్ణాజిల్లా జాయింట్ కలెక్టర్ ఎం. నవీన్ తదితర అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వివిధ స్టాళ్లను సందర్శించి తిలకించారు. కార్యక్రమంలో మంత్రి మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఒక్కో జిల్లాలో ఒక్కో రోజు నిర్వహిస్తున్న రాష్ట్రీయ పోషణ మాస్ కార్యక్రమాన్ని రాష్ట్ర స్థాయిలో గన్నవరంలో నిర్వహించడం సంతోషకరమన్నారు. రాష్ట్రంలో మొత్తం 55,776 అంగన్‌వాడీ కేంద్రాలు ఉన్నాయని, వాటి పరిధిలో గర్భిణీలు, బాలింతలు, చిన్నారులు కలిపి సుమారు 35 లక్షల మంది సేవలు పొందుతున్నారని తెలిపారు. ప్రతి లబ్ధిదారుడికి నాణ్యమైన పౌష్టికాహారం అందించడమే రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నేతృత్వంలోని ప్రభుత్వ లక్ష్యమన్నారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో ప్రీ-స్కూల్ పిల్లల కోసం రాష్ట్రంలో తొలిసారిగా 7 లక్షల ప్లేట్లు, 7 లక్షల గ్లాసులను ప్రభుత్వం రూ.7.63 కోట్ల వ్యయంతో అందించిందన్నారు. అంగన్‌వాడీ కార్యకర్తలు, సహాయకులకు 2,09,032 యూనిఫాం చీరలను రూ.6.77 కోట్లతో అందించినట్లు తెలిపారు. పరిపూర్ణ అంగన్‌వాడీ కార్యక్రమంలో భాగంగా 9,958 కేంద్రాల్లో రూ.99.58 కోట్లతో పోషణ్ వాటికలు, వర్షపు నీటి సంరక్షణ నిర్మాణాలు, ఎల్ఈడీ టీవీలు, ఆర్ఓలు, పెయింటింగ్‌లు, చిన్న మరమ్మతులు, ఆట పరికరాలు తదితర సదుపాయాలు కల్పించామని చెప్పారు.

# విజయవాడ ఉత్సవ్ 2.0కు జాతీయ అతిథులకు ఆత్మీయ ఆహ్వానం

విజయవాడ (చైతన్యరథం): అత్యంత వైభవంగా నిర్వహించనున్న దేవి శరన్నవరాత్రి దసరా ఉత్సవాలు, విజయవాడ ఉత్సవ్ 2.0కు దేశంలోని ప్రముఖ ప్రజాప్రతినిధులు, కేంద్ర మంత్రులు, వివిధ రాష్ట్రాల ముఖ్యమంత్రులను ఆహ్వానిస్తున్నారు. శ్రీ కనకదుర్గ అమ్మవారి దివ్య ఆశీస్సులు పొందడంతో పాటు విజయవాడ ఆధ్యాత్మిక, సాంస్కృతిక వైభవాన్ని వీక్షించాలని వారికి ఆత్మీయ ఆహ్వానం అందిస్తున్నారు. ఈ సందర్భంగా ఢిల్లీ ముఖ్యమంత్రి రేఖా గుప్తా, కేంద్ర మంత్రులు గజేంద్ర సింగ్ షెకావత్, జి. కిషన్ రెడ్డి, డా. పెమ్మసాని చంద్రశేఖర్కు మంత్రి సత్యకుమార్ యాదవ్, విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని), ఎంపీ హరీష్ బాలయోగి, విజయవాడ ఉత్సవ్ కమిటీ సభ్యులు నరసింహారావు తదితరులు ఆహ్వాన పత్రికలు అందించారు. అదేవిధంగా పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి సువేందు అధికారిని కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు స్వయంగా కలిసి విజయవాడలో నిర్వహించనున్న దసరా నవరాత్రి ఉత్సవాలు, విజయవాడ ఉత్సవ్ 2.0లో పాల్గొనాలని ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో విజయవాడ ఉత్సవ్ కమిటీ సభ్యులు ముత్తవరపు మురళి, మణికంఠ పాల్గొన్నారు.

# ప్రతి ఇంటికీ సురక్షిత త్రాగునీరు : ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్



పెదకూరపాడు (చైతన్యరథం): ప్రతి ఇంటికీ సురక్షిత త్రాగునీరు అందిచేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని, అందులో భాగంగా రూ.168.20 కోట్లతో జలజీవన్ మిషన్ 2.0 పనులకు శంకుస్థాపన చేయడం జరిగిందని నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ వ్యాఖ్యానించారు. నియోజకవర్గంలోని 71 గ్రామాల్లో సురక్షిత తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపే దిశగా కూటమి ప్రభుత్వం కీలక అడుగు వేసిందన్నారు. అమరావతి మండల కేంద్రంలో రూ.168.20 కోట్లతో చేపట్టనున్న జలజీవన్ మిషన్ 2.0 పనులకు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ శంకుస్థాపన చేశారు. తెలుగుదేశం పార్టీ కోసం పనిచేసి మృతి చెందిన ధరణికోటకు చెందిన మహ్మద్ హనీఫ్ కుటుంబానికి కేంద్ర పార్టీ కార్యాలయం మంజూరు చేసిన ఒక్కొక్కరికి ఐదు లక్షల రూపాయల చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... రాష్ట్రవ్యాప్తంగా ప్రజలకు సురక్షిత తాగునీరు అందించాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు జలజీవన్ మిషన్ 2.0కు పెద్దపీట వేశారని తెలిపారు. పెదకూరపాడు నియోజకవర్గంలోని 71 గ్రామాలకు తాగునీటి వసతి కల్పించేందుకు 168.20 కోట్ల రూపాయల నిధులు మంజూరు చేసిన కూటమి ప్రభుత్వానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# వేమూరులో రాజముద్రతో కూడి పట్టాదారు పాస్‌పుస్తకాలు పంపిణీ

**•1,906 మంది రైతులకు పట్టాదారు పాస్‌పుస్తకాలు అందజేసిన ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు**



వేమూరు (చైతన్యరథం): అమృతలూరు మండలం గోవాడ గ్రామంలో నిర్వహించిన కార్యక్రమంలో 1,906 మంది అర్హులైన రైతులకు రాజముద్రతో కూడిన పట్టాదారు పాస్‌పుస్తకాలను నియోజకవర్గ శాసనసభ్యులు నక్కా ఆనందబాబు పంపిణీ చేశారు. రీ-సర్వే ప్రక్రియ అనంతరం ప్రభుత్వం జారీ చేస్తున్న పట్టాదారు పాస్‌పుస్తకాల పంపిణీ కార్యక్రమంలో భాగంగా ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు మాట్లాడుతూ... రైతుల భూ హక్కులను పరిరక్షించడం, భూ సంబంధిత వ్యవహారాల్లో పారదర్శకతను పెంపొందించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమన్నారు. "మీ భూమి - మీ హక్కు" అనే నినాదంతో, ఎలాంటి వ్యక్తిగత ఫోటోలు లేకుండా ప్రభుత్వ రాజముద్రతో పట్టాదారు పాస్‌పుస్తకాలను అందించడం ద్వారా రైతుల భూ హక్కులకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. రాజముద్రతో కూడిన పట్టాదారు పాస్‌పుస్తకాలు రైతుల భూమిపై హక్కుకు అధికారిక గుర్తింపును అందించడంతో పాటు, భవిష్యత్తులో భూ సంబంధిత వ్యవహారాలు, బ్యాంకు రుణాలు, సబ్సిడీలు మరియు ఇతర ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలను పొందేందుకు ఉపయోగపడతాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు. రీ-సర్వే ద్వారా భూముల వివరాల్లో స్పష్టత రావడంతో భూ వివాదాలు తగ్గి, రైతులకు భూమిపై మరింత భరోసా ఏర్పడుతుందని, తద్వారా ప్రభుత్వంపై రైతుల విశ్వాసం మరింత పెరుగుతుందని అన్నారు.

**అమృతలూరు మండలంలో 4,284 పాస్‌పుస్తకాల పంపిణీ**

అమృతలూరు మండలంలో మొత్తం 13 రెవెన్యూ గ్రామాలు ఉండగా, ఇప్పటివరకు ఐదు గ్రామాల్లో మొత్తం 4,284 పట్టాదారు పాస్‌పుస్తకాలు పంపిణీ పూర్తయినట్లు అధికారులు తెలిపారు. బోడపాడు గ్రామంలో 360, ఎలవర్రు గ్రామంలో 648, కోరుతాడిపర్రు గ్రామంలో 578, పెదపూడి గ్రామంలో 862, అమృతలూరు గ్రామంలో 1,836 పాస్‌పుస్తకాలు పంపిణీ చేసినట్లు వివరించారు. గోవాడ గ్రామంలో ఈ రోజు మరో 1,906 పట్టాదారు పాస్‌పుస్తకాలు అర్హులైన రైతులకు పంపిణీ చేస్తున్నట్లు అధికారులు తెలిపారు. అలాగే ప్యాపర్రు గ్రామంలో రీ-సర్వే ప్రక్రియ పూర్తయిందని, నవంబర్ నెలలో సుమారు 420 మంది రైతులకు పట్టాదారు పాస్‌పుస్తకాలు పంపిణీ చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు.

# బాపట్లలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు ఎమ్మెల్యే వేగేశన శ్రీకారం



బాపట్ల (చైతన్యరథం): నియోజకవర్గం పిట్టలవానిపాలెం మండలం ఖాజీపాలెం గ్రామంలో 'పల్లె పండుగ 3.0'లో భాగంగా నూతనంగా మంజూరైన సీసీ రోడ్ల నిర్మాణ పనులకు బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో బాపట్ల మార్కెట్ యార్డ్ ఛైర్మన్ కావూరి శ్రీనివాసరెడ్డి, తెలుగుదేశం జనసేన బీజేపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. కర్లపాలెం మండలం దమ్మనవారిపాలెం నందు 'పల్లె పండుగ 3.0'లో భాగంగా నూతనంగా మంజూరైన సీసీ రోడ్ల నిర్మాణ పనులకు బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు శంకుస్థాపన చేశారు. బాపట్ల మండలం వెదుళ్లపల్లి గ్రామం రామనాయుడు కల్యాణ మండపంలో తెలుగుదేశం పార్టీ నూతన గ్రామ అధ్యక్షుల ప్రమాణ స్వీకార కార్యక్రమంలో బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మరాజు పాల్గొని వెదుళ్లపల్లి గ్రామ పార్టీ నూతన అధ్యక్షుడిగా బందారు వెంకటేశ్వర్లుతో ఆయన ప్రమాణ స్వీకారం చేయించారు.

# గ్రామీణ ప్రాంతాల్లో ప్రతి ఇంటికీ స్వచ్ఛమైన త్రాగునీరు

**•రూ.30,156 కోట్లతో జల్ జీవన్ మిషన్ 2.0... అమరజీవి జలధారకు శ్రీకారం**

**• ప్రొద్దుటూరులో ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న చీఫ్ విప్ జీవీ**



ప్రొద్దుటూరు (చైతన్యరథం): కడప జిల్లా ప్రొద్దుటూరు నియోజకవర్గం కొత్తపల్లి గ్రామంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ చేతుల మీదుగా ప్రారంభమైన జల్ జీవన్ మిషన్ 2.0, అమరజీవి జలధార కార్యక్రమంలో ఏపీ ప్రభుత్వ చీఫ్ విప్, ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రులు, ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు. రాష్ట్రంలో ప్రతి గ్రామీణ కుటుంబానికి స్వచ్ఛమైన, సురక్షితమైన తాగునీటిని అందించాలనే లక్ష్యంతో రూ.30,156 కోట్ల వ్యయంతో జల్ జీవన్ మిషన్ 2.0 - అమరజీవి జలధార కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు జీవీ తెలిపారు. ఈ మహత్తర కార్యక్రమం ద్వారా రాష్ట్రవ్యాప్తంగా 27.36 లక్షల కుటుంబాలకు కొత్త కుళాయి కనెక్షన్లు అందించడంతో పాటు సుమారు 3.27 కోట్ల మంది ప్రజలకు సురక్షితమైన,నాణ్యమైన తాగునీటి సౌకర్యం అందుబాటులోకి రానుందని జీవీ పేర్కొన్నారు. రాష్ట్రంలోని ప్రతి కుటుంబానికి మౌలిక సదుపాయాలను అందుబాటులోకి తీసుకురావడమే ప్రభుత్వ లక్ష్యమని అందులో భాగంగానే భారీ స్థాయిలో తాగునీటి మౌలిక వసతుల అభివృద్ధికి చర్యలు చేపడుతున్నామని జీవీ పేర్కొన్నారు.

# బీసీ సాధికారతకు సిబియన్ రక్ష!

**•టీడీపీ బీసీ విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ఎం.ఉమేష్‌రావు**



అమరావతి (చైతన్యరథం): నందమూరి తారక రామారావు సంకల్పంతో ఆవిర్భవించిన తెలుగుదేశం పార్టీకి వెన్నెముకగా నిలిచిన వెనుకబడిన కులాల సాధికారతకు సిబియన్ రక్షగా నిలిచారని తెలుగుదేశం పార్టీ బీసీ విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డా.యం.ఉమేష్ రావు కొనియాడారు. కులవృత్తులపై ఆధారపడి జీవిస్తున్న వెనుకబడిన వర్గాల వారిని రాజకీయంగా, ఆర్థికంగా మరియు సామాజికంగా అభివృద్ధిలోకి తీసుకురావాలనే ఉద్దేశంతో పలు సంక్షేమ పథకాలు అమలు చేసిన ఏకైక రాజకీయ పార్టీ, తెలుగుదేశం పార్టీ అని కొనియాడారు. అలాగే, బీసీల రాజకీయ సాధికారతకు బాటలు వేస్తూ, తెలుగుదేశం పార్టీ స్థాపించిన నాటి నుండి చట్టసభలలో ప్రాతినిధ్యం వహించే అవకాశాన్ని అనేక మంది బీసీలకు కల్పించడం జరిగింది. దీనికి కొనసాగింపుగా తెలుగుదేశం పార్టీని స్థాపించిన స్వర్గీయ యన్టీఆర్ దగ్గర నుండి, నేటి చంద్రబాబు నాయుడు వరకు బీసీల నాయకత్వాలను ప్రోత్సహిస్తూనే ఉన్నారని, అందులో భాగంగానే సియం చంద్రబాబునాయుడు 1995వ సంవత్సరంలో బీసీలకు స్థానిక సంస్థలలో 34% రిజర్వేషన్ తీసుకొచ్చారని తెలిపారు. దీని ద్వారా బీసీ నాయకత్వం స్థానిక సంస్థలలో విస్తరించి, సమర్థవంతమైన పాలన అందుబాటులోకి వచ్చిందని కొనియాడారు.

**బీసీలను దొంగ దెబ్బ తీస్తున్న జగన్ రెడ్డి**

బీసీల పైన నరనరాన ద్వేషం పెంచుకున్న జగన్ రెడ్డి నయవంచనకు మారి, ఎన్డీయే కూటమి ప్రభుత్వం బీసీలకు స్థానిక సంస్థలలో కల్పించిన 34% రిజర్వేషన్లను అమలు కాకుండా తన వర్గీయుల చేత కోర్టులలో కేసులు వేయించి దొంగ దెబ్బ తీస్తున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. వెనుకబడిన వర్గాల వారు తన కాళ్ళ కింద చెప్పుల్లా ఉండాలనుకునే రాక్షస మనస్తత్వం జగన్ రెడ్డి సొంతం అని, తన సామాజిక వర్గం మాత్రమే రాజకీయ అధికారాన్ని అనుభవించాలని భావించే అగ్రవర్ణ పక్షపాతం జగన్ సొంతం అన్నారు. తన పాలనాకాలంలో విశ్వవిద్యాలయాల్లో, కార్పొరేషన్లలో, స్థానిక సంస్థలలో బీసీల ప్రాతినిధ్యం తగ్గించి, ఆయా స్థానాలలో తన సామాజిక వర్గానికి చెందిన వారిని కూర్చోబెట్టిన ఘనత జగన్ రెడ్డిదే అని ఆరోపించారు.

# ప్రజలను రెచ్చగొడితే సహించేది లేదు

**•రూ.2 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్**



గుంటూరు (చైతన్యరథం): పదేళ్లుగా కనీసం రోడ్ల గురించి పట్టించుకున్న దిక్కు లేదు. ఎక్కడ రోడ్లను అక్కడ వదిలేశారు. తట్ట మట్టి కూడా వేసింది లేదు. తాము అధికారంలోకి వచ్చిన రెండేళ్లలోనే నియోజకవర్గ వ్యాప్తంగా రోడ్లు, డ్రెయిన్లు, ఇతర అభివృద్ధి పనులు పూర్తి చేశాం. అభివృద్ధిపై ప్రజలను రెచ్చగొట్టేలా మాట్లాడుతున్నారు. ప్రజల అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకుని ఇష్టం వచ్చినట్లు వ్యవహరిస్తే చూస్తూ ఊరుకునేది లేదు అని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే, అసెంబ్లీ మైనారిటీస్ కమిటీ ఛైర్మన్ నసీర్ అన్నారు. సోమవారం స్థానిక కబడ్డీగూడెం, సంగడిగుంట, నిమ్మయ్యగారి బజారు, హిద్యా నగర్, ఆలీనగర్ ప్రాంతాల్లో రూ.2 కోట్లతో డ్రెయిన్లు, రోడ్ల నిర్మాణానికి ఎమ్మెల్యే నసీర్ శంకుస్థాపన చేశారు. తొలుత ఆ ప్రాంతానికి వచ్చిన ఎమ్మెల్యేకు కూటమి నాయకులు, ప్రజలు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నసీర్ మాట్లాడుతూ గుంటూరు తూర్పు నియోజకవర్గాన్ని గత పదేళ్ల కాలంలో 20 ఏళ్ల వెనక్కి తీసుకెళ్లారని మండిపడ్డారు. అత్యవసరమైన ప్రాంతాల్లో సైతం రోడ్లను నిర్మించకుండా ప్రజల జీవితాలతో చెలగాటమాడారని విమర్శించారు. సంగడిగుంట ప్రాంతంలో ఏడు లైన్లకుగాను ఐదు లైన్లను సీసీ రోడ్లుగా నిర్మిస్తున్నామని తెలిపారు. దీంతోపాటు సంగడిగుంట మెయిన్ రోడ్డును నిర్మించి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చేశామని తెలిపారు. వైసీపీ హయాంలో అభివృద్ధి ఎంత మేర జరిగిందో ? సీఎం చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఎంత ప్రగతి సాధించామో ప్రజలు గమనిస్తున్నారని చెప్పారు. రెండున్నరేళ్ల కాలంలో శివారు కాలనీల్లో సైతం రోడ్లు, డ్రెయిన్లు, మంచినీటి పైపు లైన్లు ఏర్పాటు చేశామన్నారు. నిరుపేదలకు శాశ్వత నివేశన పట్టాలు అందిస్తున్నామని తెలిపారు. వరద ముంపు శాశ్వత నివారణకు మొండిగేటు వద్ద రూ.8 కోట్లతో వెంట్ పెంచుతున్నామని, నందివెలుగు బ్రిడ్జి నిర్మాణాన్ని మరో నాలుగు నెలల్లో పూర్తి చేసి ప్రజలకు అందించబోతున్నామని చెప్పారు. కేవలం రాజకీయాలు చేసి లబ్ధి పొందాలంటే ప్రజలకు సహించబోరని హెచ్చరించారు. నియోజకవర్గంలోని ప్రజలకు ఎప్పుడు ఎలాంటి సమస్యలు వచ్చినా తాను, కూటమి నాయకులు అందుబాటులో ఉంటున్నామని తెలిపారు. ప్రజలకు జవాబుదారీ కోసం రాష్ట్ర ప్రభుత్వం అంచెలంచెల వ్యవస్థ ద్వారా గ్రీవెన్స్ తీసుకుంటుందని చెప్పారు.

# కావలిలో డాక్టర్ ప్రభాకర్ నాయుడి విగ్రహం

**ఎమ్మెల్సీ బీద రవిచంద్ర వెల్లడి, పార్థివదేశానికి టీడీపీ ప్రముఖుల నివాళులు**



కావలి (చైతన్యరథం): కావలి మున్సిపాలిటీ మొట్టమొదటి చైర్మన్ డాక్టర్ ప్రభాకర్ నాయుడు భౌతికకాయానికి శాసనమండలి సభ్యులు, తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు బీద రవిచంద్ర యాదవ్ తెలుగుదేశం పార్టీ జెండా కప్పి ఘనంగా నివాళులర్పించారు. సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, కావ్య కృష్ణారెడ్డి, మాజీ మంత్రి రమేష్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కంభం విజయరామిరెడ్డి, నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి, తదితరులతో కలిసి కార్యక్రమానికి హాజరయ్యారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. కావలి ప్రాంతంలో పేద ప్రజల ఆపద్బాంధవుడు డాక్టర్ ప్రభాకర్ నాయుడు అర్ధరాత్రి అత్యవసరమై పేదలు తలుపుతట్టినా విసుగు, విరామం లేకుండా 55 ఏళ్ల పాటు నిరంతరం వైద్యసేవలు అందించిన మహనీయుడన్నారు. ఎన్టీఆర్ అభిమానిగా, కావలి మున్సిపల్ చైర్మన్‌గా, జిల్లా తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శిగా, జిల్లా ఉపాధ్యక్షులుగానే కాకుండా టీడీపీలో అనేక పదవులు చేపట్టి సేవలు అందించారన్నారు. మున్సిపల్ చైర్మన్‌గా కావలి పట్టణ ప్రజలకు సేవలు అందించడమే గాక, ప్రఖ్యాత ఏఐజీ హాస్పిటల్స్ చైర్మన్ డాక్టర్ నాగేశ్వరరెడ్డికి గురువుగా గుర్తింపు పొందారన్నారు. హైదరాబాద్, బెంగళూరు, చెన్నైతో పాటు ఏ ప్రాంతానికి వెళ్లినా వందలాది మంది ప్రముఖ డాక్టర్లు తాము ప్రభాకర్ నాయుడు దగ్గర జూనియర్లుగా పనిచేశామని, శిష్యులమని గర్వంగా చెప్పుకుంటారని గుర్తు చేశారు. 28 ఏళ్ల క్రితం గౌరవరం వద్ద తాను రోడ్డు ప్రమాదానికి గురయ్యానని, ఈ రోజు నాకు కంటి చూపు ఉందంటే ఆయన పుణ్యమే ప్రభాకర్ నాయుడు కంటివైద్య నిపుణుడు కాకపోయినా చాలా సూక్ష్మంగా చేసిన ప్రాథమిక చికిత్స కారణంగా నా కంటి చూపు నిలబడిందని చెప్పుకున్నారు. కావలి ప్రజలకు ప్రభాకర్ నాయుడు చిరస్థాయిగా గుర్తుండిపోయేలా అందరి సహకారంతో పట్టణంలో స్థలం ఏర్పాటు చేసి విగ్రహాన్ని ప్రతిష్టిస్తామని వెల్లడించారు.



# వెలుగొండ ప్రాజెక్ట్ పనులపై సమీక్ష

**అధికారులతో ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి**

గిద్దలూరు (చైతన్యరథం): వెలుగొండ ప్రాజెక్ట్‌కు సంబంధించిన వివిధ అభివృద్ధి పనులపై గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి ఇరిగేషన్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా వెలుగొండ ప్రాజెక్ట్ ముంపు ప్రాంతాల ప్రజల పునరావాసం, పునరావాస ప్రాంతాల్లో మౌలిక వసతుల కల్పన, వెలగలపాయ లిఫ్ట్ ఇరిగేషన్ పనులు, వెలుగొండ ప్రాజెక్ట్ ప్యాకేజీ కింద కొనసాగుతున్న పనుల పురోగతి, పనుల నాణ్యత తదితర అంశాలపై అధికారులతో చర్చించారు. కంబం సమీపంలోని వెలుగొండ గెస్ట్‌హౌస్ నిర్వహణపై కూడా ఎమ్మెల్యే అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. పనులు నిర్ణీత ప్రమాణాల ప్రకారం నాణ్యతతో, నిర్దేశిత కాలవ్యవధిలో పూర్తయ్యేలా అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. సమీక్షా సమావేశంలో ఈఈ శ్రీనివాసులు, డీఈలు, ఏఈలు తదితర ఇరిగేషన్ శాఖ అధికారులు పాల్గొన్నారు.

# పుల్లలచెరువులో సీసీ రోడ్లకు భూమిపూజ

పుల్లలచెరువు (చైతన్యరథం): పంచాయతీల్లో పల్లె పండుగలో భాగంగా రూ.20 లక్షల విలువైన సీసీ రోడ్ల పనుల్లో భూమి పూజలో పుల్లలచెరువు మండల టీడీపీ నాయకులు పాల్గొన్నారు. ఎర్రగొండపాలెం టీడీపీ ఇన్‌చార్జి గుడూరి ఎరిక్షన్ బాబు ఆదేశాల మేరకు నిర్వహించిన ఈ కార్యక్రమంలో పుల్లలచెరువు మండల పార్టీ అధ్యక్షుడు పోట్ల గోవిందు, రాష్ట్ర రైతు కార్యదర్శి, మండల సీనియర్ నాయకుడు కాకర్ల కోటయ్య గారు,క్లస్టర్ ఇంచార్జ్, మండల సీనియర్ నాయకులు రెంటపల్లి సుబ్బారెడ్డి, పుల్లలచెరువు సొసైటీ చైర్మన్‌వెంకట్రామిరెడ్డి గారు, మండల ప్రధాన కార్యదర్శి శనగ వెంకటేశ్వరరెడ్డి, మండల ఎస్టీ నాయకుడు దుప్లవత్ గోపాల్ నాయక్ , పీఆర్‌ఎసీ నాయకులు హనుమంత నాయక్, చిన్నమంత్రు నాయక్‌తో పాటు గ్రామ టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఉద్యాన పంటలకు భారీగా నిధులు

**ఆలూరు టీడీపీ ఇంచార్జి వైకుంఠం జ్యోతి వెల్లడి**



ఆలూరు (చైతన్యరథం): నియోజకవర్గం అరికెర తండాలో రైతులకు ఉద్యాన పంటలపై అవగాహన కల్పించే కార్యక్రమంలో భాగంగా ఆలూరు టీడీపీ ఇంచార్జి వైకుంఠం జ్యోతి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో రాష్ట్రంలో హార్టికల్చర్‌ను మరింత అభివృద్ధి చేసి రైతులకు కొత్త అవకాశాలు కల్పించే దిశగా ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు. ఉద్యాన రంగానికి భారీగా నిధులు తీసుకువచ్చి రైతులకు మరింత ప్రోత్సాహం అందిస్తున్నామని తెలిపారు. రైతులు ఎప్పటిలాగే ఒకే రకమైన పంటలపై ఆధారపడకుండా, మార్కెట్‌లో డిమాండ్ ఉన్న వివిధ రకాల పండ్ల తోటలు మరియు ప్రత్యామ్నాయ ఉద్యాన పంటలను సాగు చేయాలని వైకుంఠం జ్యోతి సూచించారు. భిన్నమైన పంటలను సాగు చేయడం ద్వారా రైతులకు అదనపు ఆదాయ అవకాశాలు లభిస్తాయని పేర్కొన్నారు. ఆలూరు నియోజకవర్గంలోని రైతులు ఆధునిక వ్యవసాయ పద్ధతులను అవలంబించి ఉద్యాన పంటల వైపు అడుగులు వేయాలని, ప్రభుత్వం అందిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకుని వ్యవసాయాన్ని మరింత లాభసాటిగా మార్చుకోవాలని ఆమె కోరారు.

# పింఛనుదారులు, ఉద్యోగులకు మెరుగైన సేవలు

**నూతన ఉప ఖజానా కార్యాలయాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి**



కోవూరు (చైతన్యరథం): నియోజకవర్గంలోని ప్రభుత్వ ఉద్యోగులు, పింఛనుదారులు, వివిధ ప్రభుత్వ శాఖలకు మెరుగైన సేవలు అందించేందుకు నూతన ఉప ఖజానా కార్యాలయాన్ని ఏర్పాటు చేయడం సంతోషంగా ఉందని కోవూరు శాసనసభ్యులు వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి తెలిపారు. సోమవారం కోవూరు మండల కేంద్రంలో రూ.కోటి వ్యయంతో నిర్మించిన నూతన ఉప ఖజానా కార్యాలయ భవనాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. అనంతరం కోవూరు తాలూకా నాన్-గెజిటెడ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం (ఎన్జీజీవోస్) కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో పాల్గొని ఉద్యోగులతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి మాట్లాడుతూ... గతంలో ఇదే ప్రాంగణంలో ఉన్న ఉప ఖజానా కార్యాలయం శిథిలావస్థకు చేరడంతో అక్కడ పనిచేసే సిబ్బందికి కనీస సౌకర్యాలు కూడా లేకుండా పోయాయని తెలిపారు. ప్రతిరోజూ ఎంతోమంది ఉద్యోగులు, పింఛనుదారులు, వివిధ ప్రభుత్వ కార్యాలయాలకు సంబంధించిన ఆర్థిక లావాదేవీలు నిర్వహించే కార్యాలయానికి తగిన వసతులు ఉండాల్సిన అవసరం ఉందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఈ సమస్యను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లగా, నూతన భవనానికి ప్రభుత్వం అనుమతి మంజూరు చేసిందని తెలిపారు. రూ.కోటితో నిర్మించిన ఈ నూతన కార్యాలయ భవనం ద్వారా కోవూరు, కొడవలూరు, విడవలూరు, అల్లూరు మండలాలకు చెందిన ప్రభుత్వ ఉద్యోగులు, పింఛనుదారులు, ప్రభుత్వ కార్యాలయాలకు మెరుగైన సేవలు అందుబాటులోకి వస్తాయని చెప్పారు.

ఈ ఉప ఖజానా కార్యాలయం పరిధిలో సుమారు 150 మంది డీడీఓలు ఉన్నారని ఎమ్మెల్యే తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగుల వేతన బిల్లులు, ప్రయాణ భత్యాలు, వైద్య ఖర్చుల చెల్లింపులు, సెలవులకు సంబంధించిన ఆర్థిక ప్రయోజనాలు, ఇతర ప్రభుత్వ బిల్లుల చెల్లింపుల్లో ఉప ఖజానా కార్యాలయం కీలక పాత్ర పోషిస్తుందని చెప్పారు. ఇలాంటి ముఖ్యమైన సేవలు అందించే ఉద్యోగులకు మెరుగైన కార్యాలయ వసతులు కల్పించడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. నూతన కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులందరికీ ఎమ్మెల్యే అభినందనలు తెలిపారు. ప్రజలకు ప్రభుత్వ సేవలు వేగంగా, పారదర్శకంగా అందేలా ప్రతి ఒక్కరూ బాధ్యతతో పనిచేయాలని కోరారు.

**ప్రజలకు, ప్రభుత్వానికి ఉద్యోగులే వారధులు**

ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు, కార్యక్రమాలు, సంక్షేమ ఫలాలు ప్రజలకు చేరడంలో ప్రభుత్వ ఉద్యోగుల పాత్ర ఎంతో కీలకమని ఎమ్మెల్యే గారు అన్నారు. నాయకులకు, ప్రజలకు మధ్య ఉద్యోగులు వారధులుగా ఉంటారని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు ప్రజలకు సేవ చేయాలనే లక్ష్యంతో నిరంతరం పనిచేస్తున్నారని, అదే స్ఫూర్తితో అధికారులు, ఉద్యోగులు కూడా తమ విధులను చిత్తశుద్ధితో నిర్వహించాలని కోరారు. ప్రజలు కార్యాలయాలకు వచ్చినప్పుడు వారికి సరైన సమాధానం ఇవ్వాలని సూచించారు. ప్రజలకు ప్రభుత్వం అందించాలనుకున్న సేవలు, సంక్షేమ కార్యక్రమాలు సక్రమంగా వారికి చేరాలంటే క్షేత్రస్థాయిలో ఉద్యోగుల పనితీరు ఎంతో ముఖ్యమని ఎమ్మెల్యే గారు తెలిపారు. కోవూరు నియోజకవర్గంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రభుత్వ సేవలు అందేలా ప్రతి ఒక్కరూ బాధ్యత తీసుకోవాలని కోరారు.

కోవూరు తాలూకా నాన్-గెజిటెడ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం (ఎన్జీజీవోస్) ప్రతినిధులు ఇటీవల తమ సమస్యలపై ఇచ్చిన వినతికి ప్రభుత్వం స్పందించిన విషయాన్ని ఎమ్మెల్యే గుర్తు చేశారు. ఉద్యోగుల సమస్యల పట్ల కూటమి ప్రభుత్వం సానుకూలంగా ఉందనడానికి, ఇప్పటికే రెండు విడతల కరువు భత్యాన్ని (డీఏ) విడుదల చేయడమే నిదర్శనమని పేర్కొన్నారు. ఉద్యోగుల సమస్యలు, వారి సంక్షేమం పట్ల కూటమి ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని చెప్పారు. ప్రభుత్వం నుంచి కొత్త పథకాలు, కార్యక్రమాలు వచ్చినప్పుడు గ్రామ, వార్డు సచివాలయాల ద్వారా ప్రజలకు అగాహన కల్పించడంలో ఉద్యోగులు కీలక పాత్ర పోషించాలని ఎమ్మెల్యే కోరారు.



మడకశిర నియోజకవర్గ శాసనసభ్యుడు శ్రీ సత్యసాయి జిల్లా అధ్యక్షుడు ఎమ్మెస్ రాజు ఆహ్వానం మేరకు సొంత గ్రామం శింగనమల నియోజకవర్గం అలంకరాయునిపేట గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు నిర్వహించిన భూమి పూజలో పాల్గొని 5లక్షల రూపాయలతో నిర్మించిన నూతన బస్సు షెల్టర్, 5 లక్షల రూపాయలతో నిర్మించిన మినరల్ వాటర్ ప్లాంట్ ను ప్రారంభించిన హిందూపురం ఎంపీ బీకే పార్థసారథి, మంత్రులు, ఉమ్మడి జిల్లా శాసనసభ్యులు నాయకులు ఈ కార్యక్రమానికి రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక మరియు శాసనసభా వ్యవహారాల శాఖ మంత్రి పయ్యావుల కేశవ్‌తో పాటు అనంతపురం, హిందూపురం ఎంపీలు అంబికా లక్ష్మీనారాయణ, బీకే పార్థసారథి , శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ, ఎమ్మెల్యేలు కాలవ శ్రీనివాసులు, పరిటాల సునీత, కందికుంట వెంకటప్రసాద్, అమిలినేని సురేంద్రబాబు, దగ్గుబాటి వెంకటేశ్వర ప్రసాద్, పల్లె సింధూర రెడ్డి, ఎమ్మెల్సీ రమాదేవి, టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు గుండుమల తిప్పేస్వామి, ధర్మవరం ఇన్చార్జ్ శ్రీ పరిటాల శ్రీరామ్, తాడిపత్రి మున్సిపల్ చైర్మన్ జేసీ ప్రభాకర్ రెడ్డి, బ్యాంక్ చైర్మన్ కేశవరెడ్డి, ఎక్స్ జెడ్పీటీసీ రామలింగారెడ్డి, ఒక్కలిగ కార్పొరేషన్ చైర్మన్ లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ఇంటింటికీ రక్షిత తాగునీరు

## జల్ జీవన్ మిషన్ ప్రాజెక్టు ప్రారంభోత్సవంలోఎమ్మెల్యే కందికుంట

కదిరి (చైతన్యరథం): గ్రామీణ ప్రాంతాల్లో ప్రతి ఇంటికీ సురక్షితమైన తాగునీరు అందించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం జల్ జీవన్ మిషన్ (జీజీవీ) ప్రాజెక్టులను చేపడుతోందని కదిరి నియోజకవర్గ శాసనసభ్యులు కందికుంట వెంకటప్రసాద్ తెలిపారు. జల్ జీవన్ మిషన్‌లో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా తాగునీటి ప్రాజెక్టుల ప్రారంభోత్సవ కార్యక్రమాలు నిర్వహిస్తున్న నేపథ్యంలో, కదిరి నియోజకవర్గంలోని గాండ్లపెంట మండలం మేజర్ పంచాయతీ వద్దిరెడ్డిపల్లి గ్రామంలో జల్ జీవన్ మిషన్ ప్రాజెక్టు ప్రారంభోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కదిరి నియోజకవర్గ శాసనసభ్యులు కందికుంట వెంకటప్రసాద్ పాల్గొని జల్ జీవన్ మిషన్ ప్రాజెక్టును లాంఛనంగా ప్రారంభించారు. గ్రామీణ ప్రాంత ప్రజలకు ఇంటింటికీ సురక్షితమైన తాగునీరు అందించేందుకు చేపడుతున్న ఈ ప్రాజెక్టు ప్రాధాన్యతను ఎమ్మెల్యే వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ మాట్లాడుతూ, ప్రతి ఇంటికీ నాణ్యమైన తాగునీరు అందుబాటులోకి తీసుకురావడం ప్రజారోగ్యానికి, గ్రామీణ కుటుంబాల జీవన ప్రమాణాల మెరుగుదలకు ఎంతో కీలకమని అన్నారు. తాగునీటి సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని తెలిపారు. జల్ జీవన్ మిషన్ ద్వారా గ్రామీణ ప్రాంతాల్లోని ప్రతి కుటుంబానికి సురక్షితమైన తాగునీరు అందించాలన్న లక్ష్యాన్ని సాధించే దిశగా ప్రభుత్వం ముందుకు సాగుతోందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో గాండ్లపెంట మండలం కూటమి నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.








# తాగునీటి పనులకు శ్రీకారం

## పాల్గొన్న ఎమ్మెల్యే పరిటాల సునీత

రాప్తాడు నియోజకవర్గంలో 157కోట్ల విలువైన తాగునీటి పనులకు రాప్తాడు ఎమ్మెల్యే శ్రీకారం చుట్టారు. అనంతపురం రూరల్ మండలానికి 72 కోట్లు మంజూరు కాగా, సోమవారం ఆకుతోటపల్లి పంచాయతీ పరిధిలోని శ్రీకృష్ణదేవరాయ యూనివర్సిటీ సమీపంలో 40లక్షలతో నిర్మించిన, 2వందల కుటుంబాల వారికి త్రాగునీరు అందించే ఓహెచ్చెస్సార్ పథకం ప్రారంభోత్సవంలో, అధికారులు కూటమి నాయకులతో కలిసి పాల్గొన్నారు.



# మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యత

## అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే కాలవ శంకుస్థాపన

రాయదుర్గం (చైతన్యరథం): పల్లె పండుగ 3.0 కార్యక్రమంలో భాగంగా కనేకల్లు, రచ్చుమర్రి గ్రామాల్లో చేపట్టనున్న నూతన సీసీ రోడ్ల నిర్మాణ పనులకు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు శంకుస్థాపన చేశారు. కనేకల్లు గ్రామంలో రూ.30 లక్షల వ్యయంతో, రచ్చుమర్రి గ్రామంలో రూ.13 లక్షల వ్యయంతో నిర్మించనున్న నూతన సీసీ రోడ్లకు ఆయన భూమిపూజ నిర్వహించారు. ఈ సందర్భంగా కాలవ శ్రీనివాసులు మాట్లాడుతూ గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందన్నారు. ప్రజలకు మెరుగైన రహదారి సౌకర్యం కల్పించడంతో పాటు గ్రామాల అభివృద్ధిని వేగవంతం చేయడమే పల్లె పండుగ 3.0 కార్యక్రమం ప్రధాన ఉద్దేశమన్నారు.



# మైనార్టీల సంక్షేమానికి అధిక ప్రాధాన్యత

## ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్, వైసీపీని వీడి టీడీపీలో చేరిన 100 కుటుంబాలు

కదిరి (చైతన్యరథం): ముస్లిం మైనార్టీల సంక్షేమం, అభివృద్ధికి కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందని, అన్ని వర్గాల ప్రజలను కలుపుకొని కదిరి నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తున్నామని కదిరి నియోజకవర్గ శాసనసభ్యులు కందికుంట వెంకటప్రసాద్ తెలిపారు. కదిరి పట్టణం రాయచోటి రోడ్డులోని మశానం పేట మక్కా మసీదు ప్రాంతానికి చెందిన 100 ముస్లిం మైనార్టీ కుటుంబాలు వైసీపీని వీడి తెలుగుదేశం పార్టీలో చేరాయి. ముస్తాఖీమ్ ఆధ్వర్యంలో వారి కుటుంబ సభ్యులతో కలిసి సుమారు 200 మంది ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ సమక్షంలో టీడీపీలో చేరారు. వారికి ఎమ్మెల్యే పార్టీ కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ముస్లిం మైనార్టీల నుంచి పెద్దఎత్తున టీడీపీలో చేరికలు కదిరి పట్టణంలో చర్చనీయాంశంగా మారింది. మైనార్టీ ప్రాంతాల్లో పార్టీ కార్యక్రమాలు, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు, అభివృద్ధి కార్యక్రమాలపై ప్రజల్లో అవగాహన పెరుగుతోందని టీడీపీ నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ మాట్లాడుతూ "ముస్లిం మైనార్టీల సంక్షేమం, అభివృద్ధికి కూటమి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమం, అభివృద్ధి ఫలాలు అందేలా పనిచేస్తోందన్నారు. మైనార్టీ యువతకు విద్య, ఉపాధి, నైపుణ్యాభివృద్ధి అవకాశాలు కల్పించడంతో పాటు, మైనార్టీ కుటుంబాల సామాజిక, ఆర్థిక అభివృద్ధికి అవసరమైన చర్యలు తీసుకోవాలన్నదే కూటమి ప్రభుత్వ లక్ష్యమన్నారు. కదిరి నియోజకవర్గంలో ముస్లిం మైనార్టీలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ, వారి సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు. మైనార్టీ ప్రాంతాల్లో అవసరమైన మౌలిక వసతులు, అభివృద్ధి పనులకు ప్రాధాన్యత ఇస్తామన్నారు. 100 మైనార్టీ కుటుంబాల చేరిక టీడీపీపై ఉన్న నమ్మకానికి నిదర్శనమన్నారు. వైసీపీని వీడి 100 ముస్లిం మైనార్టీ కుటుంబాలు టీడీపీలో చేరడం సంతోషంగా ఉందన్నారు. పార్టీలోకి వచ్చే ప్రతి ఒక్కరినీ సాదరంగా ఆహ్వానిస్తున్నామన్నారు. కొత్తగా పార్టీలో చేరిన వారిని పార్టీ కుటుంబంలో భాగస్వాములుగా కలుపుకొని ముందుకు తీసుకెళ్తామన్నారు. కష్టపడి పనిచేసే ప్రతి నాయకుడు, ప్రతి కార్యకర్తకు పార్టీలో సముచిత గుర్తింపు, గౌరవం ఉంటుందన్నారు. పాత, కొత్త నాయకులు, కార్యకర్తలు అందరూ సమన్వయంతో పనిచేస్తూ పార్టీని బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. కదిరి నియోజకవర్గంలో ముస్లిం మైనార్టీలతో పాటు అన్ని వర్గాల ప్రజలను కలుపుకొని అభివృద్ధి, సంక్షేమం దిశగా ముందుకు సాగుతామన్నారు. ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకుంటూ ప్రతి ప్రాంతానికి అభివృద్ధిని తీసుకెళ్లేందుకు నిరంతరం కృషి చేస్తామని ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ తెలిపారు.













# క్యారీ నగరంలో బోట్ రేస్ సందడి

◆పాల్గొన్న ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్, తానా సభ్యులు, ట్రయాంగిల్ ఏరియా తెలుగుసంఘం ఆఫ్ నార్త్ కరోలినా బృందం



**అమెరికా:** నార్త్ కరోలినా రాష్ట్రం క్యారీ నగరంలో ఏసియా ఫెస్ట్‌లో భాగంగా బోట్ రేస్ నిర్వహించారు. తెలుగు అసోసియేషన్ ఆఫ్ నార్త్ అమెరికా రాలీ చాప్టర్ సభ్యులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఏషియన్ ఫోకస్ ఆఫ్ నార్త్ కరోలినా ఆధ్వర్యంలో బోట్ రేస్ ప్రతి ఏడాది నిర్వహిస్తున్నారు. తానా రాలీ చాప్టర్ సభ్యులు గత ఎనిమిదేళ్లుగా పాల్గొంటూ తమ ప్రత్యేకతను చాటుకుంటోంది. అలాగే చార్లెట్ డ్రాగన్ బోట్ అసోసియేషన్ ప్రతినిధులు కూడా పాల్గొన్నారు. ఈ పోటీలో తానా రాలీ చాప్టర్ సభ్యులు ఉత్సాహంగా బరిలోకి దిగారు. టీమ్ సభ్యుల సమన్వయం, పోటీ స్ఫూర్తి ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. ప్రతి ఏడాది నిర్వహించే ఈ కార్యక్రమాన్ని తానా టీమ్ స్క్వేర్‌కు అంకితం చేయడం ఆనవాయితీగా వస్తోంది. కమ్యూనిటీ సేవా కార్యక్రమాలకు గుర్తింపుగా ఈ సంప్రదాయాన్ని కొనసాగిస్తున్నామని తానా నాయకులు తెలిపారు. ఈ ఏడాది బోట్ రేస్ మరింత ప్రత్యేకంగా నిలిచింది.

ఆంధ్రప్రదేశ్‌కు చెందిన ఉదయగిరి ఎమ్మెల్యే సురేష్ కాకర్ల ఈ బోట్ రేస్ సంప్రదాయాన్ని ఎనిమిదేళ్ల క్రితం ప్రారంభించారు. అలాగే కమ్యూనిటీ సేవలకు ప్రతీకగా బోట్ రేస్‌ని తానా టీమ్ స్క్వేర్‌కు అంకితం చేయాలనే ఆలోచనకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా కాకర్ల సురేష్ ఏసియా ఫెస్ట్‌లో పాల్గొనడం, ఆయన జన్మదిన వేడుకలు నిర్వహించడం కార్యక్రమానికి ప్రత్యేకతను తీసుకొచ్చింది. ఈ ఏడాది ఏసియా ఫెస్ట్ బోట్ రేసును విజయవంతం చేయడంలో సహకరించిన తానా టీమ్ స్క్వేర్ చైర్ కిరణ్ కొత్తపల్లి, ఫ్యూషన్ 9, ట్రయాంగిల్స్ బిర్యానీ రెస్టారెంట్‌కు రాజేష్ యార్లగడ్డ నాయకత్వంలోని తానా నాయకులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అలాగే బోట్ రేస్‌లో పాల్గొన్న ట్రయాం గిల్ ఏరియా తెలుగు సంఘం ఆఫ్ నార్త్ కరోలినా బృందానికి కూడా ప్రత్యేక ధన్య వాదాలు తెలిపారు. ట్రయాంగిల్ ఏరియా తెలుగు సంఘం అధ్యక్షుడు వినోద్ కాట్రగుంట, నవీన్ చాపా, శ్రీకాంత్ ఉప్పలపాటి, మిథున్ సుంకర కార్యక్రమ నిర్వహణలో చురుకుగా పాల్గొని బృందాన్ని ముందుండి నడిపించారు. ఏసియా ఫెస్ట్‌కు హాజరై తానా టీమ్‌ను ప్రోత్సహించిన ప్రతిఒక్కరికీ నిర్వాహకులు కృతజ్ఞతలు తెలిపారు. కమ్యూనిటీ సేవ, ఐక్యత, సాంస్కృతిక భాగస్వామ్యాన్ని ప్రతిబింబించే ఈ బోట్ రేస్ సంప్రదాయాన్ని భవిష్యత్తులోనూ కొనసాగిస్తామని తానా ప్రతినిధులు తెలిపారు.





### సింగీతం శ్రీనివాసరావు మృతికి

## బోస్టన్ తెలుగు సంఘం సంతాపం

**అమెరికా:** ప్రముఖ దర్శకుడు సింగీతం శ్రీనివాసరావు మృతిపై బోస్టన్ పరిసర ప్రాంతాల తెలుగు సంఘం సంతాపాన్ని వ్యక్తం చేసింది. ఈ మేరకు తమ సోషల్ మీడియాలో సంతాప సందేశాన్ని పోస్ట్ చేసింది. సింగీతం శ్రీనివాసరావు గారికి వీడ్కోలు అన్న శీర్షికతో తమ సంతాప సందేశాన్ని పోస్ట్ చేసింది. 94 ఏళ్ల వయసులో కన్నుమూసిన దిగ్గజ దర్శకుడు సింగీతం శ్రీనివాస రావు భారతీయ సినిమాకు చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. మనందరికీ తెలిసినట్లుగా సింగీతం గారు భారతీయ సినిమాలోని పలు భాషలలో అత్యంత గౌరవనీయమైన దర్శకులలో ఒకరు. ఆయన తన విలక్షణమైన ఆలోచనలు, సృజనాత్మక కథనం, విభిన్న శైలులతో ప్రయోగాలు చేయడానికి సిద్ధంగా ఉండటం వంటి వాటికి ప్రసిద్ధి చెందారు. తెలుగు చిత్ర పరిశ్రమ ఒక దిగ్గజ దర్శకుడిని కోల్పోయింది, ఆయన కృషి తరతరాలకు స్ఫూర్తినిస్తూనే ఉంటుంది. సినిమాకు ఆయన అద్భుతమైన ప్రస్థానం ఎల్లప్పుడూ గుర్తుండిపోతుందని పేర్కొంది.



## శాన్‌డియాగోలో 'వికసిత్ భారత్ రన్'




**అమెరికా:** కాలిఫోర్నియా రాష్ట్రం శాన్‌డియాగోలో 'వికసిత్ భారత్ రన్ – 2026' కార్యక్రమం అత్యంత వైభవంగా నిర్వహించారు. లాస్ ఏంజెల్స్‌లోని భారతీయ రాయబార కార్యాలయం, సీఆర్‌వై శాన్‌డియాగో, శాన్‌డియాగో తమిళ సంఘం సంయుక్తంగా ఎస్కొండిడోలోని లేక్ హాడ్జెస్ వేదికగా ఈ రన్ విజయవంతంగా సాగింది. ఫిట్‌నెస్, ఐక్యతను చాటేలా నిర్వహించిన ఈ ఉత్సాహభరితమైన కార్యక్రమానికి అన్ని వయసుల వారు భారీ సంఖ్యలో హాజరయ్యారు. ఈ రన్‌ను లాస్ ఏంజెల్స్ కాన్సులేట్ జనరల్ కె.జె.శ్రీనివాస ప్రారంభించారు.




## సిడ్నీలో ఎన్టీఆర్ విమెన్స్ త్రోబాల్ టోర్నమెంట్

- తెలుగుదేశం ఆస్ట్రేలియా ఆధ్వర్యంలో పోటీలు
- ఉత్సాహంగా పాల్గొన్న తెలుగు కమ్యూనిటీ మహిళలు

**ఆస్ట్రేలియా:** తెలుగుదేశం ఆస్ట్రేలియా ఆధ్వర్యంలో సిడ్నీలో ఎన్టీఆర్ విమెన్స్ త్రోబాల్ టోర్నమెంట్–2026 ఘనంగా జరిగింది. తెలుగు కమ్యూనిటీ మహిళల కోసం ఈ టోర్నీని ఏర్పాటు చేశారు. ఈ టోర్నమెంట్‌లో 8 మహిళా జట్లు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నాయి. అద్భుతమైన క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించాయి. అందరి సహకారం, చురుకైన భాగస్వామ్యంతో ఈ కార్యక్రమం గ్రాండ్ సక్సెస్ అయింది. ఈ టోర్నీలో విజేతలుగా గాండీవం, రన్నరప్‌గా సౌత్‌వెస్ట్ మిసైల్స్ టీమ్స్ నిలిచాయి. తెలుగుదేశం ఆస్ట్రేలియా తెలుగు కమ్యూనిటీ కోసం, ముఖ్యంగా తమ సాధికారత, ఆరోగ్యం కోసం చేస్తున్న కార్యక్రమాలను మహిళలు అభినందించారు. మరెన్నో కార్యక్రమాలు నిర్వహించాలని ఆకాంక్షించారు.





# సీఈసీ జ్ఞానేశ్ కుమార్ ఏకపక్ష నిర్ణయాలకు ఆధారాలివ్వండి



## సీఈసీకి సుప్రీం కోర్టు నోటీసులు జారీ



సీఈసీ జ్ఞానేశ్ కుమార్ ఏకపక్ష నిర్ణయాలు తీసుకున్నారన్న ఆరోపణలతో ఓటర్ల నమోదుకు ఉద్దేశించిన ఫారం-6 నిర్ణయాల రికార్డులను సమర్పించాలని ఆదేశించింది. ఫారం-6 సవరణలు, ఓటర్ల జాబితా సవరణ నిర్ణయాలను సవాలు చేస్తూ సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలైన విషయం తెలిసిందే. ఈ అంశంపై సర్వోన్నత న్యాయస్థానం విచారణ ప్రారంభించింది. ఎన్నికల కమిషన్ నిర్ణయాలు ఏకగ్రీవంగా లేదా మెజారిటీతో మాత్రమే జరగాలని ఈ సందర్భంగా సీనియర్ అడ్వకేట్ వికాస్ సింగ్ కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. ఇద్దరు కమిషనర్ల ఆమోదం లేకుండా నిర్ణయాలు తీసుకోవడం నిబంధనలకు విరుద్ధమని వాదించారు. సీఈసీ జ్ఞానేశ్ కుమార్ ఏకపక్ష నిర్ణయాలను రద్దు చేయాలని కోరారు. ప్రకారం నిర్ణయాలు ఏకగ్రీవంగా లేదా మెజారిటీతో జరగాలి అని అన్నారు. సీఈసీ ఒంటరిగా నిర్ణయించలేరని స్పష్టం చేశారు. ఇద్దరు ఎన్నికల కమిషనర్ల అభ్యంతరాలను పక్కన పెట్టి నిర్ణయాలు అమలు చేశారని ఆరోపించారు. వికాస్ సింగ్ వాదనల అనంతరం కేంద్ర ఎన్నికల కమిషన్‌కు సీజేఐ ధర్మాసనం నోటీసులు జారీ చేసింది. ఈసీ సమర్పించిన రికార్డులను పరిశీలిస్తామని సుప్రీం ధర్మాసనం పేర్కొంది. ఫారం-6 మార్పులపై ఏకాభిప్రాయంతో నిర్ణయాలు తీసుకోనట్టైతే వాటిని పక్కన పెట్టే అవకాశం ఉంటుందని కూడా పేర్కొంది.



# నార్త్ఈస్ట్ ఢిల్లీలో ఎన్‌కౌంటర్
# ఇద్దరు నిందితుల కాళ్లలోకి బుల్లెట్లు

## అరెస్ట్ చేసి ఆసుపత్రికి తరలించిన పోలీసులు

నార్త్ఈస్ట్ ఢిల్లీ జిల్లాలో సోమవారం పోలీసులు, ఇద్దరు అనుమానిత గ్యాంగ్ సభ్యుల మధ్య ఎదురుకాల్పులు జరిగాయి. ఈ ఘటనలో మొహమ్మద్ కైఫ్, మొహమ్మద్ జసీమ్ అనే ఇద్దరు నిందితులు గాయపడ్డారు. అనంతరం పోలీసులు వారిని అరెస్ట్ చేసి చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. ఉస్మాన్‌పూర్‌లోని తమ ఇంటికి చేరుకునేందుకు గ్యాంగ్ సభ్యులు కైఫ్, జసీమ్ అటవీ ప్రాంతం మీదుగా వెళ్లనున్నారనే సమాచారం నార్త్ఈస్ట్ ఢిల్లీ జిల్లా స్పెషల్ స్టాఫ్ పోలీసులకు అందింది. దీంతో ఆ ప్రాంతంలో వారి కోసం మాటు వేశారు. అయితే, పోలీసులు ఎదురుపడగానే నిందితులు వారిపై కాల్పులు జరిపారు. దీంతో ఇరువర్గాల మధ్య ఎదురుకాల్పులు చోటుచేసుకున్నాయి. ఈ ఎదురుకాల్పుల్లో నిందితులు కైఫ్, జసీమ్‌ల ఎడమ కాళ్లకు బుల్లెట్ గాయాలు అయ్యాయి. వెంటనే వారిని అదుపులోకి తీసుకుని చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. ఎదురుకాల్పుల్లో ఇద్దరు పోలీసులపై నిందితులు కాల్పులు జరిపారు. అయితే బుల్లెట్‌ప్రూఫ్ జాకెట్లు ధరించడంతో బుల్లెట్లు తాకినా ఎలాంటి గాయాలు అవ్వకుండా బయటపడ్డారు. కాగా, నిందితులిద్దరికీ నార్త్ఈస్ట్ ఢిల్లీకి చెందిన రషీద్ కేవల్‌వాలా గ్యాంగ్‌తో సంబంధాలు ఉన్నట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. ఈ గ్యాంగ్ నాయకుడు రషీద్ కేవల్‌వాలాకు లారెన్స్ బిష్ణోయ్ గ్యాంగ్‌తో సంబంధాలు ఉన్నాయని ఆరోపిస్తున్నారు. అరెస్టయిన ఇద్దరి నేరచరిత్ర, గ్యాంగ్‌తో వారి సంబంధాలు, ఇతర నేరాల్లో పాత్రపైనా దర్యాప్తు చేస్తున్నారు. ఈ కేసులో మరిన్ని వివరాలు దర్యాప్తు పూర్తయిన తర్వాత వెల్లడయ్యే అవకాశం ఉంది.

# యూపీ రాజ్యసభ ఎన్నికల్లో బీజేపీ సిట్టింగ్‌లకు షాక్




ఉత్తర్‌ప్రదేశ్‌లోని కొన్ని రాజ్యసభ స్థానాలకు ఎన్నికలు సమీపించిన వేళ కేంద్రమంత్రులు హర్దీప్ సింగ్ పూరి, బీఎల్ వర్మలకు షాక్ తగిలింది. రాజ్యసభ ఎన్నికల నామినేషన్ కోసం బీజేపీ అధిష్ఠానం విడుదల చేసిన జాబితాలో వీరి పేర్లు లేవు. అలాగే ఇప్పటికే ఆ స్థానాల్లో ఎంపీలుగా ఉన్న మిగిలిన వారినీ ఆ పార్టీ అభ్యర్థులుగా ప్రకటించలేదు. అరుణ్ సింగ్, సీమా ద్వివేది, నీరజ్ శంకర్, బ్రిజ్ లాల్, గీతా శక్య ఆ స్థానాల్లో సిట్టింగ్ ఎంపీలుగా ఉన్నారు. వీరిని పక్కన పెట్టి కొత్తవారికి అవకాశం ఇవ్వాలని ఆ పార్టీ నిర్ణయించుకుంది. అక్కడ ఈ నెల 16న పది రాజ్యసభ స్థానాలకు ఎన్నికలు జరగనున్నాయి. అందులో ఎనిమిది స్థానాలు బీజేపీ, రెండు స్థానాలు సమాజ్‌వాది పార్టీ గెలిచే అవకాశాలున్నాయి. ఈ సందర్భంగా 8 స్థానాలకు కాషాయ పార్టీ తన అభ్యర్థుల జాబితాను విడుదల చేసింది. ధరంపాల్ సింగ్, రాధాకాంత్ ఓజా, ప్రకాశ్ పాల్, ప్రియాంక సింగ్ రావత్, గోపి కృష్ణా పాండే, రామ్ ప్రతాప్ సింగ్ చౌహన్, శృతి గంగ్వార్‌లను అభ్యర్థులుగా ప్రకటించింది. అయితే ఈ జాబితాను పరిశీలించిన రాజకీయ విశ్లేషకులు బీజేపీ విభిన్న అభ్యర్థులను ఎంచుకోవాలని భావించిందని చెబుతున్నారు. వీరిలో ఇద్దరు ఓబీసీ అభ్యర్థులు, ఇద్దరు షెడ్యూల్డ్ కులాల అభ్యర్థులు ఉన్నారు. అలాగే ఇద్దరు అగ్రవర్ణాల వారూ ఉన్నారు. జాబితాలో ఇద్దరు మహిళా అభ్యర్థులకు చోటు దక్కింది. 2027లో యూపీ అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న తరుణంలో బీజేపీ ఇప్పటి నుంచి రాజకీయ కసరత్తులు చేస్తోందని పలువురు పేర్కొంటున్నారు.



# నేరస్తుల గుండెల్లో భయం పుట్టించాలి

## దేశ రాజధానిలో మహిళలపై అత్యాచారాలు, వేధింపుల ఘటనలపై సుప్రీం కోర్టు సీరియస్

దేశ రాజధానిలో మహిళలపై అత్యాచారాలు, వేధింపుల ఘటనలను అరికట్టేందుకు పోలీసు యంత్రాంగం అన్ని చర్యలు తీసుకోవాలని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. మహిళల భద్రత కోసం పగలు, రాత్రి పెట్రోలింగ్‌ను పెంచడంతో పాటు ప్రజలు ఎక్కువగా సంచరించే ప్రాంతాల్లో నిఘాను ముమ్మరం చేయాలని ఆదేశించింది. కేవలం మార్గదర్శకాలు జారీ చేయడం కాకుండా వాటిని క్షేత్రస్థాయిలో అమలు చేయాలని సూచించింది. ఢిల్లీలో ఇటీవల చోటుచేసుకున్న అత్యాచార ఘటనలపై సుప్రీంకోర్టు సుమోటోగా స్వీకరించిన కేసును సోమవారం జస్టిస్ జేబీ పార్దీవాలా, జస్టిస్ కె వినోద్ చంద్రన్‌లతో కూడిన ధర్మాసనం విచారించింది. ఈ సందర్భంగా ఢిల్లీ పోలీసులకు పలు కీలక సూచనలు చేసింది.

### పగలు, రాత్రి పెట్రోలింగ్ పెంచాలి

పెట్రోలింగ్‌ను పోలీసులు పగలు, రాత్రి మరింత పెంచాలని ధర్మాసనం ఆదేశించింది. ముఖ్యంగా బస్‌స్టాప్‌లు, మెట్రో స్టేషన్లు, రైల్వే స్టేషన్లు, పాఠశాలలు, కళాశాల ప్రాంగణాలు వంటి ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించింది. మహిళలు, యువతులు ఎక్కువగా ఉండే ప్రాంతాల్లో నిరంతర నిఘా ఉండాలని పేర్కొంది. నేరం జరిగిన తర్వాత నిందితులను అరెస్ట్ చేయడం కంటే, నేరం జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవడమే పోలీసుల ప్రధాన లక్ష్యం కావాలని స్పష్టం చేసింది. నేరానికి పాల్పడితే కఠిన పరిణామాలు ఎదురవుతాయనే భయం కలిగించేలా నిరోధక చర్యలు చేపట్టాలని సూచించింది.

### కాగితాలపై ఆదేశాలు సరిపోవు

మార్గదర్శకాలు, ఆదేశాలను కేవలం కాగితాలకే పరిమితం చేయడం వల్ల ప్రయోజనం ఉండదని సుప్రీంకోర్టు వ్యాఖ్యానించింది. పోలీసు శాఖ ఇచ్చే ఆదేశాలు క్షేత్రస్థాయిలో అమలయ్యేలా చూడాలని స్పష్టం చేసింది. అయితే పెట్రోలింగ్ పేరుతో పోలీసులు అతిగా వ్యవహరించవద్దని ధర్మాసనం హెచ్చరించింది. అనుమానం ఆధారంగా నేరాన్ని ముందుగానే అడ్డుకునే చర్యలపై దృష్టి పెట్టాలని సూచించింది.

### పోలీసు సిబ్బంది నియామకాలు, శిక్షణపై దృష్టి

ఈ సందర్భంగా ఢిల్లీ పోలీసుల్లో వివిధ విభాగాల్లో ఖాళీలు ఉన్నట్లు కాగ్ ఆడిట్‌లో వెల్లడైందని, పెట్రోలింగ్‌ను పెంచాలంటే ఈ ఖాళీలను భర్తీ చేయాల్సిన అవసరం ఉందని అమికస్ క్యూరీ సీనియర్ అడ్వొకేట్ లిజ్ మాథ్యూ కోర్టు దృష్టికి తెచ్చారు. దీనిపై స్పందించిన ధర్మాసనం పోలీసు సిబ్బంది నియామకాలు చేపట్టాలని, ముఖ్యంగా కానిస్టేబుళ్లకు ఇటువంటి నేరాలను నివారించేలా తగిన శిక్షణ ఇవ్వాలని సూచించింది. పెట్రోలింగ్ విధుల్లో నిర్లక్ష్యం వహించే పోలీసు సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని తేల్చి చెప్పింది.

### సీసీటీవీలతో ప్రత్యేక మానిటరింగ్ సెల్

మరోవైపు, పార్కులు, ఇతర ప్రమాదకర ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన సీసీటీవీ కెమెరాలను నిరంతరం పర్యవేక్షించేలా ప్రత్యేక మానిటరింగ్ సెల్ ఏర్పాటు చేసే అంశాన్నీ సుప్రీంకోర్టు ప్రతిపాదించింది. కంట్రోల్ రూమ్‌కు అందే హెచ్చరికల ఆధారంగా పోలీసులు ముందస్తు చర్యలు తీసుకునే వ్యవస్థ ఉండాలని సూచించింది. పార్కులు, రోడ్లు, బస్సులు వంటి ప్రదేశాలను అధిక ప్రమాద ప్రాంతాలుగా మారేందుకు అనుమతించకూడదని పేర్కొంది.

### ఏం చర్యలు తీసుకున్నారు..?

2012 నిర్భయ ఘటన నుంచి ఇప్పటివరకు తీసుకున్న చర్యలపైనా కోర్టు ప్రశ్నించింది. మహిళలు హింసకు గురికాకుండా గౌరవంగా జీవించే హక్కు రాజ్యాంగంలోని ఆర్టికల్ 21 పరిధిలోకి వస్తుందని గుర్తుచేసింది. ఢిల్లీలో మహిళల భద్రత అంశంలో పోలీసులు బాధ్యతగా వ్యవహరించాలని ధర్మాసనం సూచించింది. ఈ సందర్భంగా సెప్టెంబర్ 28న ఇచ్చిన ఆదేశాల అమలుపై ఢిల్లీ పోలీసుల నుంచి వివరణాత్మక నివేదికను కోర్టు కోరింది. అనంతరం తదుపరి విచారణను నవంబర్ 16కి వాయిదా వేసింది.

# ట్రంప్.. సూపర్ ఇంటెలిజెన్స్ ఫోర్స్

### ఏఐ భద్రతపై అమెరికా కొత్త వ్యూహం



న్యూయార్క్: కృత్రిమ మేధ విధానాలను నిర్దేశించేందుకు అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ ఓ ప్రత్యేక టాస్క్‌ఫోర్స్‌ను ఏర్పాటు చేశారు. దీనికి 'సూపర్ ఇంటెలిజెన్స్ ఫోర్స్' అని నామకరణం చేశారు. ఆదివారం తన సోషల్ మీడియా వేదికగా ఈ నిర్ణయాన్ని ప్రకటించారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ భద్రతపై ప్రపంచవ్యాప్తంగా చర్చలు ఉధృతంగా సాగుతున్న తరుణంలో ట్రంప్ ఈ ప్రకటన చేయడం గమనార్హం. ఇకపై 'ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్' అనే పదానికి బదులుగా తమ ప్రభుత్వం 'సూపర్ ఇంటెలిజెన్స్' అనే పదాన్నే వాడుతుందని ట్రంప్ స్పష్టం చేశారు. ఈ బృందానికి నేషనల్ ఇంటెలిజెన్స్ డైరెక్టర్ జే క్లేటన్ నేతృత్వం వహించనున్నట్లు వెల్లడించారు. ప్రభుత్వ సంస్థలు, ప్రజా ప్రయోజన గ్రూపులు, మౌలిక సదుపాయాల రూపకర్తలు, ఏఐ కంపెనీల సహకారంతో సూపర్ ఇంటెలిజెన్స్ ఫోర్స్ పనిచేస్తుందని ట్రంప్ తెలిపారు. ఈ బృందం తన నివేదికను త్రివిధ దళాలతోపాటు నేరుగా అధ్యక్షుడికే సమర్పిస్తుందని పేర్కొన్నారు. సూపర్ ఇంటెలిజెన్స్ రంగంలో అమెరికా ప్రపంచ నాయకత్వ స్థానంలో నిలవాలన్న లక్ష్యంతోనే ఈ దళాన్ని ఏర్పాటు చేసినట్టు ఆయన వివరించారు. అమెరికా ప్రజల ప్రయోజనాలను పరిరక్షించడంతో పాటు, వారి జీవన ప్రమాణాలను మెరుగుపరచడమే ఈ చర్య ప్రధాన ఉద్దేశమని తెలిపారు. గత నెలలోనే ఏఐ ఫోర్స్‌ను ఏర్పాటు చేయనున్నట్టు ట్రంప్ ప్రకటించిన సంగతి తెలిసిందే. అయితే తాజాగా 'ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్' అనే పదాన్ని 'సూపర్ ఇంటెలిజెన్స్'గా మార్చి, ఈ రంగంలో తమ ప్రభుత్వ దూకుడైన వైఖరిని ట్రంప్ మరోసారి స్పష్టం చేశారు.

# వాఘా బోర్డర్‌లో హృద్యమైన క్షణం

### - పాక్ రేంజర్ సెల్యూట్‌కు ప్రతిసెల్యూట్!

వాఘా: ఇండియా, పాకిస్థాన్ సరిహద్దు ఎప్పుడూ హై అలర్ట్ జోనే. అయితే వాఘా బోర్డర్ వద్ద ప్రతిరోజూ సాయంత్రం జరిగే కవాతు మాత్రం ఓ ప్రత్యేక ఆకర్షణ. సరిహద్దు ఉద్రిక్తతలను మరిచి, టూరిస్టులు పెద్ద సంఖ్యలో ఈ కవాతు తిలకించేందుకు తరలివస్తుంటారు. ఇలాంటి సందర్భంలోనే ఓ అరుదైన దృశ్యం అక్కడ చోటుచేసుకుంది. జాతీయ జెండాల అవనతం తర్వాత, ఓ భారత ఆర్మీ అధికారి భార్య పాకిస్థాన్ రేంజర్‌తో కలిసి ఫోటో దిగారు. ఆమె కోరగానే పాక్ రేంజర్ వెంటనే ఫోటోకు ఫోజు ఇచ్చారు. ఆ తర్వాత పాక్ రేంజర్ తన హుందాతనాన్ని చాటుకున్నారు. సమీపంలో ఉన్న భారతీయ ఆర్మీ అధికారికి గౌరవసూచకంగా సెల్యూట్ చేశారు. దానికి ప్రతిగా భారత అధికారి కూడా పాక్ రేంజర్‌కు సెల్యూట్ చేశారు. ఈ ఘటనకు సంబంధించిన వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. నెటిజన్లు ఈ దృశ్యంపై భిన్నంగా స్పందిస్తున్నారు. అతను ఓ ప్రొఫెషనల్ సోల్జర్‌గా, ర్యాంక్ ఆఫీసర్‌కు గౌరవం ఇచ్చేలా సెల్యూట్ చేశారని ఒకరు పేర్కొన్నారు. ఇది



ఇండో-పాక్ సమస్యగా కాకుండా, ప్రతి ఒక్కరికీ గౌరవం ఇవ్వాలన్న సంకేతంగా చూడాలని మరొకరు అభిప్రాయపడ్డారు. దేశం ఏదైనా ఆర్మీలో క్రమశిక్షణ ఒకేలా ఉంటుందని, ఆ క్రమశిక్షణనే పాక్ రేంజర్ తన చర్య ద్వారా చాటారని కొందరు కామెంట్ చేశారు.




# ఆ దేశాధ్యక్షుడి కుమారుడిపై అమెరికాలో చైనా నిఘా..

అమెరికాలో తైవాన్ అధ్యక్షుడి కుమారుడిపై నిఘా పెట్టిన చైనా గూఢచారిని ఎఫ్‌బీఐ అరెస్ట్ చేసింది. అతడికి సంబంధించిన సమాచారాన్ని సేకరించి.. బీజింగ్‌కు తిరిగి వెళ్తుండగా లాస్ ఏంజిల్స్ అంతర్జాతీయ విమానాశ్రయంలో అధికారులు ఆమెను అదుపులోకి తీసుకున్నారు. అమెరికా న్యాయశాఖ వివరాల ప్రకారం.. తైవాన్ అధ్యక్షుడు లై చింగ్ తే కుమారుడు లై టింగ్-యూ కొన్నేళ్లుగా అమెరికాలో ఉంటూ.. ఓ సంస్థలో పని చేస్తున్నారు. మరోవైపు చైనా అధికారుల ఆదేశాల మేరకు 34ఏళ్ల వాన్యింగ్ జాంగ్ 2025లో సియాటెల్‌కు వచ్చారు. అప్పటినుంచి ఆమె రియల్టర్ పనిచేస్తున్నట్టు నటిస్తూ.. లై టింగ్-యూ, అతడి కుటుంబానికి సంబంధించిన ఫొటోలు, వీడియోలు సహా ఇతర సమాచారాన్ని రహస్యంగా చైనాకు చేరవేస్తున్నారు. నిఘా వర్గాల ద్వారా ఈ విషయాన్ని తెలుసుకున్న ఎఫ్బీఐ కొన్ని నెలలుగా ఆమె కదలికలను గమనించి.. ఆదివారం అరెస్ట్ చేసింది. స్వతంత్రంగా ఉన్న తైవాన్‌ను ఎలాగైనా తనలో విలీనం చేసుకోవాలని చైనా ప్రయత్నిస్తోంది. ఈ వివాదంలో తైవాన్‌కు అమెరికా మద్దతుగా నిలుస్తోంది. ఇందులో భాగంగా అమెరికా రెండు ఎఫ్-16వి బ్లాక్ 70 యుద్ధ విమానాలను తైవాను అందించింది.

# యెమెన్‌లో పోరు ఉధృతం

### కీలక పట్టణం హూతీల చేతుల్లోకి...

యెమెన్‌లో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఇరాన్ మద్దతు కలిగిన హూతీ తిరుగుబాటుదారులు దేశంలో మరింత భూభాగాన్ని ఆక్రమించుకున్నారు. కీలకమైన తుర్బా పట్టణాన్ని తమ నియంత్రణలోకి తెచ్చుకున్నారు. హూతీలపై స్థానిక ప్రభుత్వం (పీఎల్‌సీ) భారీ సైనిక చర్యను ప్రకటించడానికి కొద్దిసేపటి ముందే ఈ పరిణామం చోటుచేసుకుంది. మరోవైపు యెమెన్ ప్రభుత్వానికి మద్దతుగా ఉన్న సౌదీ నేతృత్వంలోని సంకీర్ణ దళాలు.. హూతీలపై విరుచుకుపడుతున్నాయి. కొన్ని రోజులుగా హూతీలు దేశంలోని మూడో అతిపెద్ద నగరమైన తైజ్‌లోకి చొచ్చుకెళ్లేందుకు చూస్తున్నారు. యెమెన్ సర్కారుకు కేంద్రంగా ఉన్న ఏడెను, తైజ్‌ను కలిపే ప్రధాన రహదారిపై తుర్బా పట్టణం ఉంది. హూతీల నుంచి తైజ్‌ను రక్షించే ప్రభుత్వ బలగాలకు ఇది కీలక స్థావరంగా ఉంటూ వచ్చింది. అంతకుముందు హూతీలు తైజ్ శివార్లలోని అనేక ప్రాంతాలను స్వాధీనం చేసుకున్నారు. గత నెలలో మోఖా రేవు పట్టణం, బాబ్ ఎల్ మండెబ్ జలసంధిపై వారు నియంత్రణ సాధించిన విషయం తెలిసిందే. హూతీల నియంత్రణలో ఉన్న భూభాగాలను తిరిగి స్వాధీనం చేసుకోవడమే లక్ష్యంగా యెమెన్ ప్రభుత్వం 'డాన్ ఆఫ్ యెమెన్' పేరిట ఆదివారం భారీ సైనిక చర్యను ప్రకటించింది. ఈ క్రమంలోనే బాబ్ ఎల్ మండెబ్ జలసంధిని తమ నియంత్రణలోకి తీసుకోవడంలో పైచేయి సాధించామని తాజాగా ప్రకటించింది. ధుబాబ్ అనే తీరప్రాంత పట్టణంతోపాటు, దాని సమీపంలోని విమానాశ్రయాన్ని తిరిగి స్వాధీనం చేసుకున్నట్టు తెలిపింది.



# ఆప్టోజెనటిక్స్‌కు వైద్య నోబెల్

## ముగ్గురు శాస్త్రవేత్తలకు పురస్కారం




స్టాక్‌హోమ్: వైద్యశాస్త్రంలో ఈ ఏడాది నోబెల్ బహుమతిని కమిటీ ప్రకటించింది. కార్ల్ డైసెరోత్, పీటర్ హేగ్‌మాన్, జార్జ్ నాగెల్ అనే ముగ్గురు శాస్త్రవేత్తలకు 2026 మెడిసిన్ నోబెల్ దక్కింది. అయాన్ ఛానల్స్‌తోపాటు ఆప్టోజెనటిక్స్ రంగంలో వీరు చేసిన కొత్త ఆవిష్కరణలకుగాను ఈ ప్రతిష్టాత్మక పురస్కారాన్ని అందించినట్టు నోబెల్ కమిటీ తన ప్రకటనలో పేర్కొంది. మెదడులో కలిగే ఆలోచనలు, జ్ఞాపకాలు, భావోద్వేగాలు, ప్రవర్తనల వెనుక ఉన్న నాడీ వ్యవస్థపై ప్రపంచవ్యాప్తంగా పరిశోధకులు ఏళ్లుగా అధ్యయనం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో, మెదడులోని నాడీ కణాల కార్యకలాపాలను కాంతి సాయంతో స్విచ్ ఆన్, స్విచ్ ఆఫ్ చేయగల సరికొత్త పద్ధతిని ఈ ముగ్గురు శాస్త్రవేత్తలు ఆప్టోజెనటిక్స్ ద్వారా కనుగొన్నారు. వీరి పరిశోధన మెదడు పనితీరును అర్థం చేసుకోవడంలో కీలక మలుపుగా నిలిచిందని నోబెల్ కమిటీ కొనియాడింది. వీరు రూపొందించిన ఈ టెక్నిక్‌నే ఇప్పుడు ప్రపంచవ్యాప్తంగా పలు దేశాల్లోని ల్యాబ్‌లు మెదడు మిస్టరీని ఛేదించేందుకు వినియోగిస్తున్నట్టు నోబెల్ కమిటీ తెలిపింది. నాడీ వ్యాధుల చికిత్సలో, ముఖ్యంగా న్యూరో డిజార్డర్స్‌ను అర్థం చేసుకోవడంలో ఈ డిస్కవరీ కొత్త దిశను చూపిందని శాస్త్రవేత్తలు అభిప్రాయపడుతున్నారు.

# కాంగోలో ఘోర బోటు ప్రమాదం

### మృతుల సంఖ్య 30, శవాల ఖననం పూర్తి



కిన్షాషా: ఆఫ్రికాలోని కాంగోలో ఘోర ప్రమాదం చోటుచేసుకుంది. కాంగో నదిలో రెండు మోటారు చెక్క పడవలు ఢీకొన్న ఘటనలో కనీసం 30 మంది మృతి చెందగా, పదుల సంఖ్యలో ప్రయాణికులు గల్లంతయ్యారు. ఆదివారం రాత్రి ఈక్వేటర్ ప్రావిన్స్‌లోని న్గోంబె-లుకొలెలా ప్రాంతం సమీపంలో ఈ దుర్ఘటన చోటుచేసుకున్నట్లు ప్రాంతీయ హోం మంత్రి క్రిస్పిన్ మ్పుటు వెల్లడించారు. ఒక పడవ వాయవ్య ప్రాంతమైన ఉబాంగి నుంచి దేశ రాజధాని కిన్షాషాకు, మరొకటి కిన్షాషా నుంచి లూకోలెలాకు వెళ్తుండగా ఢీకొన్నాయి. ఘటనను కళ్లారా చూసిన ఓ భద్రతా సిబ్బంది సభ్యుడు మాట్లాడుతూ, ఉబాంగి నుంచి వస్తున్న పడవ సరుకుతో అతిగా లోడ్ అయి ఉందని, కిన్షాషా నుంచి వస్తున్న పడవను ఢీకొట్టిందని తెలిపారు. ప్రయాణికులు దాదాపు అందరూ నీటిలో చిక్కుకుపోగా, పడవ కూడా మునిగిపోయిందని ఆయన వివరించారు. ప్రమాదానికి గల కచ్చితమైన కారణం ఇంకా తేలలేదని అధికారులు పేర్కొన్నారు. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని, గల్లంతైన వారి కోసం సహాయక చర్యలు కొనసాగుతున్నాయని తెలిపారు. మృతదేహాల్లో 30 మందివి ఇప్పటికే ఖననం చేసినట్లు మంత్రి వెల్లడించారు.

కాంగోలో ఇలాంటి బోటు ప్రమాదాలు తరచూ చోటుచేసుకుంటుండటం గమనార్హం. గత జూలైలో కాసాయ్ ప్రావిన్స్‌లో పరీక్షలు రాసి తిరిగి వస్తున్న విద్యార్థులతో కూడిన ఓ చెక్క పడవ సాంకురు, కాసాయ్ నదుల సంగమం వద్ద మునిగిపోవడంతో 20 మంది మృతి చెందారు.

ఓవర్‌లోడింగ్, భద్రతా ప్రమాణాల లోపం వల్లే కాంగోలో ఇలాంటి ప్రమాదాలు పునరావృతమవుతున్నాయని నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

# పసిడి ప్రతిభకు 'బెస్ట్ అథ్లెట్స్' పట్టం..




### కుంకుమ్, సుజీత్‌కు ప్రతిష్ఠాత్మక అవార్డులు

ఆసియా క్రీడల్లో పతకాలతో మెరిసిన భారత అథ్లెట్లపై ప్రశంసలు కురుస్తున్నాయి. ముఖ్యంగా ఆర్చరీ, రెజ్లింగ్‌లో అసమాన ప్రతిభ కనబరిచిన ఇద్దరు క్రీడాకారులు భారత ఒలింపిక్ సంఘం (ఐఓఏ) కొత్తగా ప్రవేశపెట్టిన ప్రతిష్ఠాత్మక అవార్డులకు ఎంపికయ్యారు. ఐచీ-నగోయా ఆసియా క్రీడల్లో అద్భుత ప్రదర్శనతో అందరి దృష్టిని ఆకర్షించిన 17 ఏళ్ల ఆర్చర్ కుంకుమ్ మోహద్, కుస్తీ యోధుడు సుజీత్ కల్కల్‌లు ఈ నూతన అవార్డులను గెలుచుకున్నారు. కుంకుమ్‌కు జస్పాల్ రాణా అవార్డు, సుజీత్‌కు రాజా రణ్‌ధీర్ సింగ్ అవార్డు దక్కినట్టు ఐఓఏ ఆదివారం ప్రకటించింది.

తొలిసారి ఆసియా క్రీడల్లో బరిలోకి దిగిన కుంకుమ్, మొత్తం మూడు పతకాలు (రెండు స్వర్ణాలతో సహా) సాధించింది. రికర్వ్ ఆర్చరీలో దశాబ్దాలుగా ఆధిపత్యం చెలాయిస్తున్న దక్షిణ కొరియా మహిళల జట్టును వ్యక్తిగత విభాగంలో ఓడించి చరిత్ర సృష్టించింది. పురుషుల 65 కేజీల ఫ్రీస్టైల్ రెజ్లింగ్‌లో స్వర్ణం గెలిచిన సుజీత్ కల్కల్, రాజా రణ్‌ధీర్ సింగ్ అవార్డు తొలి గ్రహీతగా నిలిచారు. ఈ ఏడాది కన్నుమూసిన క్రీడా దిగ్గజాలు జస్పాల్ రాణా (షూటింగ్), రాజా రణ్‌ధీర్ సింగ్ (షూటింగ్, మాజీ ఐఓఏ సెక్రటరీ జనరల్) జ్ఞాపకార్థం ఐఓఏ ఈ అవార్డులను ప్రవేశపెట్టింది. "1994 ఆసియా క్రీడల్లో ప్రాడిజీగా వెలుగులోకి వచ్చిన జస్పాల్ తరహాలోనే కుంకుమ్ కూడా ఒత్తిడిలో నిలకడగా రాణించింది" అని ఐఓఏ అధ్యక్షురాలు పీటీ ఉష కొనియాడారు. మొత్తంగా ఈ ఆసియా క్రీడల్లో భారత్ 85 పతకాలతో నాలుగో స్థానంలో నిలిచింది.

# ఐసీసీ షాకర్..

### మూడో వన్డేలో భారత్, విండీస్‌లకు జరిమానా

వెస్టిండీస్‌తో జరిగిన మూడో, చివరి వన్డేలో స్లో ఓవర్ రేట్ కారణంగా భారత్, విండీస్ జట్లకు ఐసీసీ జరిమానా విధించింది. న్యూ చండీగఢ్ (ముల్లాన్‌పూర్)లో జరిగిన మ్యాచ్‌లో, నిర్దేశిత సమయంలో పూర్తి చేయాల్సిన ఓవర్ల కంటే భారత జట్టు నాలుగు ఓవర్లు, వెస్టిండీస్ రెండు ఓవర్లు తక్కువగా వేసినట్టు మ్యాచ్ రిఫరీ ప్రకాశ్ భట్ గుర్తించారు. దీంతో టీమ్ ఇండియా మ్యాచ్ ఫీజులో 20 శాతం, విండీస్ మ్యాచ్ ఫీజులో 10 శాతం కోత విధించారు. భారత కెప్టెన్ శుభ్‌మన్ గిల్, విండీస్ కెప్టెన్ షాయ్ హోప్ తప్పును అంగీకరించి, విచారణ లేకుండానే జరిమానాలను ఆమోదించారు. తొలుత బ్యాటింగ్ చేసిన భారత్ 351 పరుగులు చేయగా, లక్ష్య ఛేదనకు దిగిన వెస్టిండీస్ 48.2 ఓవర్లలో ఐదు వికెట్లు కోల్పోయి లక్ష్యాన్ని అందుకుంది. షాయ్ హోప్ అజేయంగా 162 పరుగులు చేసి జట్టు విజయంలో కీలకపాత్ర పోషించాడు. పురుషుల వన్డేల చరిత్రలో విండీస్ సాధించిన అత్యధిక విజయవంతమైన ఛేజింగ్‌గా ఇది రికార్డుగా నిలిచింది. అయితే ఇప్పటికే తొలి రెండు వన్డేల్లో గెలిచిన భారత్, ఈ ఓటమితో సంబంధం లేకుండా సిరీస్‌ను 2-1తో కైవసం చేసుకుంది. ఇరు జట్ల మధ్య ఇకపై ఐదు టీ20ల సిరీస్ ప్రారంభం కానుంది. లఖ్‌నవూలో మంగళవారం తొలి టీ20తో సిరీస్ మొదలవుతుంది.



# డబ్ల్యూసీఎల్ నుంచి పాక్ అవుట్

### 'షేక్‌హ్యాండ్' వివాదంపై పీసీబీ గుస్సా



షార్జా: వరల్డ్ చాంపియన్‌షిప్ ఆఫ్ లెజెండ్స్ టోర్నీ మూడవ సీజన్ నుంచి పాకిస్థాన్ చాంపియన్స్ జట్టు తప్పుకున్నది. టోర్నీలో పాల్గొనేందుకు పాకిస్థాన్ బోర్డు అనుమతి ఇవ్వలేదని తెలిసింది. అయితే దీని వెనుక ఓ కారణం కూడా ఉన్నట్టు తెలుస్తోంది. డబ్ల్యూసీఎల్ నిర్వాహకులకు పీసీబీ కొన్ని షరతులు పెట్టింది. ఆ షరతులను డబ్ల్యూసీఎల్ అంగీకరించలేదు. దీంతో టోర్నీ నుంచి తప్పుకుంటున్నట్టు పాక్ ప్రకటించింది. గత ఏడాది పెహల్గామ్ ఉగ్రదాడి తర్వాత ఇండో, పాక్ క్రికెటర్లు ఏ మ్యాచ్‌లో ఆడినా.. షేక్‌హ్యాండ్ ఇచ్చుకోవడం లేదు. అయితే భారత క్రికెటర్లు షేక్ హ్యాండ్ ఇవ్వాలని పాకిస్థాన్ క్రికెట్ బోర్డు తన షరతులో కోరినట్టు తెలుస్తోంది. గత ఏడాది జరిగిన ఘటన పట్ల క్షమాపణ కూడా చెప్పాలని పీసీబీ డిమాండ్ చేసింది. ఆ షరతులకు నిర్వాహకులు అంగీకరించకపోవడంతో.. పాక్ జట్టుకు పీసీబీ ఎన్వోసీ ఇవ్వలేదు. వాస్తవానికి టోర్నమెంట్ అక్టోబర్ 3నే ప్రారంభమైంది. ఇప్పటికే బంగ్లాదేశ్‌తో జరగాల్సిన మ్యాచ్‌ను పాకిస్థాన్ మిస్సైంది. షెడ్యూల్ ప్రకారం అక్టోబర్ 10న ఇండియా, పాక్ తలపడాల్సి ఉన్నది. కానీ పాక్ తప్పుకోవడంతో ఆ మ్యాచ్ లేనట్లే.

# హాంకాంగ్ సిక్సెస్‌కు కెప్టెన్‌గా భువీ



### మూడేళ్ల తర్వాత టీమిండియాకు మళ్లీ దగ్గరయ్యాడు!

భారత సీనియర్ పేసర్ భువనేశ్వర్ కుమార్‌కు ఊహించని ఆఫర్ వచ్చింది. ఫ్రాంచైజీ క్రికెట్‌లో నిలకడగా రాణిస్తున్న అతడిని ఏకంగా టీమిండియా కెప్టెన్‌గా ఎంపిక చేశారు. అయితే బీసీసీఐ, సెలెక్టర్లు భువీని సారథిగా ప్రకటించలేదు. మరి ఇదెలా సాధ్యం? ఇండియా జట్టుకు కాదు, అక్టోబర్ 30నుంచి నవంబర్ 1 వరకు జరిగే హాంకాంగ్ సిక్సెస్ 2026 టోర్నీ కోసం ప్రకటించిన భారత స్క్వాడ్‌కు వెటరన్ స్పీడ్‌స్టర్ సారథ్యం వహించనున్నాడు.

ఒకప్పుడు భారత జట్టులో ప్రధాన పేసర్‌గా కొనసాగిన భువనేశ్వర్ కుమార్, జాతీయ జట్టుకు దూరమై మూడేళ్లు అయింది. అయితే హాంకాంగ్ సిక్సెస్‌లో కెప్టెన్సీ ద్వారా మళ్లీ టీమిండియా జెర్సీలో కనిపించనున్నాడు. గతేడాది దినేష్ కార్తీక్ నేతృత్వంలో బరిలోకి దిగిన భారత్, ఈసారి భువి సారథ్యంలో బరిలోకి దిగనుంది. ప్రతి జట్టులో ఆరుగురు మాత్రమే ఉండే ఈ ప్రత్యేక ఫార్మాట్ టోర్నీలో, కృణాల్ పాండ్యా, టి.నటరాజన్, రాహుల్ త్రిపాఠి, రాహుల్ తెవాటియా, నితీశ్ రాణా, శశాంక్ సింగ్‌లతో కూడిన ఏడుగురు సభ్యుల బృందాన్ని భువి నడిపించనున్నాడు. 229 అంతర్జాతీయ మ్యాచ్‌లు (21 టెస్టులు, 121 వన్డేలు, 87 టీ20లు) ఆడిన అనుభవంతో స్క్వాడ్‌లో అత్యంత సీనియర్‌గా నిలుస్తున్న భువనేశ్వర్, ఐపీఎల్ 2026లో ఆర్‌సీబీ తరఫున 28 వికెట్లతో అదరగొట్టాడు. ఫైనల్‌లో గుజరాత్ టైటాన్స్‌పై ఆర్‌సీబీ విజయంలో కీలక పాత్ర పోషించాడు. ఈ ఫామ్‌తోనే టీమిండియాలోకి తిరిగి రావాలన్న చర్చలు కూడా ఊపందుకున్నాయి.



# వైభవ్‌కు మళ్లీ వెయిటింగ్?

### టీ20 సిరీస్‌కు ముందు గంభీర్ కీలక వ్యాఖ్యలు

వెస్టిండీస్‌తో వన్డే సిరీస్‌ను కైవసం చేసుకున్న టీమ్ ఇండియా, నేటినుంచి లఖ్‌నవూలో ఐదు మ్యాచ్‌ల టీ20 సిరీస్ ఆడనుంది. ఈ క్రమంలో మరోసారి భారత ఓపెనింగ్ భాగస్వామ్యంపై చర్చ మొదలైంది. స్వదేశంలో ఆడనున్న ఈ సిరీస్‌లో యువ సంచలనం వైభవ్ సూర్యవంశీకి ఛాన్స్ ఇస్తారా? అనేది సందేహమే. ఈ నేపథ్యంలో జట్టు కూర్పుపై హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ కీలక వ్యాఖ్యలు చేశారు. వైభవ్ గురించి ప్రస్తావిస్తూ.. ఫామ్‌లో ఉన్నప్పటికీ అతడికి అవకాశాలు కల్పించడం కష్టమవుతోందని అన్నాడు. "ఇది నాకూడా కాస్త కొత్త అనుభవమే. వైభవ్ మంచి ఫామ్‌లో ఉన్న మాట వాస్తవమే. కానీ, జట్టులోకి ఎందుకు తీసుకోవడం లేదనేది అతడికి అర్థమయ్యేలా వివరించా. కొన్నిసార్లు ఉత్తమ ప్రదర్శన చేసే ఆటగాడైనా సరే.. అవకాశాల కోసం ఎదురుచూడాల్సి వస్తుంది. ఇక, తుది జట్టులో ఎవరు ఉండాలి అనేది సోషల్ మీడియా చర్చతోనో.. అవతలి వ్యక్తి అభిప్రాయాల మీదనో ఆధారపడి ఉండదు. డ్రెస్సింగ్ రూమ్‌లో ఎవరు ఉన్నారు? పరిస్థితులు ఎలా ఉన్నాయి? మ్యాచ్‌ను ఎవరు గెలిపించగలరు? అనే అంశాలను పరిగణనలోకి తీసుకుని కెప్టెన్, కోచ్ నిర్ణయం తీసుకుంటారు" అని జియోస్టార్ 'ఫాలో ది బ్లూస్' ఈవెంట్‌లో గంభీర్ వెల్లడించారు.

"ఒకవేళ ఇప్పుడు వైభవ్‌ను ఆడిస్తే.. అభిషేక్, సంజులలో ఎవరిని తప్పించాలనే దానిపై నిర్ణయం తీసుకోవడం కష్టమవుతుంది. గత కొంతకాలంగా మంచి ప్రభావం చూపిస్తున్న కాంబినేషన్‌ను ఉన్నట్టుండి మార్చేయలేం. రెండు, మూడు వైఫల్యాలు కన్పించగానే.. సీనియర్ల స్థానంలో టాలెంట్ పేరుతో యువ ఆటగాళ్లను తీసుకోవడం సరైన పద్ధతి కాదు. పాపులర్ అయ్యే నిర్ణయాలు తీసుకోవడం సులువే. కానీ, సరైన నిర్ణయం తీసుకోవడం చాలా కష్టమైన పని. సంజు-అభిషేక్ జోడీని కొనసాగించి మేం మంచి నిర్ణయమే తీసుకున్నామని అనిపిస్తోంది" అని హెడ్ కోచ్ వివరించాడు. ఈ ఏడాది ఇంగ్లాండ్‌తో జరిగిన సిరీస్‌లో అంతర్జాతీయ టీ20ల్లోకి అడుగుపెట్టాడు వైభవ్ సూర్యవంశీ. అయితే, స్వదేశంలో అఫ్గానిస్థాన్‌తో జరిగిన టీ20 సిరీస్‌లో ఈ యువఆటగాడికి ఛాన్స్ దక్కలేదు. ఇటీవలే ఆసియా గేమ్స్‌లో వైభవ్ టీమ్ ఇండియా తుది జట్టులో చోటుదక్కించుకున్నాడు. శ్రీలంకతో జరిగిన సెమీ ఫైనల్లో 21 బంతుల్లో 38 పరుగులు చేశాడు. ఇక, ఈ టోర్నీలో పాక్‌తో జరిగిన ఫైనల్లో 15 పరుగులు చేశాడు.

ఇంగ్లాండ్ టూర్‌లో మాంచెస్టర్‌లో అరంగేట్రం చేసిన వైభవ్, తొలి మూడు మ్యాచ్‌ల్లో 14, 13, 15 పరుగులతో అంతగా ప్రభావం చూపలేకపోయాడు. అయితే జింబాబ్వే పర్యటనలో మాత్రం మూడు ఇన్నింగ్స్‌ల్లో 50.33 సగటు, 196.10 స్ట్రైక్ రేట్‌తో 151 పరుగులు సాధించి మెరుగైన ఫామ్‌లో ఉన్నట్టు నిరూపించుకున్నాడు.

వెస్టిండీస్‌తో టీ20 సిరీస్‌కు శ్రేయస్ అయ్యర్ కెప్టెన్‌గా, తిలక్ వర్మ వైస్ కెప్టెన్‌గా వ్యవహరించనున్నారు. ఆసియా క్రీడల తర్వాత జస్‌ప్రీత్ బుమ్రాకు విశ్రాంతి ఇవ్వగా, అఫ్గానిస్థాన్ సిరీస్‌కు దూరమైన మయాంక్ యాదవ్ జట్టులోకి తిరిగి వచ్చాడు. అభిషేక్ శర్మ, వైభవ్ సూర్యవంశీ, ఇషాన్ కిషన్, సంజు శాంసన్‌లు బ్యాటింగ్ ఆప్షన్లుగా, శివమ్ దూబే, నితీశ్ కుమార్ రెడ్డిలు ఆల్‌రౌండర్లుగా, అర్ష్‌దీప్ సింగ్, ప్రిన్స్ యాదవ్, మయాంక్ యాదవ్‌లు పేస్ బౌలింగ్ విభాగంలో, కుల్‌దీప్ యాదవ్, రవి బిష్ణోయ్‌లు స్పిన్ విభాగంలో జట్టులో ఉన్నారు. నేడు లఖ్‌నవూలో తొలి టీ20తో సిరీస్ ప్రారంభం కాగా, రెండో మ్యాచ్ రాంచీలో జరగనుంది.

చైతన్య రథం
సినిమా
మంగళవారం 6 అక్టోబరు 2026 X

# వెనక్కి జరిగిన 'ఆదర్శ కుటుంబం'!

హీరో వెంకటేశ్ దర్శకుడు త్రివిక్రమ్ కాంబోలో రూపొందిన తాజా ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ 'ఆదర్శ కుటుంబం.. హౌస్ నెంబర్ 47' విడుదల వాయిదా పడింది. నిర్మాత నాగవంశీ ఈ విషయాన్ని వెల్లడించారు. వాస్తవానికి అక్టోబరు 9న సినిమా విడుదల చేయాలని చిత్ర బృందం భావించింది. పోస్ట్ ప్రొడక్షన్ పనులు పూర్తికాకపోవడం వల్ల సినిమా విడుదల వాయిదా వేస్తున్నట్టు ప్రకటించారు. త్వరలోనే కొత్త విడుదల తేదీని ప్రకటిస్తామని తెలిపారు. "ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ పనులకు తగిన సమయం లేదు. ఇలాగే విడుదల చేస్తే, మేము కూడా మీతో కలిసి నేరుగా శుక్రవారం థియేటర్లో సినిమా చూడాల్సి వస్తుంది. అక్టోబరు 9న మేము రావడం లేదని ముందే చెప్పి ఉంటే, వేరే సినిమాలైనా వచ్చి ఉండేవి. అలాగే ఈ నిర్ణయంతో వెంకటేశ్ అభిమానులు నిరాశ పడతారు. అందుకు క్షమించమని అడుగుతున్నా. ప్రస్తుత పరిస్థితుల్లో ట్రైలర్ కట్ చేసే సమయం కూడా లేదు. సినిమా విడుదలకు నాలుగు రోజుల ముందు వాయిదా వేయడం సబబు కాదు. ఇంకా రెండు సెట్ సాంగ్స్, ట్రైలర్ విడుదల చేయాల్సి ఉంది. ఇప్పుడు సమయం దొరికింది కాబట్టి, అన్నీ చక్కగా విడుదల చేస్తాం"




**విడుదల తేదీపై ఇంకా నిర్ణయం తీసుకోలేదు..**

"కొత్త విడుదల తేదీపై ఇంకా నిర్ణయం తీసుకోలేదు. ప్రస్తుతం వెంకటేశ్ విదేశాల్లో ఉన్నారు. ఆయన వచ్చాక మాట్లాడి విడుదల తేదీపై తుది నిర్ణయం తీసుకుంటాం. ప్రస్తుతం సోషల్ మీడియా ట్రోల్స్ చూస్తుంటే భయంగా ఉంది. అలాంటి వాటికి అవకాశమివ్వకూడదనే ఆలస్యమైనా క్వాలిటీ ప్రొడక్ట్ ఇవ్వాలనే ఉద్దేశంతో సినిమా వాయిదా వేశాం. కాపీ అంతా చూసుకున్న తర్వాతే, విడుదల తేదీ ప్రకటిస్తాం.

'ఆదర్శ కుటుంబం' కాస్త ఆలస్యంగా వచ్చినా.. వెంకటేశ్ అభిమా నులంతా నూటికి నూరు శాతం సంతృప్తి చెందేలా సినిమా ఉంటుంది" అని నాగ వంశీ చెప్పారు. ఈ సినిమాలో వెంకటేశ్‌తో పాటు శ్రీనిధి శెట్టి, నారా రోహిత్, నివేదా పేతురాజ్, రావు రమేష్, సత్య, బ్రహ్మాజీ, వెన్నెల కిషోర్ తదితరులు కీలక పాత్రల్లో నటిస్తున్నారు. తమన్ సంగీతం అందిస్తున్న సినిమానుంచి ఇప్పటికే 'నారాయణమ్మ' శ్రోతలను ఎంతగానో ఆకట్టుకుంటోంది.

# 'కాకా' బోర్డులోకి కస్యప్



మెగాస్టార్ చిరంజీవి, దర్శకుడు బాబీ కొల్లి కలయికలో వస్తున్న భారీ చిత్రం 'కాకా' నుంచి కీలకమైన అప్‌డేట్ బయటకు వచ్చింది. బాలీవుడ్ స్టార్ ఫిల్మ్‌మేకర్, నటుడు అనురాగ్ కశ్యప్ కీలక పాత్ర కోసం రంగంలోకి దిగారు. ఈ విషయాన్ని చిత్ర యూనిట్ అధికారికంగా వెల్లడించింది. దర్శకుడు బాబీ కొల్లి సీన్ వివరిస్తుండగా అనురాగ్ కశ్యప్ శ్రద్ధగా వింటున్న వర్కింగ్ స్టిల్‌ను మేకర్స్ సోషల్ మీడియా వేదికగాపంచుకున్నారు. ప్రస్తుతం 'కాకా' షూటింగ్ హైదరాబాద్‌లో వేగంగా సాగుతోంది. అనురాగ్ కశ్యప్ సెట్స్‌లోకి అడుగుపెట్టి ఇతర ప్రధాన నటీనటులతో కలిసి చిత్రీకరణలో పాల్గొంటున్నారు. 'వాల్తేరు వీరయ్య' లాంటి బ్లాక్‌బస్టర్ తర్వాత చిరంజీవి, బాబీ కాంబో రిపీట్ అవుతుండటంతో ప్రాజెక్ట్‌పై ఇప్పటికే పరిశ్రమలో భారీ అంచనాలు నెలకొన్నాయి. గతంలో విడుదలైన టైటిల్ గ్లింప్స్‌లో చిరంజీవి రెండు విభిన్నమైన షేడ్స్‌లో కనిపించి సినిమాపై ఆసక్తిని పెంచారు. సినిమాలో అనస్వర రాజన్ 'అమ్ములు పాప' అనే ప్రాధాన్యత ఉన్న పాత్రలో నటిస్తున్నారు. ఆమె పుట్టినరోజు సందర్భంగా విడుదల చేసిన ఫస్ట్ లుక్‌లో ఆమెను చిత్ర బృందం 'హార్ట్ ఆఫ్ కాకా'గా పరిచయం చేసింది. కేవీఎన్ ప్రొడక్షన్స్ పతాకంపై నిర్మాత వెంకట్ కె నారాయణ భారీ బడ్జెట్‌తో చిత్రాన్ని నిర్మిస్తున్నారు. తమన్ సంగీతం సమకూరుస్తుండగా, విజయ్ కార్తీక్ కన్నన్ సినిమాటోగ్రఫీ అందిస్తున్నారు. హై-వోల్టేజ్ ఎంటర్‌టైనర్‌ను వచ్చే జనవరి 13న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా థియేటర్లలోకి తీసుకురానున్నట్టు మేకర్స్ ఇప్పటికే స్పష్టం చేశారు.

# విజయ్.. ఈసారి ఫుల్ ఎమోషన్!



రౌడీ హీరో విజయ్ దేవరకొండ ప్రస్తుతం వరుస సినిమాలతో బిజీగా ఉన్నాడు. అందులో దర్శకుడు రవి కిరణ్ కోలా తెరకెక్కిస్తున్న 'రౌడీ జనార్దన'పై భారీ అంచనాలున్నాయి. ఈ సినిమాలో విజయ్ తన కెరీర్‌లో ఇప్పటివరకు చేయని భిన్నమైన పాత్రలో కనిపించబోతున్నాడని టాక్ వినిపిస్తోంది. రెగ్యులర్ మాస్ హీరో ఇమేజ్‌కు భిన్నంగా.. భావోద్వేగాలకు ఎక్కువ ప్రాధాన్యం ఉన్న పాత్రలో విజయ్ కనిపిస్తాడట. ముఖ్యంగా ఫాదర్-సన్ ఎమోషన్ చుట్టూ సాగే సన్నివేశాలు సినిమాలో కీలకంగా ఉంటాయని తెలుస్తోంది. ఇక సెకండాఫ్‌లో కథ ఒక్కసారిగా యాక్షన్-ఎమోషన్ మోడ్‌లోకి వెళ్తుందట. విజయ్ పాత్రకు సంబంధించిన ఫ్లాష్‌బ్యాక్‌ను కూడా సెకండాఫ్‌లోనే రివీల్ చేసేలా కథను డిజైన్ చేసినట్లు సమాచారం. ఈ ఫ్లాష్‌బ్యాక్‌లో విజయ్ పాత్ర చుట్టూ భారీ యాక్షన్ డ్రామా ఉంటుందట. ముఖ్యంగా యాక్షన్ సన్నివేశాలు సినిమాకు ప్రధాన హైలైట్‌గా నిలుస్తాయని చిత్ర బృందం ధీమాగా ఉందట. మరోవైపు సీనియర్ హీరో రాజశేఖర్ సినిమాలో కీలక పాత్రలో నటిస్తున్నారు. ఆయన పాత్రతో పాటు లుక్ కూడా ఇప్పటివరకు చూడని విధంగా కొత్తగా ఉంటుందని టాక్. గ్రామీణ నేపథ్యంలో సాగే ఈ సినిమాలో విజయ్ దేవరకొండకు జోడీగా కీర్తి సురేశ్ నటిస్తోంది. స్టార్ ప్రొడ్యూసర్ దిల్ రాజు నిర్మిస్తున్న సినిమాపై ఇప్పటికే మంచి అంచనాలున్నాయి. విజయ్ మాస్ ఇమేజ్‌కు ఎమోషనల్ టచ్‌ను జోడించిన సినిమా ప్రేక్షకులను ఏ స్థాయిలో మెప్పిస్తుందో చూడాలి.

# ఓటీటీలోకి 'మందాడి' రెడీ?

తమిళ నటుడు సూరి, సుహాస్ ప్రధాన పాత్రల్లో నటించిన గ్రామీణ క్రీడా నేపథ్య చిత్రం 'మందాడి'. మతిమారన్ పుగళంది దర్శకత్వం వహించిన సినిమా థియేటర్లలో మంచి విజయాన్ని అందుకుంది. ముఖ్యంగా సూరి కెరీర్‌లో తొలి రూ.100 కోట్ల గ్రాస్ సాధించిన చిత్రంగా నిలిచి రికార్డు సృష్టించింది. థియేట్రికల్ రన్ పూర్తిచేసుకున్న ఈ సినిమా ఇప్పుడు ఓటీటీ ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమవుతోంది. 'మందాడి' డిజిటల్ స్ట్రీమింగ్ హక్కులను సొంతం చేసుకున్న నెట్‌ఫ్లిక్స్.. అక్టోబర్ 8 నుంచి సినిమాను స్ట్రీమింగ్ చేయనున్నట్లు అధికారికంగా ప్రకటించింది. తెలుగు, తమిళంతోపాటు హిందీ సహా పలు భాషల్లో ఈ చిత్రం అందుబాటులోకి రానుంది. గ్రామీణ క్రీడ, భావోద్వేగాలు, మానవ సంబంధాలను మేళవించిన కథాంశంతో తెరకెక్కిన 'మందాడి' థియేటర్లలో ప్రేక్షకులను ఆకట్టుకుంది. ఓటీటీలోనూ అదేస్థాయిలో స్పందన వస్తుందా? అన్నది ఆసక్తికరంగా మారింది. చిత్రానికి జీవీ ప్రకాష్ కుమార్ సంగీతం అందించారు. ఎల్రెడ్ కుమార్, వెట్రిమారన్ సంయుక్తంగా నిర్మించిన సినిమాలో సత్యరాజ్, మహిమా నంబియార్ తదితరులు కీలక పాత్రల్లో నటించారు. సూరి అభిమానులతోపాటు గ్రామీణ నేపథ్య చిత్రాలను ఇష్టపడే ఓటీటీ ప్రేక్షకులకు 'మందాడి' మరో ఆసక్తికరమైన ఎంపికగా మారనుంది.





# 'క'..నుంచి 'రియాలిటీ'కి!

యువ కథానాయకుడు కిరణ్ అబ్బవరం తన కెరీర్‌లోనే ప్రతిష్టాత్మకంగా తెరకెక్కిస్తున్న కెఎ13 సినిమాకు ఆసక్తికరమైన టైటిల్‌ను ఖరారు చేశారు. 'క' వంటి విజయవంతమైన చిత్రం తర్వాత ఆయన నుంచి వస్తున్న ఈ ప్రాజెక్ట్‌కు 'రియాలిటీ' అనే అర్థవంతమైన టైటిల్‌ను ఫిక్స్ చేస్తూ మేకర్స్ తాజాగా టైటిల్ గ్లింప్స్‌ను విడుదల చేశారు. ఈ సినిమాకు హీరోగా నటించడంతోపాటు కథ, స్క్రీన్‌ప్లే, దర్శకత్వ బాధ్యతలను కూడా కిరణ్ అబ్బవరమే చేపట్టడం విశేషం. జాయ్ ఫిలింస్ బ్యానర్‌పై సుధాకర్ చాగంటి భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్న చిత్రానికి సురేష్ ఎర్ర సహ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. ప్రస్తుతం షూటింగ్ చివరి దశలో ఉండగా.. మచిలీపట్నం పరిసర ప్రాంతాల్లో కీలక సన్నివేశాలను తెరకెక్కిస్తున్నారు. తాజాగా విడుదలైన టైటిల్ గ్లింప్స్‌లో కిరణ్ 'ఆనందం' అనే బాధ్యతగల యువకుడి పాత్రలో కనిపించారు. 'ఆనందం హోటల' నిర్వహిస్తూ.. కష్టమర్లకు ప్రేమగా భోజనం వడ్డించడంలోనే సంతృప్తిని పొందే వ్యక్తిగా ఆయన పాత్రను పరిచయం చేశారు. కుటుంబంపై ఉన్న అప్పులన్నీ తీర్చినప్పుడే తనకు నిజమైన ఆనందం కలుగుతుందని స్నేహితులతో చెప్పే డైలాగ్ ఆకట్టుకుంది. కుటుంబ సభ్యులతో కలిసి అప్పడాలు వత్తుతూ కనిపించే సన్నివేశాలు మధ్యతరగతి కుటుంబ జీవనశైలిని ప్రతిబింబిస్తున్నాయి. ఈ చిత్రంలో దేవిక భట్ హీరోయిన్‌గా నటిస్తుండగా.. శరత్ కుమార్, సాయి కుమార్, రోహిణి, అన్నపూర్ణమ్మ, సుదర్శన్ కీలక పాత్రలు పోషిస్తున్నారు. భీమ్స్ సిసిరోలియో సంగీతం అందిస్తున్న చిత్రానికి విశ్వాస్ డేనియల్ సినిమాటోగ్రఫీ అందిస్తున్నారు. 'భజగోవిందం' ట్రాక్ గ్లింప్స్‌కు ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. అన్ని కార్యక్రమాలను పూర్తి చేసి 'రియాలిటీ'ని డిసెంబర్ 25న క్రిస్మస్ కానుకగా ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల చేయనున్నట్లు మేకర్స్ ప్రకటించారు.

# జైలర్-2 ట్రైలర్ వచ్చేసింది

రజనీకాంత్ కథానాయకుడిగా నెల్సన్ దిలీప్ కుమార్ దర్శకత్వంలో వచ్చిన 'జైలర్' బాక్సాఫీస్ వద్ద ఘన విజయాన్ని అందుకుంది. ఇప్పుడు ఆ సినిమాకు కొనసాగింపుగా 'జైలర్2' వస్తోంది. ఇప్పటికే చిత్రీకరణ పూర్తి చేసుకున్న మూవీ దసరా కానుకగా అక్టోబరు 15న తమిళ, తెలుగు భాషల్లో విడుదల కానుంది. ఈ సందర్భంగా సోమవారం ట్రైలర్ విడుదలైంది. ఎస్.జే సూర్య, మిథున్ చక్రవర్తి, సూరజ్ వెంజరమూడి, విద్యాబాలన్ వంటి నటీనటులు పార్ట్-2లో నటిస్తుండటంతో ఈ సినిమాపై అంచనాలు పెరిగాయి.

